కీర్తిశేషులైన శ్రీ కందుల శ్రీమన్నారాయణగారిచే స్థాపింపఁబడియె.

సంపుటము. II | జూలై 1912. | సంచిక. 3.

# హిందూసుందరి.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్ర మాసపత్రిక

రాజమహేంద్రవరము

పత్రికాసంపాదకులు

నాళము కృష్ణారావు

సత్యవోలు అప్పారావు.

సత్యవోలు. అప్పారావుచే

శ్రీవిద్యానిలయ ముద్రాశాలయందు

ముద్రింపించి ప్రకటింపబడియె.

రాజమహేంద్రవరము.

1912.

# విషయములు

## I. పద్యములు.

1. ఆనందశతకము — సూరాబత్తుల సూర్యనారాయణగారు.
2. ఆర్యసూక్తిముక్తావళి — సత్యవోలు అప్పారావుగారు.
3. కవులు—కవనము — టంగుటూరి శ్రీరాములుగారు B.A.
4. కావ్యస్వరూపనిరూపణము — వీపూరు వేంకటాచార్యులుగారు.
5. సుకవులు — కవిరాజు శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు.

## II. వాఙ్మయము.

6. ఆంధ్రభాషాసంస్కరణము ,, ,, ,,
7. ఆంధ్రశాకుంతలవిమర్శనము ,, ,, ,,
8. విక్రమోర్వశీయద్వితీయముద్రణవిమర్శనము ,, ,, ,,
9. ఆంధ్రసాహిత్యసమితికివ్రాసినవ్యాసము — వడ్డాది సుబ్బారాయడుగారు.

## III. సారస్వతము.

10. ప్రభావతి — సూరాబత్తుల సూర్యనారాయణగారు.
11. పున్నాబాయి — సత్యవోలు అప్పారావుగారు.

## IV. కృషిపరిశ్రమాదిశిల్పవిద్యలు.

12. క్రొవ్వొత్తులు — కందుల శ్రీమన్నారాయణగారు.

## V. మతము—సంఘము.

13. దేవేంద్రనాథచరిత్రము — అత్తిలి సూర్యనారాయణగారు.

## చిత్రపటములు.

పరశురాముఁడు.
శ్రీకేశవచంద్రసేనుఁడు.

# రాజపోషకులు

1. శ్రీరాజా రావువేంకటకుమారమహీపతి సూర్యారావుబహద్దరువారు.
2. శ్రీరాజా నాయని వేంకటరంగారావుబహద్దరువారు. మునగాల.

# పోషకులు

1. శ్రీయుత శ్రీకొప్పూరి చంద్రారెడ్డిగారు, జమీందారు. నిడదవోలు.
2. ,, శ్రీకలిదిండి వేంకటరామరాజుగారు ,, ,,
3. ,, తమ్మన మాణిక్యముగారు. ఏలూరు.
4. శ్రీరాజా కాళేపల్లి అచ్యుతరామయ్య బహద్దరుగారు. యేలవోలు.
5. ,, శ్రీమోతే గంగరాజుగారు జమీందారు. ఏలూరు.

# అభిమానులు

1. శ్రీయుత అద్దేపల్లి లక్ష్మణస్వామిగారు. ఏలూరు.
2. ,, శ్రీఉయ్యూరు మైనరు జమీందారుగారు. చెన్నపురి.
3. ,, చుండూరు శ్రీరాములుగారు. ఏలూరు.
4. శ్రీరాజా వెలుగోటి ముద్దుకృష్ణయాచేంద్ర బహద్దరు. వేంకటగిరి.
5. శ్రీయుత డి. పానకాలరావుగారు. కోయంబత్తూరు.
6. ,, రావుబహద్దరు రఘుపతి వేంకటరత్నమునాయుడుగారు.
కాకినాడ.

# చందా వివరము.

| | | |
|---|---|---|
| చందాదారులకు | వత్సరమునకు | రు 3 |
| అభిమానులకు | ,, | 5 |
| పోషకులకు | ,, | 10 |

రాజపోషకులయాదరణము వారియనుగ్రహాధీనము.

మాదిరిపత్రిక వలయువారు 4 అణాలపోస్టుబిళ్ళలం బంపవలయును.

# ప్రకటనపద్ధతి

| | పుటకు. | | | అరపుటకు, |
|---|---|---|---|---|
| వత్సరమునకు | రు 30 | ... | ... | రు 18 |
| అర్ధ వత్సరమునకు | 18 | ... | ... | 10 |
| మూడుమాసములకు | 10 | ... | ... | 6 |
| మాసమునకు | 3-8 | ... | ... | 2-8 |

# మానవసేవ.

మత సంఘ పరిశ్రమ భాషావిషయములఁ జర్చించు

## సచిత్ర మాసపత్రిక.

రాజమహేంద్రవరము.

పత్రికాసంపాదకులు— వాశము కృష్ణారావు, సత్యవోలు అప్పారావు.

మ. గరిమన్ స్వర్ణమనేకభూషణములై కన్పట్టుచందంబునన్
బరమాత్ముం డఖిలప్రపంచమయుఁడై భాసిల్లుఁ గానన్ జరా
చరరూపోజ్జ్వలసర్వభూతములకున్ సంప్రీతి గావించుచున్
నిరతిన్ మానవసేవ సర్వజనముల్ నిత్యంబు సేయం దగున్.

భూమండలమున మనభరతఖండము తక్క తక్కిన దేశము లెల్ల నాగరికాగ్రగణ్యములై సమస్తసౌఖ్యములతోఁ దులదూగుచు భూలోకస్వర్గములో యన భాసిల్లుచున్నవి. నిన్న మొన్నటివఱకును గన్నులు దెఱవని విదేశీయులు తమగాఢనిద్రనుండి మేల్కాంచి యొక్కపెట్టున మహోన్నతదశ నందుచున్నారు.

అనేకశతాబ్దములకుఁ బూర్వమే లోకపూజ్యు లగుమహర్షులచేతను, జగద్విఖ్యాతయశు లగుచక్రవర్తులచేతను, దేశభక్తు లగుప్రజలచేతను ప్రకాశించుచు సకలలోకగురుపీఠము నధిష్ఠించిన మనభరతవర్షము నేఁడు కళాపహీనమై యధఃపతిత మగుచున్నది.

అశేషశేముషీధురంధరు లగు దేశబంధు లహోరాత్రములు శ్రమపడి సముపార్జించిన జ్యోతిశ్శాస్త్రము గగనకుసుమమైనది. వైద్యశాస్త్రములు మందునకైనఁ గానరాకున్నవి. శిల్పములు స్వల్పము లైనవి. చేతిపనులు దేజారిపోయినవి.

అజ్ఞానవ్యాధిగ్రస్తమై ప్రాణమాత్రావశిష్టమై యున్నమనదేశదేహమును సమయసముచితోపాయసిద్ధౌషధసేవనంబున నారోగ్యభాగ్యయుక్తముగఁ జేయక కతిపయకాలము పేక్షించితిమేని యపాయము సంభవించును. కావున మనయార్యసమ్మతమును సముద్ధరింపవలయును. మనయాచారముల సంస్కరించుకొనవలయును. సారస్వతము నుజ్జీవింపఁజేయవలయును. ప్రకృతిశాస్త్రముల బలపరచుకొనవలయును.

ఇవ్విధముగ మానవసేవ సేయవలయు ననియె యీ 'మానవసేవను' నెలకొల్పినారము. మానవసేవయె దేశసేవయు, దేశసేవయె యీశ్వరసేవయు, గావున దీనిం జేపట్టి మీపట్టివలెఁ బోషించుభారము మీపయిం బెట్టినారము.

64 పుటలను గలిగి, చిత్రపటశోభితమై విలసిల్లునీపత్రిక సర్వజనసులభముగ నుండునట్లు సంవత్సరమునకు రు 3 లు మాత్రమె చందా నేర్పరచినారము. అభిమానులకు రు. 5 లు; పోషకులకు రు. 10 లు; రాజపోషకులయాచకము వారియనుగ్రహాధీనము.

మానవసేవాకార్యస్థానమునందు వెలకు దొరకు గ్రంథములు.

1. కబీరు.—(ఇందు చరిత్రాంశము వచనముగను ఉపదేశములు పద్యములుగ నుండును.) అత్తిలి సూర్యనారాయణగారిచే రచియింపబడినది. 0—3—0

2. బంగాళాదుంప.—నిడదవోలు వేంకటరావుగారిచే రచియింపబడినది. 0—2—0

3. అగ్గిపెట్టెలయంత్రశాల.—కందుల శ్రీమన్నారాయణగారిచే రచియింపబడినది. 0—4—0

4. లోకపావనశతకము.—(ఇందలిపద్యములు భక్తిరసము నొలికించును) ఆదిపూడి సోమనాధరావుగారిచే రచియింపబడినది. 0—2—0

5. కోటిలింగశతకము.—(ఇది రామలింగేశశతకము ననుసరించి వ్రాయబడినది. ఇందలిపద్యములు నీతిని దేశభక్తిని పురిగొల్పును.) సత్యవోలు అప్పారావుగారిచే రచియింపబడినది. 0—2—0

6. స్త్రీలయెడ మనము గావించు పంచమహాపాతకములు.—నాళము కృష్ణారావుగారిచే రచియింపబడినది. 0—1—0

7. వీరమతి.—(వీరరసప్రధానమైన యేడంకముల నాటకము. ఇందు దేశాభిమానము స్వార్థత్యాగము స్త్రీ సాహసము ప్రదర్శింపబడును). మంగిపూడి వేంకటశర్మ, ముట్నూరి వేంకటసుబ్బారాయుడుగార్లచే రచియింపబడినది. 0—10—0

8. భారతీయసందేశము.—(స్వదేశాభిమానమును, విదేశయాత్రవలని ప్రయోజనములను వెల్లడించు నొక భాణము.) కవుకొండల వేంకటరావుగారిచే రచియింపబడినది. 0—1—6

9. భక్తితరంగిణి.—(ఇందు భగవద్భక్తి, దేశభక్తి మానవసేవ మున్నగువానిని గూర్చినపద్యములు గలవు.) 0—2—0

శా. ఆశన్ బొందుటచేత మత్కరణము నిద్రాభిభావమ్మునన్ జేయఁగా
లేశంబైనఁ దలంపకే మనుజులన్ లీలారతిన్ గుట్టి తా
నాశం బందెడురీతి మాగతియు ననాశ్రయంబుగా మాలు నా
పాశాపాశము గోసి కావఁగదవే! యానంద తేజోమయా!

మ. మహనీయం బగుసూర్యమండలము సామర్థ్యంబుచే సర్వదా
గ్రహసంఘంబును గక్ష్యలందు దిరుగంగాఁ జేయునట్లే పరిజ
బహుబంధం బగులోకసృష్టి మునఁ దీప్పం జేసె దరీతి మే
మహహా! నీకృపఁ బొంది నిన్గలియ నా నానంద తేజోమయా!

శా. ఎన్నోనీచము లైనజన్మముల నన్వర్తించి కర్మంబులన్
మున్నే వంతలఁ గూర్చితో యిపు డిదే ముప్పొంది వేసారితిన్
బున్నెం బౌను భజింతు గర్భనరకంబు న్బాపి రక్షింపుమా
యన్నా! బాములఁ బొందఁ జాల నిఁక నే నానంద తేజోమయా!

మ. మును నిన్నర్చనఁ జేయువారలకు నేమో ప్రాప్తితో మోక్షసా
ధన మై తంమను విందు సత్యమొ యసత్యంబో గదా నే నెఱుం
గను నన్నెప్పుడుఁ గాచి తుట్టతుద మోక్షం బిచ్చి కాపాడి నా
యనుమానం బడఁగంగఁ జేయఁగదవే! యానంద తేజోమయా!

శా. సుజ్ఞానం బడుగంటఁగా మదముచే క్షోణీతలంబందు నేఁ
బ్రజ్ఞావంతుఁడ నంచు నెంచుకొనుచున్ పాపంబులన్ జేయుచో
నాజ్ఞోల్లంఘున మంచు దుర్గతికి డాయన్ జేయ కేపట్ల న
న్నజ్ఞానిన్ శరణాగతున్ మనుపవే! యానంద తేజోమయా!

మ. నిను నారక్షకుఁ డంచు నెంచుకొనుచున్ నిక్కంబుగాఁ గొల్చెదన్
నను శోధించినఁ దిల్వఁ జాలను జుమీ నాతండ్రి! రక్షింపవే
వినవే మొఱ్ఱలఁ దీర్పవే తనుపవే పెంపొందఁగాఁ జేయవే
యను సౌభాగ్యముఁ జూపవే మనుపవే! యానంద తేజోమయా!

శా. ఎందే చిత్తము వర్తిలంగఁ దనమాతృశ్రీని జూడంగ లే
కిం దంమున్ బసిబిడ్డ గాంచుగతి, నీ వెం దుందువో యంచు నే
సందేహంబున సంచరించి తుదకున్ సత్యంబుగా నీవు నా
యందే యుండు టెఱింగితిన్ మనుపవే! యానందతేజోమయా!

మ. ఘనసామ్రాజ్యము పెంపు తోఁ గ్రీ గుణముల్ దానంబు ధైర్యంబులన్
దనివిన్ బొందక దైవగాథలవలెన్ దైవాళి వర్ణించుచున్
వినలే దెవ్వరు నాక సద్గతి మదిన్ వేసారకే దుర్మదుం
డనయంబున్ జెలరేఁగుచుండుఁ దనలో నానందతేజోమయా!

శా. తెల్లం బై మద మిచ్చి మోక్షదము నై దీపించి చోద్యంబుగా
నెల్లర జూడను జూడఁ బ్రాణమయ మై యేకంబుగాఁ దోఁచుమత్
ముల్లోకంబుల నిండు నిన్ను గనకే మూర్ఖుండు తా మాయలో
నల్లాడున్ దుద కెట్లు ముక్తుఁ డగు నో యానందతేజోమయా!

మ. వలకింపన్ గలధ్యానముల్ దినుట కై వాంఛించి బంధంబులోఁ
వలఁ బడ్డట్టిపులుంగురీతిని నన్నల్పం బైనసౌఖ్యంబు రాఁ
గల దం చెంచుచుఁ గామ్యసంచయముచేఁ గర్మత్రయీసూత్రంబునం
దలవోకన్ బడి చిక్కితిన్ మనుపవే! యానందతేజోమయా!

శా. నిర్ద్వం ద్వైనకృపావిశేషగరిమన్ నిన్గోరకుండంగ నే
ముద్దౌపాపల నిచ్చి గేస్తులకు నామోదంబు సంధించి యా
ముద్దున్ ముచ్చట లల్పకాలముననే బోఁజేయు దీమాత్రపున్
హద్దున్ బద్దును గోర నేమిటి కయా! యానందతేజోమయా!

మ. అనుమానింపక దీపమున్ మిడుత లాహారంబె యన్ భ్రాంతితో
జని దానిన్ గబళింపఁ జూచుగతి సంసారంబు పై నాశచే
తను దానన్ బడి కష్టముల్ తొడరినన్ దప్పించుకో లేము నీ
యనుకంపన్ మము గావుమం డ్రలె నో యానందతేజోమయా!

చ. అరయఁగ జీవితంబు గడునల్పము నింత యెఱింగి యాత్మ నె
వ్వరిదెసఁ గీడు రోయక ధర్మసంబగుమైత్రి భజించి సత్కృపా
నిరతుఁడు నిష్పరిగ్రహుఁడు నిత్యతపస్వియు నిత్యతృప్తుఁడుం
బరమశమాస్పదుండు నగు బ్రాహ్మణుఁ డొందు సనాతనస్థితిన్.

క. నిత్యమునఁ గర్మయుఁ గర్మఫ। లత్యాగియు నగుట లెస్స లౌల్యవియోగం
బత్యాత్మయోగము దప్తిత్యయఁ దక్షుఁడు సువిప్ర బ్రాహ్మణుఁ డగు హి

ఆ. పాపవర్తనుండు బ్రాహ్మణుం డయ్యును। నిజము శూద్రకుండె నీచతముఁ(డు)
సత్యశౌచధర్మశాలి శూద్రుం డయ్యు। నతఁడు సద్విజుండ యనిరి మునులు

చ. నిజగుణదోషకర్మముల నెట్టిన మేలును గీడు వచ్చుఁ ద
త్ప్రజనితసౌఖ్యదుఃఖములఁ బ్రాజ్ఞులు తుల్యమనస్కులై మనో
రుజలును దేహజంబు లగు రోగములున్ హితధర్మకర్మభే
షజములఁ జేసి పాపుదురు సర్వము శాంతివివేకదృష్టిఁ జూచుచున్.

క. ప్రియములు వాయుటయును నప్రియములు వెసఁ బొందుటయును నెల్లఁగ(న)
త్క్రియలందు మూఢమతికి హృదయతాపము వాయ దెపుడు దరికొనుచుండున్

తే. వగతు మన్న నెవ్వారికి వగవఁ జనదు। చిత్తమున నేమిటికి సంతసింపరాదు
కాన గతమునందును ననాగతమునందు। వగవ రార్యులు సంతోషవంతులగుచు

క. వగపున దేజోహీనుం। డగు నాత్మహితక్రియలకు నక్షముఁ డగు న
వ్వాగపు దొలఁగి యుద్యోగము। దగఁజేయఁగఁ గలుగు నంచితములగు శుభములన్.

తే. లోకములు లోకధర్మములును నృపాల। రాజమూలముల్ రాజవిరహితమైన
పుడమిజనులకు నింకిన మడువులోని। జలచరంబులు వడుపాట్లు సంభవిల్లు.

ఆ. కోరి తోఁటవాఁడు కుసుమఫలంబులు। కోయునట్లు రాజు కొనఁగవలయు
నన్వనంబు వఱికి యంగారములు సేయు। భంగి నైన భూమి పాడుకాదె.

క. నమ్మమి మృత్యువు పెద్దయు। నమ్ముట యపమృత్యు వగుట నరపతి నమ్మీ
నమ్మక పని గొనునది నిత్యమ్ము సూక్ష్మమతిఁ దాన యరయఁగవలయున్.

క. మృదుమధురవాక్యముల నిం। పొదవెడు చిఱునవ్వుతోడ నుర్వీశుఁడు స
మ్మదమున సచివులకుఁ బ్రజలకు। నొదవింపఁగ వలయు నధికమహోన్నతి జేయున్.

—భారతము—

పదియాఱువర్షముల్ పరమాయు వయ్యెడు ధరణీశ కలియుగాంతమున వినవె
యేడు నెన్మిదియును నేండ్లప్రాయంబునఁ బ్రజ లుద్భవింతురు భామినులకు
ద్రవ్యవిహీను లై దాత యొక్కఁడు లేక యన్యోన్యతస్కరు లగుదు రెందు 134
నెఱిఁగెడువారును నెంతయుఁ గ్రూరు లై చెదరి పాపంబు సేసెదరు చూవె
యన్నవిక్రియ మొనరింతు రఖిలజనులు, వేదవిక్రియు లగుదురు విప్రవరులు
ఋణ్యా (......) యగుదురు పద్మముఖులు, కష్టతర మైనయక్కలికాలవేళ. 135
వివిధవ్యాఘ్రమృగోరగాకులము లై విస్తీర్ణఘోరాటవీ
నివహాభీలము లై యరాజకము లై నిర్మూలధర్మంబు లై
ద్రవిడాభీరతురుష్కబర్బరపుళిందవ్యాప్తిదుష్టంబు లై
భువిలో నెల్లెడఁ బాడగుఁ జనపదంబుల్ తదుగాంతంబునన్. 136
క్షత్త్రియజాతులు శూద్రచ। రిత్రింబున శౌర్యమును సిరియుఁ దేజంబున్
మైత్త్రియును లేక చెదరి ధ। రిత్రీశ్వర శూద్రు లై చరించెద రెందున్. 137
ఊఱ వగు నారుగపంటలు। గొఱియలపాఁడియును దఱ చగుం బురుషులపన్
దెఱవలు నుట్టము లయ్యెద। రెఱచియ భుజియింతు రర్థి నెల్లజనంబుల్ 138
నడవవు దేవపితృక్రియ। లుడుగును వేదార్థసమ్యగుపదేశంబుల్
గడఁగును మోహతమంబులు। పుడమి సమస్తంబుఁ గుజనభూయిష్ఠ మగున్ 139
గురుఁ గొనియాడఁడు శిష్యుఁడు। గురుఁడును శిష్యునెడ వంచకుండగు వది నొం
డొరుపులనొల్లరు బంధులు। పొరిఁబొరిఁగ అపులగుఁ బ్రజకుఁ బొడముసు భయముల్ 140
క్రోధమోహనామకు లైనఘోరశత్రు। లిరవు కొరియించుచుండుదు రెపుడు నరుని
నంతరంగ మధ్యాభయంబు నడపకున్నఁ। గలదె యూరక బ్రాహ్మణగౌరవంబు 141
ఎవ్వఁడు సత్యంబు నెప్పుడు బల్కు హింసావిదూరుఁడు గురుజనహితార్థి
యింద్రియంబుల నోర్చి యెల్లవారలఁ దనయట్ల కాఁ జూచు ధర్మాభిరతుఁడు
కామంబు దగులండు కర్మంబు లాఱును సముచితసంప్రయోజత నొనర్చు
నట్టిపుణ్యాత్ముని ననఘు బ్రాహ్మణుఁ డని యనిశంబుఁ గీర్తింతు రమరవరులు
లార్జనంబు శమము నధ్యయనంబును, బరమధనము సువ్వె బ్రాహ్మణునకు
ధర్మగతికి నవియ తగు సాధనంబులు, వేదవిదితముఖ్యవిధులు నవియ 142

# కవులు—కవనము

గీ. యతులనుం బ్రాసలను జతురత నమర్చి
గణములను జేర్చినంతనే కవియు కాఁడు;
ఆకసంబున నెగురఁగనె హంస కాదు
హంసపలు కేమొ యెఱుఁగనియచ్చకొంగ

ఆ. పొట్టకూటికొఱకుఁ బొగడుచుఁ బదుగుర
పెద్దపద్దెములను వేనువాఁడు
మంచిచెడ్డ లేమొ మనమున నెఱుఁగని
శుద్ధశుంఠ గాని సుకవి గాఁడు

ఆ. మేటిమేటికవుల మేలిమికవనము
దొంగిలించి చెప్పుదొంగ లెల్ల
దొంగకవులు గాని దొడ్డకవులు కారు,
వారి కెట్లు కల్గు వాణివాక్కు?

గీ. ఆత్మగౌరవ మెఱుఁగనియక్కుపక్షి
గబగబఁ బలికినది యంత కవన మగునె?
ఆత్మలో నది జన్మించి యతిశయిల్లు
కవన మన నేమొ యెఱుఁగనికాకులార!

ఆ. నీతి లేక నీల్గునీచధనికులను
నీతి మాలి పొగడునీచు లెల్ల
నిక్క మైనకవులె నీతినియతిఁ జూడ?
కల్లమాట లెట్లు కవన మగును?

## క వు లు — క వ న ము.

ఆ. నీతి లేనివారినీడల నైనను
కా లిడక చెలఁగుచుఁ గావ్యకన్య
నీతిమంతులందు నిశ్చలతను నిల్చి
వేదవాక్యములను వేఁగఁ బల్కు

ఆ. సజ్జనుండు గాక సత్కవి యె ట్లగు
నెంచి చూడ నవని నెవ్వ డేని?
ఇతరుల కిలమీఁద నెట్లు తెలియవచ్చు
నవరసములతీరు నాణెముగను?

ఆ. మందమతులఁ గూడ మదిని రంజింపుచు
భావరసములఁ గను భాసిలుచును
నిర్జరత్వ మొందు నిజ మైనపద్యము,
కూర్మి గలపరిమళకుసుమ మట్లు

గీ. సత్యజీవు లై చెలఁగుచు సత్కవు లీల
నీతిమంతులఁ బొగడుచు, నీతు లెల్ల
ధరణిజనుల కెల్ల గఱపి, దారిఁ జూపి
ధరణి రక్షింపఁ బుట్టినధన్యు లరయ

రాజమహేంద్రివరము. } టంగుటూరి శ్రీరాములు బి. ఏ.
18—6—12. } ప్లీడరు, ఎడిటరు, 'కార్లీలియన్'

# కావ్యస్వరూపనిరూపణము

[శ్లేషయమకచక్రవర్తి శ్రీవిపూరి వేంకటాచార్య విరచితము.]

క. రససిద్ధు లట్టి కవివరు
లసమయశఃకాయయుక్తులై నిఖిలసభో
ల్లసదమృతకావ్యరచనా
రసధారం దన్పుచుంద్రు రసికసరసులన్:

శా. వైరాగ్యంబు వచించుచోట వినిన న్వాలాయము న్మించి సం
సారం బైనఁ ద్యజింపఁ జూడఁగలయుం జాతుర్యశబ్దామృతో
దారప్రాకృతసంస్కృతాంధ్రపదసందర్భంబులన్ స్త్రీప్రియశృం
గారం బెన్నెడిచో మునీంద్రు నయినం గామాంధుఁ జేయం దగున్:

గీ: అట్టియోగమార్గ మటువంటిశృంగార
మలరఁ జెప్పలేనియట్టికవితఁ
జెప్ప నేల వేఱె? చెప్పిన బుధు లాద
రించి వినరు మేలు మెంచి దనరు:

ఉ: తప్పులు పట్టి చూతురుగదా విభు లంచు విరోధ మెంచకే
మెప్పుల విఱ్ఱవీగకే సమిద్ధపదార్థకళావిభూతి తె
ల్లప్పుడు గూర్ప నేర్చి విబుధావళి మే లని యెన్న నేమిటం
దప్పక చెప్ప నేర్చెనఁగదా కవి రాజని యెంతు రిద్ధరన్.

శా: దుష్టాహిప్రముఖాళిదృష్టి మెయి యెందుం జూడఁజూడం గళా
నష్టం బైనను నాదుకావ్యము బుధానందంబు గావించుఁ బో
యిష్టం బయ్యు మనఃప్రియం బగునె తా నెంతేని చోరాళికిన్
దృష్టాంతం బగు చంద్రరేఖ యది వార్ధి న్వేడుక న్ముంపదే?

మ. అలరన్ వింతగుశయ్య లేక తగునర్థాపేక్ష లే కెంతయున్
బలిమి న్బద్ధము సెప్పఁడేని యడుగం బ్రత్యుత్తరం బీక యి
మ్ముల బాధింపించిన ప్రాణహాని కొకసేర్పు న్లేక దుష్కావ్యము
ల్లలి సాలంకృతి కానిజాతిరతిలీల న్మూలనుం డిద్ధరన్.

మ. రసికు ల్మెప్పినకావ్యము ల్ఘనమయూరప్రస్ఫుటామోదస
ద్రసమాధుర్యఘనార్థశబ్దములధారాశుద్ధిఁ జెన్నొంది యెం
దు సమానాగమవేద్య మై తరళవిద్యున్మాలికావృత్తి నిం
పెసఁగన్ సత్కవిసేవ్య మై వెలయుఁ బ్రావృట్కాల మ ట్లీధరన్.

మ. విమలం బై వినయోగ్య మై విశద మై వింతై విశేషంబు నై
సమధారామధురంబు నై సరస మై చాతుర్యవంతంబు నై
యమరన్ జందురుఁడు చిల్కువెన్నెలగతిన్ హర్షప్రదం బై సుగం
ధమరుత్ప్రోతములీలఁ జూ కవిత యిద్ధాత్రిం జరింపం దగున్.

శా. దిక్కుంభివ్రజకుంభనిర్దళనమంత్రీభూతవాగ్జృంభణన్
ధిక్కారీకృతదుష్కవీంద్రమును హృత్క్షేమంకరంబు న్సుధా
భుక్కర్ణామృతమాధురీనవరసాపూర్ణంబు సర్వజ్ఞుచే
ఢక్కానాదముతో మదీయకృతి ఖడ్గాఖడ్గి దీపింపదే?

క. ఘన మగుసత్కృతివలనన్
జను లున్నతి కందురి సప్తసంతానములన్
మును రఘుముఖ్యులు కృతిముఖ
మునఁ గాదె ప్రసిద్ధి గనిరి ముజ్జగమందున్.

ఉ. అకులస్పృత్తి రాఘవుశ రాగ్రిమునందు దృశాగ్రిలగ్ననీ
రాకృతి వార్ధి నిల్చుట దశాననుఁ డీల్గుట మిథ్య గాదె వా
ల్మీకులు చెప్పకున్నఁ గృతి లేనినరేశ్వరువర్తనంబు ర
త్నాకరవేష్టితావని వినంబడ దాతఁడు మేరు వెత్తినన్.

(ఆదిపురాణము.)

# సుకవులు

చ. పరివిమలకావ్యముల్ సలిపి పండితుఁ డై యశ మంది పొల్పుస
త్కవి ఋషి గాని లాతి యనఁగాఁ దగ, దాతఁడు మంత్రిదృష్టిలోఁ
దవిలె ననన్ వినిశ్చలుఁ డుదారుఁడు నై పరశాస్త్రదృష్టి మై
భువనము లెల్లఁ జూచి తెలుపున్ విశదంబుగఁ దద్విశేషముల్.

చ. అతఁడు మహోపకారి జగ మంతయు వింతగ నద్దమందు వ
స్తుతతిబలెన్ సుకావ్యమునఁ జూపి సుమార్గము నందఁజేయు భూ
గతులను బోడ లైనమతకర్తలు లోనగువారు పేరి కు
న్నతు లనె కాని, తత్పథ మనంత మగమ్య మగోచరంబునున్.

చ. తెలియఁగఁ జిత్రకారుఁడు మదిం గలనేర్పునఁ దీర్చి పూవుఁదీ
వలను మరందముం జిలుక వ్రాసినయట్లు, కవీశ్వరుండు మేల్
జిలిబిలిపద్దెముల్ రసము చిప్పిల వ్రాసిన వాని లోకు లిం
పలర గ్రహించి లోనిరుజ లన్నియుఁ బో సుఖియింతు రెప్పుడున్.

మ. ఒకచోఁ గాంచి మఱొక్కచోఁ గనఁగలే కుష్ణాంశుఁ డై యుండు పే
ళికి మిత్రుం డని నేతిబీర యనుపోల్కన్ వచ్చెఁ బే, రిష్టుఁ డై
యొకచో నాక సమస్తలోకములచెయ్వుల్ నెమ్మదిం గాంచి నె
మ్మికి నై యెల్లరఁ దేర్చుసత్కవి జగన్మిత్రుండు నా నొప్పఁడే?

మ. తనరాజ్యంబునఁ బేర్మి గాంచి విభుతాదర్పంబునం దోఁగురా
యనికన్నం గవి మేటి యౌ, 'సుకవితా యద్యస్తి రాజ్యేన కి'
మ్మనుటన్ సర్వజగంబులం దతఁడు విఖ్యాతుండు, తచ్ఛాసనం
బున లోకంబు చెలంగుచుండు విభవంబుం గాంచి దీపించుచున్.

మ. కవులే గల్గకయున్నఁ గావ్యము లెసంగం జెల్ల, వద్దాన నీ
భువనంబుల్ భువనాధినాథులును దత్పూజ్యప్రవృత్తంబులున్
సువిశేషంబు లెఱుంగలేక జగ మెందుం జీఁకటిం గప్పిన
ట్లవుఁ గానం గవి భాస్కరుం డనఁగ నౌ నధ్యాత్మతత్త్వంబునన్,

# ✓ ఆంధ్రభాషాసంస్కరణము

శతావధాని కవిరాజ శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రిగారు

(నిడుదవోలునందు జరిగిన యాంధ్రసాహిత్యసమితియం దుపన్యసించినది.)

ఆర్యులారా!

ఇప్పు డిపుడు మన తెలుఁగుభాషను మనమిత్రులు పెక్కురు పెక్కుమార్పులు గలుగఁజేయఁ బ్రయత్నించుచున్నారు. అట్టిమార్పులు భాష కుపయోగములో యనుపయోగములో చర్చించి భాషాభివృద్ధి యగుమార్గమును నిర్ణయించి భాషావాఙ్మయమునకు గట్టిపునాది వేయుటకునై యిట్టిమహాసభలు చేయుచుండుట యత్యంత మవసరమైనవిషయ మని తలంచి మనమిత్రు లిట్లు వ్యయప్రయాసముల కోర్చి పండితమండలిని రప్పించి యొప్పించుట మిక్కిలిసమంజస మని నే నిట వ్రాయుట చర్వితచర్వణమే కదా! భాషావిషయమై మనవారు కొంద ఱిపుడు తమబుద్ధిబలంబువలనఁ గొన్నికొన్నిమార్పులు చేసినను జేయుదురు గాక! అదియే మహాశాస్త్రమై శాసనమై సాగఁబోదని మనము నిర్భయముగ నుండవచ్చును. మనపూర్వమార్గమును విడిచి వారికొత్తమార్గ మనుసరింప నక్కఱలేదు. ఇపుడు భాషకుఁ బునాదియు వేసికొన నక్కఱలేదు. అట్టిపునాదు లిదివఱకే మహానుభావులు మనకు వేసియుంచినారు. అయినను బ్రస్తుతకాలమునుబట్టి యాయావిషయములు కొంతవఱకు విలాసముగానైనఁ జర్చించుకొనుట యవసరమై కావున నాకుఁ దోఁచినట్లు నేను గొన్నిసంగతు లీక్రింద వ్రాయుచున్నాఁడను. చిత్తగింపుఁడు. ప్రస్తుతమునం దగునీసభ మదరాసులో నిదివఱకు నెలకొలుపఁబడిన యాంధ్రసాహిత్యపరిషత్తునకు సర్వవిధములచేతను బుత్రికయే కావున నుభయత్ర విచారణీయము లగువిషయము లిటఁ బ్రస్తుతములుగా స్వీకరింపఁబడును.

"దేశభాషలందుఁ దెలుఁగు లెస్స" యని ప్రసిద్ధిఁ గాంచినమనభాష ద్రావిడాది భాషలలోఁ జేరిన వైకృతభాష. ఇది త్రినగత్రిలింగమధ్యదేశగత మగుటంజేసి తెనుఁగు, తెలుఁగు అనియు, ఆంధ్ర లేక ఆంధ్రరాజులు (ఓరుగంటి ప్రతాపరుద్రవంశస్థులు) పరిపాలించుకాలమం దభివ్యాప్తి నొందినది కావున ఆంధ్ర మనియు నామధేయంబులం బడ్డ

పినది. ఈభాష భారతగ్రంథకర్త యగునన్నయభట్టారకునికాలమునం బుట్టి పద్యరూపంబును బొందె నని కొంద ఱిదానీంతనులు వాక్రుచ్చుచున్నారు. అది యంత విశ్వసనీయము కాదు. హేమచంద్రాదులు పెక్కం డ్రాంధ్రకావ్యకర్తలు నన్నయభట్టునకు 200 సంవత్సరములు పూర్వ ముండిన ట్లనేకనిదర్శనము లున్నయవి. కావున నన్నయభట్టు తెలుఁగుం బుట్టించి వ్యాకరణము చేసి వాగనుశాసనుఁ డై పద్యసరణిలో దింపె ననుట ప్రమాద మనుటకు నిస్సంశయము. కావున మనయాంధ్రభాష నన్నయకుం బూర్వ మైన హేమచంద్రాదులకుం గూడఁ బురాతన మైన దనుట నిర్వివాదాంశము. అది మొట్టమొదట ఛందోబద్ధముగ నెలకొల్పిన దెవ్వరో తెలిసికొనుట దుస్సాధ్యము. నన్నయకుఁ దెలుఁగునకు మొదటివాఁ డని పేరు వచ్చినట్లు గనె పెద్దనకుఁ బ్రబంధములకు మొదటివాఁ డని పేరు వచ్చినది. అదియును శ్రీ మానవల్లి రామకృష్ణయ్యగారు సేకరించిన కుమారసంభవముం దిలకించినచో నిర్ణయ మగుచున్నది. గద్యములు పద్యములు నాఁడే తెలుఁగున వెలసినవి గాని నాటకములుమాత్రము మాకాలమం దున్నట్లూహించుటకుఁ బ్రమాణములు నేఁటివఱకును జిక్క లేదు. మనతొంటికవులు సంస్కృతనాటకముల కుండునియమములు తెలుఁగునకు రాఁ జాల వనియు, రాకున్న హృదయంగమముగా నుండ వనియు నిర్ణయించి నాటకములు రచించియుండ రేదని యూహింపనై యున్నయది. ఇది యిట్లుండ ప్రస్తుతము మనవిద్యార్థులు గణములు తెలిసినతోడనె నాటకములు వ్రాయఁ బ్రయత్నించుచున్నారు. ఇది యెంతశోచనీయమొ చిత్తగింపుఁడు. భారతభాగవతరామాయణాదులు పురాణము లని యనుసరణగ్రంథములుగ, నైషధాదికావ్యములు శాకుంతలాదినాటకములు భాషాంతరీకరణములుగ నున్నవి యుండవచ్చు ననియు స్వకల్పితగ్రంథములును మనభాష కనుకూలించునవియే. కాని యివి మాత్రమే యనుటకు వీలులేదు.

మనయాంధ్రభాష తద్భవ తత్సమ దేశ్య గ్రామ్యము లని నాలుగు తెఱంగులం గూడి వ్యవహరింపఁ బడుచున్నది గదా! సంస్కృతానుసరణము లైనతద్భవతత్సమములకు వ్యుత్పత్తు లున్న వనుకొనవచ్చును గాని దేశ్యాదులకు సరియైనవ్యుత్పత్తులు లేవనియే చెప్పవచ్చును. నైఘంటికులు వ్రాసినవ్యుత్పత్తు లైన హాస్యము లని నే నూహింపఁజాలను.

మఱియుఁ గవిత్వము—ఆశు, గర్భ, బంధ, చిత్రము లని నాలుగువిధములు. ఇవి యన్నియు సభారంజనమునిమిత్తము విలాసార్థము పుట్టినవి గాని వీనివలన నింతయుఁ

ప్రయోజనము లేదు. అర్థచిత్రముకన్న శబ్దచిత్రము న్యూన మనువారు వీని నాదరింప రని నానమ్మకము. తొంటివారిలోకన్న మనవారిలో నిపుడు పెక్కుమందికవులు అష్టావధానాద్యవధానములు చేసి మెప్పు వడయుచున్నారు. అట్టియవధానములవలన మనస్సు బాధపెట్టుకొనుటయే కాని విశేష మేమియు లే దని ముమ్మాటికిని జెప్పగలను. ప్రస్తుత మీసభకు నధ్యక్షులుగా నున్న శ్రీకిళాంబి రామానుజాచార్యులవారు శతావధానము చేసియున్నారు. నేనును వ్యస్తాక్షరి, లిఖితాక్షరి, నిషేధాక్షరి, దత్తాక్షరి, సహపఠనము లోనగువానితో నవధానములు చేయుచున్నవాఁడనే యయినను, అవధానములలో విశేషము లే దనియుఁ గవి యైనవాఁడు కొంచెము ప్రయత్నించినచో నవధానములు చేయఁ గలఁ డనియు, నట్టితెరు వెవ్వరుం బోవల దనియు, మృదుమధురశైలిం గవిత్వము జెప్ప నేర్చి కావ్యములు, నాటకములు, ప్రబంధములు, ప్రకృతిశాస్త్రములు లోనగునవివ్రాసి తనపే రాచంద్రతారకముగ విఖ్యాతి నొందఁజేయవలయు ననియుఁ బ్రార్థించుచున్నాను.

"క. శ్రుతిశాస్త్రాంగపురాణ। ప్రతతియు నితిహాసకావ్యభరతాగమముల్
స్మృతిసంగీతరతికళా। గతుల నలంకృతుల నెఱుఁగఁగాఁ దగుఁ గవికిన్"

అప్పకవీయము.

ఇట్టివాఁడు కవిశబ్దవాచ్యుఁడు. అనఁగా నన్ని చదివినపై గ్రంథముల రచించుటకు దొరకొనవలయు ననియు, లేకున్న నగుబాటగు ననియు నభిప్రాయము. ప్రకృతకాలమం దట్లు గురుకులవాసముఁ జేసి చదివి కవిత్వము చెప్పుటకు ప్రారంభింపక, బడిలో గురులఘువులు, గణములు చదివినతోడనె నాటకమో ప్రబంధమో వ్రాయ మొదలు పెట్టుచున్నారు. అట్టివారిగ్రంథములలోఁ దప్పులు కుప్పలే. "కాళిదాసమయూరాది కవుల కైనఁ గలవు తప్పు" లని చెప్పుటచే నెట్టివారికిని గవిత్వమందుఁ దప్పులు రాకమానవు. అట్టితప్పులు చేసినవారికిఁ దెలియవు గావున వాని నొరులు చెప్పవలయు. వారును దిద్దికొనవలయు. అని చెప్పుటచే నిపుడు గ్రంథవిమర్శన మత్యావశ్యక మై యున్నయది. విమర్శకుఁడును జదివినవాఁ డై నిష్పక్షపాతబుద్ధితో గ్రంథము విమర్శించి ప్రకటించెనేని దానివలన భాష కెంతయే నుపకార మగు నని చెప్పు టతిశయోక్తి కాదు.

మనభాషలో వ్యవహరించుచున్న గ్రామ్యము—నింద్యము, అనింద్యము నని రెండు తెఱంగులు. అందు అనింద్యగ్రామ్యము గాక నింద్యగ్రామ్యము ప్రయోగానర్హ మని నిర్ణయింపఁబడియున్నది. ఇట్లుండ నిదానీంతనులు కొందఱు శ్రవ్యప్రబంధములలో సైతము

నింద్యగ్రామ్యము ప్రయోగింప నగు ననియు, నట్టిగ్రామ్యమే భాషగఁ జేయవలయు ననియుఁ బెద్దపెద్దవాదములు చేయుచున్నారు. దృశ్యకావ్యములలోఁ (నాటకములు) పాత్రోచితముగాఁ బ్రయోగింప నర్హ మగును గాని, తక్కినగ్రంథములలో గ్రామ్యము వాడుట మిక్కిలితప్పు. వ్యావహారికభాషవలె గ్రాంథికభాష యెప్పటికి నుండరాదు. ఉండదు. గ్రామ్యము నియమశూన్యమై యొక్కొక దేశమున నొక్కొక విధమున నుండి, నాటివారియిష్టానుసారముగ వాడఁబడుచు, నొకరిమాట యొకరికిఁ దెలియక, కన్యాశుల్కకవిత్వమువలె మిక్కిలికఠినమై యుండును ననియు, నట్టిగ్రామ్యములో వ్రాసినగ్రంథములు నింద్యములే కాని గ్రాహ్యములు కాఁజాలవనియు ఘంటాపథముగాఁ జెప్పుట కించుకయు సందేహింపఁ బని లేదు.

అర్ధానుస్వార, శకటరేఫములంగూర్చి చెన్నపురిప్రాంతమువారు మిక్కిలిపట్టుగాఁ జూచునాచారము గలవారు. తక్కినవారికి వానివిషయమై యంతపట్టుదల లేదు. లాక్షణికులు వీనిగూర్చి మిక్కిలిగా వ్రాసియున్నారు. ఉచ్చారణములో నంతగా భేదము స్ఫురింపకున్నను గ్రంథములు వ్రాయునపుడు అర్ధానుస్వార, శకటరేఫములు తప్పక వ్రాయవలయును. దానివలన నర్థభేదములు మొదలగునవి సులువుగఁ దెలిసికొనుశక్తి పాఠకులకు లభించుచుండును. ఇంతియే కాని మఱియొకలాభ మీగుర్తులవలనఁ గలుగఁ జోవు ననుట సాహసోక్తియే. నన్నయభట్టు తనవ్యాకరణములో "రయోస్తు నిత్యం" అని బ్రహ్మాండముగా 'ర' 'ఱ' లకు యతిప్రాసముల మైత్రి గలుగరా దని వ్రాసియున్నాఁడు. దానింగూర్చి యించుక పరిశోధింపఁ దలంచి తొలుత యతిప్రాసములంగూర్చి చర్చించుచున్నాను. సంస్కృతభాషలో నున్నయతిప్రాసలకును తెలుఁగులోని యతిప్రాసలకును మిక్కిలి భేద మున్నది. సంస్కృతములో యతి యనఁగా నాస్థానమునందు పదము నిలిచిపోవుటయే. ప్రాస ముండవలయు నని నియమము లేదు. ఉన్నచో శ్రావ్యముగ నుండు నవి ఛేకానుప్రాస, వృత్త్యనుప్రాసము లని రెండువిధముల నక్షరములిష్టమువచ్చినచోట్ల నిలుపుదురు. తెలుఁగులో నిది పెద్దనియమముగ వ్రాసినారు. తెలుఁగు సంస్కృతమువంటిగంభీరభాష కాదు గావున వచ్చినయక్షరములు మఱల మఱల వచ్చినచోఁ గొంతగాంభీర్యము గలిగి రసవంతముగ నుండు నని మనతోఁటివా రీనియమము చేసినారు. 'ర' 'ఱ' లుచ్చారణములో నంతభేదమును బొందవు గావున యతిప్రాసములలోఁ దప్పక మైత్రిని గలిగించుకొనవచ్చు నని నాయభిప్రాయము. కూడ దనువారి

రేయుక్తి రౌట్లుండునో విచారించునట్టి దిదియే సాదృశ్యనిశ్చయము. యతులలో నొకే యక్షరమునకుఁ బెక్కువిధము లనునక్షరములు చేర్చుచున్నారు. అది పైనఁ జెప్పినయతి నియమకారణముచే నంతశాస్త్రీయముగ నుండి సొంపు సంపాదింప నేరదు గావున మొదటి యక్షరమే ప్రాసమునలె యతిస్థానమున వచ్చునట్లు కవిత్వము చెప్పుట యుత్తమోత్తమ మని కూడఁ జెప్పుచున్నాను.

సంధులు — వచనములయం దుచ్చారణసౌకర్యార్థము విడదీసి వ్రాసిన వ్రాయవచ్చును గాని పద్యములయం దట్లు వ్రాయందగదు.

ఇంక నన్యదేశపదములు మనభాషలోనికి స్వీకరింపవచ్చునా యనువిషయమును గూర్చి యించుక విచారింతము. ఇదివఱకు మనభాషలో వేనవే లన్యదేశపదము లున్నవని యెవరికిని సందేహము లేదు గదా! ఆకాలమున వ్యావహారికము లై సరిపడినపదముల నప్పటివారు స్వీకరించుకొనిరి. ఇప్పుడును వ్యావహారికము లైన స్టేషను, రైలు, కుర్చీ, మాస్టరు, గుర్కాలు మొదలగుపదములు యథేచ్ఛముగఁ బ్రయోగించి భాషావృద్ధి గలిగించుకొనుట కెంతో సర్వశ్రేయము గాని, టెలిగ్రాఫునకు 'ఉభయతోముఖలేఖిని' యని యొక్కకవి వ్రాసినట్లు సంస్కరించి పేరులు కల్పించినచో రసాభాస మై హాస్యాస్పద మై దుర్గ్రాహ్యమై యుండు నని ముమ్మాటికిం జెప్పవచ్చును.

శృంగారవర్ణనలంగూర్చి యిప్పుడు మిక్కిలి చర్చలు జరుగుచున్నవి గదా! వానిని గూర్చి యించుక చర్చింతము. గ్రంథములయం దశ్లీలపదము లగుగుహ్యాకేశాదులు కూడ వని మున్నే నిర్ణయింపఁబడియున్నది. మఱియు గుహ్యాద్యవయవవర్ణనములు, రత్యాది వర్ణనములు శృంగార మని పేరు పెట్టి పచ్చిపచ్చిగ వర్ణించుట, వర్ణించినవానిఁ జూచి మనము సంతోషించుట తగదు. స్త్రీలును జదువుటకు యోగ్యమైనట్టి శృంగారవర్ణనము లుండుట తగును. అట్లు చూచి జాగరూకులమై శృంగార మభివర్ణించుట గ్రంథముల కలంకారముగ నుండును గావున బూతుపదములు మాని చక్కనిశైలిలో నన్నిరసములును గవులు తమతమగ్రంథములలోఁ బ్రదర్శింపవచ్చును.

ఆర్యులారా! ఇత్యాదివిషయము లిప్పుడు చర్చింపవలసినయవసరము వచ్చినది గావున నాయాప్రదేశములయం దిట్టిమహాసభలు వత్సరమున కొండు రెండు జరుగుటయు నందు పైఁ జెప్పినవిషయము లన్నియుఁ జర్చించి కవు లంద ఱామార్గము నవలంబించి గ్రంథముల రచించి జగంబున కానంద మాపాదించుచుండవలయు ననియుఁ బ్రార్థించుచు నింతటితో విరమించుచున్నాను.

శ్రీ. కృ.

# పీఠిక.

విమర్శనగ్రంథములు లోకోపకారకము లని యిప్పటి కెల్లవారికిని నిశ్చయముగఁ దెలిసి యున్న విషయమే. మున్ను నాచేసిన యాంగ్లవేణీసంహారాదినాటకవిమర్శనము లాయాకవులకే గాక లోకమునకుఁ గూడఁ గొంతవఱ కుపకరించిన వని నామిత్రులు కొందఱు నాకడఁ బ్రశంసించిరి. ఆకవులును దమగ్రంథములు సవరించుకొనిరి. ఆకారణంబునం జేసి నా కిపుడు విమర్శనగ్రంథములు వ్రాయుటయందలియుత్సాహ మధికతరమై ప్రోత్సాహము గలిగించుచుండుటం బట్టి యభినవముగా వడ్డాది సుబ్బరాయఁడుగా రాంధ్రీకరించినయభిజ్ఞానశాకుంతలమును విమర్శించి వ్రాయ నెంచితిని. వసురాయఁడుగారు శాకుంతలపీఠికలో " అనేక లిపులలో నీయభిజ్ఞానశాకుంతలమును వేఱు వేఱుగాఁ దెలిఁగించి ప్రకటించియున్నారు. కాని వానియందు సందిగ్ధస్థలముల భావవివరణాదులు లేనందుచేత, మూలమందలిచమత్కారము లనేకములు గ్రహించి యానందించుభాగ్యము పెక్కండ్రకు దుర్లభ మగుచున్నందువలన......దీనిని బ్రకటించితిని " అనియు, "కలరు గదా విమర్శకులు గ్రంథవిశుద్ధికి...... " అనియు,

" మొదట మేఘసందేశముఁ దివప విక్రమోర్వశీయముఁ దెలిఁగించి యుంటిఁ గానఁ గలితపరిచయుఁడను గాని కాళిదాసుకబ్బముల కేను గ్రొత్తను గాను వ. సు. డు. "

అని వ్రాయుటం బట్టియుఁ గొన్నిచోట్లఁ గాళిదాసుమూలమునకుం గూడ వంకఁ బెట్టినట్లు విని కనుటం బట్టియు నాశాకుంతలనాటక మెట్టిపాకంబునం బడినదో దానివిశేషమేమియో చూత మని గ్రంథ మామూలాగ్రముగాఁ జదివి వీరి తెలుఁగు తక్కినవారి తెలుఁగుల నతిక్రమించిపోలే దని నిశ్చయించుకొనియు నందు నాబుద్ధికిం దోఁచినసంశయంబుల నెల్ల వెల్లడించుట మంచిది యని తలంచి యిట్లుద్యమించినాఁడ. లోకములోఁ గాళిదాసునంతటికవికిని దప్పు లుండు ననుచో నస్మదాదులమాట చెప్ప నక్కఱ లేదు గదా! తా మెంతనిర్దుష్టముగాఁ దెలిఁగించితి మని చెప్పుకొనినను వసురాయఁడుగారిశాకుంతలములోఁ దప్పులు లేకపోలేదు. వాని విమర్శింపఁ బూనిననావ్రాతలందును దప్పు లుండక పోవు. కాని యీ రెండింటియందు నేది యెంతవఱకు న్యాయమునకుఁ గట్టువడి యున్నదో నిర్ణయించుటకుఁ బండితులే ప్రమాణము.

పీఠికలోఁ గవిగారు "దుష్యంతమహారాజురాజధాని హస్తినాపుర" మని వ్రాయించినారు. దుష్యంతునిమనుమనిమనుమఁడగుహస్తి నిర్మించినహస్తినాపురము దుష్యంతరాజధాని యన వచ్చునా? ఆకాలమున హస్తినాపుర మున్నదా? ఇట్లేభారతమం దున్నదో! కాళిదాసశాకుంతలములోనే యున్నదో యున్నచో దాని కేమిగతి చెప్పుదురో వినఁగోరుచున్నాఁడను. దుష్యంతునికొడుకు భరతుఁడు. వానికొడుకు సుభుమన్యుఁడు. వానికొడుకు సుహోత్రుఁడు. వానికొడుకు హస్తి. అతఁడు తనపేర హస్తినాపురమును గట్టించినాఁడు:—"సుహోత్రః ఖల్విక్ష్వాకుకన్యా ముపయేమే సువర్ణాంనామ తస్యామస్య జజ్ఞే హస్తీ య ఇదం హాస్తినపురం స్థాపయామాస" అని మహాభారతమున వంశానుక్రమణికలోఁ జెప్పఁబడి యున్నది. ఇత్యాదులు సందేహము లన వచ్చునో యన రాదో సందిగ్ధములు గలుగకుండ గ్రంథములు వ్రాయుదు మని ప్రతినఁ బట్టినవారి కిట్లు చెల్లునో చెల్లదో పండితులే నిర్ణయింతురు గాక.

మఱియు నీనాటకము మొదలఁ గవిగా రిష్టదేవతాప్రార్థనాదిక మని కొన్ని సొంత పద్యములు వ్రాసినారు. శాకుంతలనాటకమును విమర్శించుటే ప్రధాన మనుకొంటిని గావున నవి విడిచిపెట్టఁబడినవి. తక్కినగ్రంథ మైనను దిఙ్మాత్రసూచకముగా విమర్శించి ప్రకటింప నెంచితిని గానఁ గొన్నిముఖ్యాంశములును విడిచిపెట్టి యుందును. అట్టినాలోపములను పెద్దలు క్షమింతురు గాక. నే నీగ్రంథము విమర్శింపఁ బూనుట కాళిదాసగ్రంథమునందలిభావ మెట్లు వివరణము చేసినారో చూత మనియే కాని కవిని దిరస్కరింప వలయు నని కా దని విన్నవించుచున్నాఁడను.

రాజమండ్రి.<br>6—6—12.

శ్రీపాద కృష్ణమూర్తిశాస్త్రి.

ఆంధ్రి

# శాకుంతలవిమర్శనము.

మూ. యా సృష్టి స్స్రష్టు రాద్యా వహతి విధిహుతం యా హవి ర్యా చ హోత్రీ
యే ద్వే కాలం విధత్త శ్రుతివిషయగుణా యా స్థితా వ్యాప్య విశ్వం
యా మహు స్సర్వభూతప్రకృతి రితి యయా ప్రాణినః ప్రాణవంతః
ప్రత్యక్షాభిః ప్రసన్న స్తనుభి రవతు వ స్తాభి రష్టాభి రీశః.

అష్టమూర్తి (శివుఁడు) మిమ్ము రక్షించుఁ గాక యని దీని యభిప్రాయము. దీనికిఁ దెలుఁగు—

ఎది విధి యాదిసృష్టి, వహియించు హుతం బెది, యేది హోత్రి, యే
వద నొనరించు రెండు, శ్రుతి కందుగుణంబున విశ్వపూర్ణ మే
దె దఖిల భూతపుంబ్రకృతి, యెందునఁ బ్రాణులు ప్రాణవంతముల్
తదధిగతాష్టదృశ్యతనులం దగు నీశుఁడు మిమ్ముఁ బ్రోచుతన్.

ఇది గణబద్ధమై సామాన్యయతిప్రాసలు గల నాలుగుపాదములలోఁ జల్లఁబడిన చంపకమాలావృత్త మనవచ్చును. దీనికడుపులో నడుమ నడుమ కామాలు, పువ్వులు * క్రాసులు .|. చూచిన భయము వేయుటయే గాక పద్యము చదువఁ బ్రారంభించినప్పు డెట్టివారికిని నోరు తిరుగకుండి తుదకు నత్తి వచ్చి చిత్తమును దబ్బిబ్బు చేయును. ఎట్టి పద్య మయిన నొకగుక్కలోఁ జదువఁ గల మనువా రీపద్యమున నోడఁగలరు. ఇది గోష్ఠము లోనగువాటఁ జదివినచో నవి బెదరక మానవు. ఇదియా పద్యరీతి? "గట్టుతలదారినడక నా నట్టు గొట్టి, కంపతొడు గీడ్చినట్టుల కయితఁ గూర్చ" ఇట్లున్న మెప్పునకుఁ బాత్ర మగునా? మఱి యీపద్యార్థభావంబులు:—

1 ఎది విధి యాదిసృష్టి—ఈయెత్తుగడ సరసముగా లేదు. ఇది యంతయుఁ జెన్నపురియందలి క్రిస్టియన్ కాలేజిలో నాంధ్రపండితులుగా నున్న శ్రీ రాయదుర్గము నరసయ్యశాస్త్రిగారు తెలిఁగించినశాకుంతలనాటకములోనిపద్యమును బోలియున్నది. చిత్తగింపుఁడు నరసయ్యశాస్త్రి గారిపద్యపాఠము:—కవిరాజవిరాజితము.

"ఎది విధి యాదిమసృష్టి వహించెడు నేది విధం దగ వేల్చు హవిస్సు"

ఈపద్యమును జూచినమీఁదటం గదా వసురాయఁడుగారు గ్రంథమును నిర్మించిరి. అక్కవిరాజవిరాజితములో నాదిమలోనిమకారమును మాత్రము దీసివేసి చంపకమాలఁగా మార్చుకొనఁగా "విధిం దగ వేల్చుహవిస్సు" అనుమూలానుసరణసాధువాక్య మేల సేకరించిరి కారో యని యాలోచింప నై యున్నది. ఇది యవిచారమే. ఆదిసృష్టి యనుటకన్న యాద్యసృష్టి యనుటయే మంచిది. చిత్తగింపుఁడు మూలము.

2 వహియించు హుతం బెది—ఇటఁ దలక్రిందుగా నర్థము చెప్పఁగలయఁను. హుతము = వేల్వఁబడ్డది. కట్టె లైనం గావచ్చును. మూలములో—విధిహుతం హవిః విధి = ప్రయోగవిధిచేత లేక నియమముచేత, హుతం = వేయఁబడిన, హవిః = పురోడాశాదికమును అని యున్నది. ఇందు ముఖ్య మైనవిధిహుతశబ్దమును తీసివేయఁబడి హోమద్రవ్యార్థము క్లిష్టముగా నిచ్చుహుతశబ్దము హవిస్స్థానమందు వచ్చినది. విధిహుతహవిస్సను జెప్పక యిట్లు చెప్పుటచేత అసంస్కృతాగ్ని యై యాచహోతృ యని చకారమువలనఁ జెప్పఁబడినహవిర్యజమానరూపసంబంధము తప్పిపోయినది. ఇది గాక మూలవ్యాఖ్యానములో "విధిహుతంహవిరితిహవిరవహవిఃరత్నౌశల్కపడ్భాగాధాత్వ త్వేనరాజర్షిత్వంసూచ్యతే. కించహుతంహవిర్వహతీత్యనేనదుష్యంతనిహితగర్భధారణం విధిపదేన గాంధర్వవివాహశాస్త్రీయత్వంచ వ్యజ్యతే" అని చెప్పియుండుటచేతఁ గావ్యార్థసూచనము తెలుఁగునఁ జెడిపోయినది.

3 ఏదిహోతృ—ఇది మూలమున నెంతక్లిష్టమో తెలుఁగున నంతకన్న క్లిష్ట మై యజమానరూపమును బ్రకటించుచున్నది. మూలమందున్నదియె యీపదము. చూ.

4 ఏ వద నొనరించు రెండు,—ఇట నీకామాగుర్తు వేసినారు. ఇత్యాదిగుర్తులు లేకున్నచో వీరికవిత్వ మర్థము కాదు సరి గదా చదువుటకుఁ గూడ సాధ్యము కాక, దశరా—మశరంబు లట్లగును. ఏవి రెండు అని కలిపి యర్థము చెప్పుకోవలయును. ఈరెండును సూర్యచంద్రులు. వదను = తఱి, వేళ, సమయము. దీనికిందుఁ జెప్పిన కాలార్థము మృగ్యము. కాలము—"నిత్యో విభుః కాలస్తథాపి లోకే ఇయంతం కాలం సుఖమస్మాక మిత్యాదివ్యవహారేషుతపనేందుగతిపరిచ్ఛిన్నస్యైవకాలశబ్దవాచ్యత్వాత్ కలాముహూర్తాహోరాత్రాదిః" అని చెప్పియుండుటచేత "కయితము నేయునదనునఁగలమువుట్టి" ఇత్యాదులందుఁ బవికివచ్చు నదను కాలశబ్దవాచ్యము కా దని నిశ్చయము. వసురాయఁడుగారు ప్రాసమునకై యేవద యనుసపాఠము చదువునప్పుడు స్ఫురించునో యని దానినెత్తిమీఁద నల్లచుక్క బెట్టి క్రింద కాలము అని యర్థము వ్రాసిరి. వ్రాసినంతమాత్ర నదను కాల మెప్పటికిని గాఁజాలదు. కావున నదనుశబ్దము ఇటఁ దప్పు.

5 శ్రుతి కందుగుణంబున విశ్వపూర్ణ మేది— శ్రుతికిన్ + అందు = శ్రోత్రగోచర మగు, అని లఘుటీక వ్రాయించినారు. అదను, శ్రుతి, మొదలైనవాని కర్థము కఠిన మని కాదు. అయుక్త పదములు గాన నపార్థము కలిగిపోవునో యనుభయంబుచేత నే కవి యిట్లు లఘుటీక వ్రాయుచున్నాఁ డనుట స్పష్టము.

6 శ్రుతివిషయగుణాయాస్థితావ్యాప్యాశ్వం - శ్రోత్రత్వక్చక్షుర్జిహ్వాఘ్రాణము లింద్రియములు. వానికి వరుసగా శబ్దస్పర్శరూపరసగంధములు విషయములు. శ్రుతి కందులో శ్రోత్రవిషయ మగుశబ్దము స్ఫురింపదు. మూలమందే కష్టతరముగా దీని కాకాశరూపము కల్పింపఁబడి యున్నది. అట్టిచో వీరు విషయమును విడుచుటచేత దానికిఁ బూర్ణానుస్వార మే తటస్థమైనది.

7 గుణంబున— మూలమున "శ్రుతివిషయగుణ మైనదియు, విశ్వమును వ్యాపించి యున్నదియు అని కర్ణశష్కుల్యవచ్ఛిన్నాకాశవ్యాప్యత్వార్థమనవచ్ఛిన్నాకాశప్రతిపత్త్యర్థంచ పదద్వయోపాదానమిత్యవగంతవ్యం" అని రెండువిధముల నాకాశరూపము సమర్థించినాఁడు. వసురాయఁడుగా రిట ద్వితీయకుఁ దృతీయార్థమును గల్పించి శ్రోత్రగోచర మైనగుణముచేత విశ్వపూర్ణ మయినది అని యపార్థమును వ్రాయించినారు. దీని వలన నాకాశరూపస్ఫురణ మాకాశరూపము నొందినది.

8 విశ్వపూర్ణము— "విశ్వం వ్యాప్యస్థితేత్యనేనకీర్తిప్రతాపయోరప్రతిహతత్వం గమ్యతే" అని వ్యాఖ్యానాదులలో వ్రాయఁబడినది గావున వ్యాప్యస్థితాభావమువఁ గావ్యార్థసూచనము పోయినది.

9 ఏని + ఏన + అఖిలభూతపుంబ్రకృతి = ఏ దేవఖిలభూతపుంబ్రకృతి— యీపద్యమున కంతకును గీర్తి దెచ్చినపద మిది యొక్కటియే యని నానమ్మకము. హా! హా! కవిత్వమన్న నిట్లు నట్లుగొట్టుచుండవలెను గాని పాఠకులనోటికి సాధ్యమగునట్లుండనా? వా! వా!

10 భూతపుంబ్రకృతి— ఈపుంబ్రకృతి స్త్రీప్రకృతివలెనే యున్నది. మూలము- యామాహుః సర్వభూతప్రకృతిరితి = దేనిని సర్వభూతకారణ మని శాస్త్రవేత్తలు చెప్పుదురో అని యర్థము. ఇట "ఆహుః" అనుక్రియకు వ్యాఖ్యాత లెంతో స్వారస్యమును గల్పించి చెప్పియున్నారు. వీరు దానిని విడిచి ఆస్వారస్యమును చెఱిచినారు.

11 ఎందునఁ బ్రాణులు ప్రాణవంతముల్ - ఇందుఁ గారణార్థద్యోతక మగు నెందున యనుదానిలో సందేహింపవలసియున్నది గాని తక్కినవి మూలస్థమే. మూ "యయా ప్రాణినః ప్రాణవంతః" దేనిచేతఁ బ్రాణులు ప్రాణవంతములో.

12 తదధిగతాష్టదృశ్యతనులందగు-ఇది యేదదఖిలపదమున కక్కఱయో చెల్లెలోగాని దానివలెనే పాఠకులను మైత్రిచేతం బలెం దన్ను విడిచి పైకి పోగిపో నిచ్చుట లేదు. 'తదధిగణాత్తోం' యనున ట్లున్నది. చూడుండు భాగవతము. మూ. ప్రత్యక్షాభిః + ఈశః అట్టిప్రత్యక్షము లైనయె నిమిదితనువులచేతం బ్రసన్నుండగునీశుండు మిమ్ము రక్షించుం గాత. అని చెప్పియుండంగా, తదధిగత = దానిచే లేక వానిచేం బొందంబడిన, అష్ట = యెనిమిది యైన, దృశ్య = చూడందగిన, తనులు = మూర్తులు అని తెలుంగునం బడినది, అధిగతశబ్దము నిరర్థకము. అపార్థకము. ఈతత్తు సమస్త మై నిరస్త మైనది.

13 దృశ్య—ఇది ప్రత్యక్షశబ్దమునకు వచ్చినసామాన్యపదము.

14 ప్రసన్నః- ప్రపన్నః అనిపాఠాంతరము.ఇదినాశన మై దానికిందగు నని వచ్చినది. "ప్రత్యక్షాభిః ప్రత్యక్షవిషయై రితియావత్ ప్రత్యక్షాభిః ప్రసన్న ఇత్యనేన అంగుళీయకదర్శనాదారభ్య శకుంతలాస్మరణం జాత మితిద్యోత్యతే." అకావ్యార్థసూచనము తెలుంగునం బోయినది. కావ్యార్థసూచనమే గాక పదనియమమును దెలుంగునం బోయిన దనియు ననేకకావ్యదోషము లిందుం గల వనియుం జెప్పవచ్చును. గ్రంథవిస్తరభయంబున నవి యెల్ల నిట విడువంబడినవి. ఈమొదటిపద్యము వారివారి పెక్కుపద్యములు చెంత నుంచుకొని చూచినపిమ్మట బ్రయత్నమున వ్రాయంబడిన దైనను మొదట వ్రాసిన మ.రా.రా.శ్రీ రాయబహద్దూర్ కందుకూరి వీరేశలింగముపంతులుగారు మొదలగువారిపద్యములు దీనికన్న శతరూపముల ననురూపముగా నున్న వని చెప్పవచ్చును. ఇది యిట్లుండ నీనడుమ నొకరిద్దఱు శాకుంతలనాటకవిమర్శన మని పేరు పెట్టి వ్రాయుచు నితరులశాకుంతలముల నందు ముఖ్యముగా వీరేశలింగముగారిశాకుంతలమును దూరుచు సుబ్బరాయండుగారిశాకుంతలము సర్వోత్కృష్టముగా నున్న దని మెచ్చుకొని వ్రాయించినారు. ఆవ్రాతలు కేవల మభిమానజనితములు గాని వేఱొండు కావు.

15 అలంకరించుకొనుట యయినపక్షమున నీ పిటు రమ్ము-అయినపక్షము రమ్ము కానిపక్షమున రావద్దు అని స్ఫురించుచున్నది. మూ—"ఆర్యే యది నేపథ్యవిధానమవసితం తర్హీతస్తావ దాగమ్యతాం" ఇందు యది యనుదానియర్థము దెలియక భ్రమపడి యిట్లు తెలిఁగించినారు. శ్లో. యావత్తావచ్చ సాకల్యేఽవధౌమానేఽవధారణే—యద్యవధారణేప్యర్థే" యని కోశములు. అలంకారము సాకల్యముగా నైనది గాన రమ్మనియే చెప్పవలెను. ఈ 'యది' కి వ్యాఖ్యానములో చాల వ్రాయంబడి యున్నది. చూడుండు 'అత్రాయం యదిశబ్దః ప్రసిద్ధార్థేసాన్వార్థవాచకః। అసందిగ్ధేసందిగ్ధప్రయోగః।అన్యథా చేన్నే

పథ్యవిధానమవసితం చేదాగచ్ఛ వచేన్నాగచ్ఛ ఇత్యర్థో లభ్యతే। తథాచ సతి సభ్యా పేక్షిత కప్రీతిపాలన మున్యేజకతయారసపోషణం నభవతీ తస్మాదసందిగ్ధార్థవాచిత్వమేవయదిశబ్దస్య చతురశ్రీం నేపథ్యవిధానం సర్వమవసితమేవేత్యర్థః॥ ఇట్లు సమర్థించియుండ వసురాయఁడుగారీసందిగ్ధార్థ మగుపక్షశబ్దమును బ్రయోగించి రసాభాసము చేసినారు.

4 వ పుట.

16 అవతారము,అవతరణము-వీనికి భాషాంతరీకరణ మని లఘుటీకలో వ్రాసినారు. పుట్టుట, దిగుట మొదలైనయర్థము లున్నవి. తెలుఁగున నవతార మన్నఁ గొంత సరిపడును గాని యేరిక యభినవావతారమునకు భాషాంతరీకరణము మృగ్యము.

17 మఱియు నో రసికులారా !ఇని భార్యను బోధించుటయా?సభ్యులను బోధించుటయా? సభ్యులీనడుమ రారు. భార్య నైన నిట్లుండదు. అచ్చుతప్పా?

18 "తనవినూతనప్రయత్నంబులశృంగారరసనిధానంబగుకాళిదాసప్రబంధమునుండి యద్భుతభావరత్నంబులం బయలుపఱిచి యియ్యాంధ్రకవి విబుధవణిగ్జనసన్మానభాజనంబుగాఁ గలఁడని తలంచెదను."

ఇది మూలస్థముకాదు. ఇత్యాదులిటఁ గ్రొత్తలు కుమ్మరించినారు. వాని మాట కేమి? ఇట రసనిధాన మనఁగా సముద్ర మర్థము వ్రాసి కాళిదాసప్రబంధము సముద్రము, భావము లనురత్నములు, విబుధు లనువణిగ్జనులు అని రూపకములవలన నపూర్వార్థమును గ్రహించినారు. వినూతనప్రయత్నములు— మణులపక్షమున వలలు మొదలగున వని యర్థము చెప్పవచ్చును. భావరత్నములను వెల్లడించు నాంధ్రకవి నేని తోడను బోల్పఁబడి యుండలేదు. మణుల నెత్తువాని నిరూపింప నక్కఱ లేదా? 5 వపుటలో "సరసులైనదాతలసంపదలు కవులపాలిఁటివే గదా?" అనిలఘుటీకలో వ్రాసినట్టియర్థ మీపదమునందు గర్భితమై యున్నదా? రత్నములు వణిగ్జను లని చెప్పుటకు కారణము లేకపోలేదు. పైసీసములో నాకారణమును గవియే చెప్పుకొనియె. అభిజ్ఞానశాకుంతలమును సుబ్బరాయఁడుగారు తెలిఁగించి రని కథను విని గుంటూరుపురవాసి తరుణవయోవణిగ్వరుఁడు దాచేపల్లి-రామబ్రహ్మగుప్తుఁడు వచ్చి రాజమహేంద్రవరమున కక్కవికి భావియశమును దెలుపునట్టిమున్నూరుసరికొ్రత్తరూప్యములు అచ్చునకిచ్చినాఁడఁట. యశమునకుఁ బోలం జెప్పినయాకొ్రత్తరూప్యములలో నేవో కొన్నిపాతరూప్యములు నల్లబడినవి యుండవచ్చునో లేక యాసంగతి సీసములో చెప్పుటచేత సీసమైన రూప్యములే యున్నవో కాక రామబ్రహ్మనుగారినిగూర్చి చెప్పినకందములో నేవేని చట్టుప్రాలు లోనగుదోషము లున్నవో చెప్పలేము గాని భావియశము సరిపడలేదు.

కవికి రూప్యము లిచ్చి గుంటూరునకు వెళ్ళినకొన్నిదినములలోనే లక్షాధికారి యగు రామబ్రహ్మముగారిద్రవ్య మంతయును బోయి దరిద్రుఁ డయినట్లును గొన్నిదినములకు నతఁడు మఱల రాజమహేంద్రవరము వచ్చి కవిగారియొద్ద 200పుస్తకములు మిత్రుల కీవలె నని చెప్పి పుచ్చుకొని వర్తకులకు రు 50—0—0 లకు నమ్ముకొని దాన దారిబత్తెము చేసికొనియె ననియు, ఈసంగతి తెలిసికొని కవిగా రయ్యో! రెండువందలరూప్యములపుస్తకములు వృథా పోయినవి.ఇట్లని యడిగిన నాయేఁబదియు మన మే యిచ్చి పుస్తకము లుంచుకొంటిమి కా మని విచారించినట్లును వినుట తటస్థించినది. ఆహా! లక్షాధికారి యెంతలో భిక్షాధికారి యయ్యెను! కారణ మేమియో యని చర్చింపఁ గా "క. తిట్టిన నది దీవెన యగు దీవించినచోఁ దిట్టగు" ననియప్పకవి చెప్పిన శ్లేది యెట్లు జరిగినదో చెప్పఁజాలము గాని రామబ్రహ్మముగారినిగూర్చి పొగడుచుఁ జెప్పినపద్యములో నేయదో దోషము లుండవచ్చు నని తోఁచెడిని.

## 5 వ పుట.

క. ఘనుఁ డగులక్ష్మీనరసున। కును మనుమఁడు ధనదసమునకున్ గృష్ణునకున్
దనయుఁడు రామబ్రహ్మము। వినయాన్వితదాత యనుచు వినుచుందుము గా.

పూర్వపద్యమున రామబ్రహ్మముగారివిషయము వచ్చినను అది వారినిగూర్చిస్తుతికిఁ జాలదు. రూప్యములు తీసికొన్న వెనుకఁ జెప్పినది యిదియే గుణదోషనిర్వచనము చేయఁ దగినది. ఇందు స్థూలదృష్టిమైఁ జూడఁగనే మూఁడవతావున అకారస్వరయుక్తడకారమును, ఆఱవచోట క్షకారాంతఃపాతి యైన కకారమును, పదునొకండవచోటఁ గకారమును దోషములుగాఁ గనుపడుచున్నవి; మఱియు నెట్టిమహాదోషము లున్నవో వానివానికిఫలము లేవియో విచారింతము. "పురాస్త్రిరసగిరియుదేశ్వకచటతపయశమాతృకానింద్యాః"

"క. మూఁడవతావున మొదలిటి। మూఁడుసరళవర్ణములును మూఁడవస్వరముల్
మూఁడవయూష్మాక్షరమును। గూడదు కదియింప నెట్టికూళకు నైనన్."

మూఁడవతావున అకారస్వర మూనరా దని మఱియొకనియమము కలదు. మూఁడవచోటి అకారమునకుఁ బ్రౌఢకవి మల్లన్న "క. గుడి యన్ననృపతి..." అని పద్యము చెప్పి బ్రహ్మదండిమండ్ల రాలఁ దిట్టెను. "క. హజగడ లివి మూఁడవచో నిజముగ" నిత్యాదులం బట్టియు, సిద్ధాంతకోద్ధారముంబట్టియు గ్రహకూటవర్ణకూట రాశినిర్ణయాదులంబట్టియు నిందుదోష మధికముగా నున్నట్టు తేటఁ గానుపించెడిని. మఱియీపద్యార్థభావములు:—

# కృతివిమర్శనము

ఆంధ్రవిక్రమోర్వశీయనాటకము — మ|రా|రా| వడ్డాది సుబ్బరాయవిరచితము విమర్శనార్థము మానవసేవాపత్రికాకార్యస్థానమున కనుపఁబడి తత్పత్రికాధిపతులచే నభిప్రాయము వ్రాయుటకు నా కొసంగఁబడినది. ఇది మొదట చెన్నపురిలో ముద్రింపఁబడినప్రతి ననుసరించి 12—8—02 లో బ్రహ్మశ్రీ గొల్లపూడి రామదాసు బి.ఏగారు 'కళావతి' లో విమర్శించి యున్నారు. వెండియు నిది పునర్ముద్రిత మయినది. దీనిద్వితీయముద్రణపీఠికలో "మొదటికూర్పుప్రతులు చెన్నపురియం దచ్చుపడినవి. అచ్చుచిత్తులు నేను జూచుటకు వీలు చిక్కనికతమున వానియందు బహువిధస్ఖాలిత్యములు దొడరినవి. వానిని బునర్ముద్రణమున నేను సవరింపఁ దలంపు గొని యుండఁగాఁ గీర్తిశేషు లైన గొల్లపూడి రామదాసు బి. యే గారు విమర్శరూపముగఁ గొన్నిచోట్ల శక్తికొలఁది నాయుద్యమమునకుఁ దోడు చూపిరి. అందులకుఁ గృతజ్ఞుఁడ నై వారియాత్మకు నిత్యసుఖమును గోరుచు నీద్వితీయముద్రణమున నాయాంధ్రీకరణమును వెండియు మూలముతోఁ బోల్చి యుచిత మైనసవరింతలఁ బద్యగద్యములందుఁ గొన్నిచోట్లఁ గావించితిని." అని వ్రాసిరి. దీనివలన మొదటికూర్పునందు రామదాసుగారిచేఁ జూపఁబడినతప్పు లన్నియు నచ్చుతప్పులే యనియు నవి తాము దిద్దుకొనుట కప్పు డవకాశము లేమిం బడినవే యనియును సూచింపఁబడుచున్నది. ఇం దేది యెంతవఱకు యాథార్థ్యమును బొందియున్నదో యని విచారింపఁగా "వెండియు మూలముతోఁ బోల్చి" అని చెప్పి యుండుటచేత నే యయ్యవి యచ్చుతప్పులు గా వని స్ఫురించుచున్నను వీరిసవరింత లెంతవఱకు రామదాసుగారివిమర్శనము ననుసరించినవో చూతమని దానిం జెంత నుంచుకొని యీద్వితీయముద్రణముం జదివితిని. నాకందుఁ దోచినవిషయము లిక్రిందఁ బొందుపఱచుచున్నాను.

"కాళిదాసమయూరాదికవులకైనఁ గలవు తప్పు" లని చెప్పుటంజేసి యెట్టి కవికినిం దప్పు లుండక మానవు. తనతప్పు తనకుఁ దెలియదు గావున దాని నొరులు చెప్పవలయును. గర్వించుకొనక తాను దిద్దుకొనవలయును గదా. ప్రస్తుతము మన భాషలో విమర్శనగ్రంథములు మిక్కిలితక్కువగా నున్నవి. రామదాసుగారివంటివారెవరో కొందఱు శ్రమచేసి ప్రస్తుతకవులగ్రంథము లొండు రెండు విమర్శించి ప్రకటించి యున్నారు. ఆవిమర్శనము లాయాకవులకే గాక లోకమునకును మిక్కిలియుపయోగకరము లగుచున్నవి గదా. ఇవి యిట్లుండఁ గవి యగువాఁడు విమర్శకునకుఁ గృతజ్ఞుఁడై యుండి తనకుఁ బరమోపకారి యని తలంచుచుఁ దనతప్పులం దిద్దుకొనుటకు మాఱుగా నాతనిం ద్వేషించి దూషించుటయే గాక తనతప్పులొప్పులే యని సిద్ధాంతీకరింప నెంచి పిచ్చివ్రాతలు వ్రాసి మఱికొన్నికొత్తతప్పులను జేయుచున్నాఁడు.

ప్రస్తుత మీవడ్డాది సుబ్బారాయఁడుగా రట్లు గాక తమవిక్రమోర్వశీయద్వితీయముద్రణమందు రామదాసుగారు చెప్పినవి యచ్చుతప్పులే యని చెప్పినను సాధ్యమయినంతవఱకు విమర్శనములోఁ జెప్పినతప్పు లన్నియుం గాకున్న మానె కొన్నియైనం దిద్దుకొని రనుటకు మిగుల సంతసించుచున్నాను. విమర్శనానుసారముగా వచనములలోని వాక్యములు, పద్యములలోనిపాదములు, గ్రామ్యపదప్రయోగములు, వ్యాకరణదోషములు, మొదలగుతప్పులు వేనవేలు దిద్దినారు. సాధ్యము కానివి మానినారు. కొన్ని పద్యములు తీసివేసి క్రొత్త పద్యములు వ్రాసినారు. ముఖ్యముగా మొదటిపద్యమునందుఁ జూపించిన యిరుమక్కయాతని గాని ప్రాసమైన సిద్ధాకారమును గాని సంస్కరింప లేదు. ఇత్యాదులఁ బ్రత్యక్షము లైనతప్పుల నేమికారణముచేతనో దిద్ద లేదు. సాధ్యము కా లే దేమో కానీ తృతీయాదిముద్రణములం దైన దిద్దుకొందు రేమో చూచెదము గాక. మఱియు నీసవరింతలలో "ఈరథవేగచేత మనకంటె ముందు బయలుదేఱిన యనూరు నైనను" అనువాక్యములోని యనూరుపదమును దీసివేయక దానిసరసను బ్రాకెట్టులో (వైనతేయునైనను) అని వ్రాసినారు. ఈయనూరుపదమునుగూర్చి మిక్కిలి చర్చ జరిగినది గాన నిట్లు చేసినారు. ఈచేయుట తనతప్పు సవరించుకొనఁ బోయి మఱికొన్నితప్పులను జేయుటయే సుఁడీ. ఎది యెట్లున్నను సుబ్బారాయఁడుగారి యీద్వితీయముద్రణమునందలి సంస్కారములవలన విమర్శగ్రంథములవలన లోకమునకు మహోపలాభము కలదు గదా యని సంతసించుచు వసురాయఁడుగారు తీసివేసినపద్యములకు బదులుగా వ్రాసినపద్యములు కొన్ని వ్రాయుచున్నాను.

చ. అరదముముందు మబ్బులిసుమట్టులు వెన్కకుఁ బోవుఁ జూడ్కి మై।
యరములసందు వేరరము లౌపడుఁ జక్రపరిభ్రమంబునన్।
హరులశిరోగ్రచామరము లాడవు చిత్తరువట్ల పక్కనై।
పొరగక మధ్య నిల్చుఁ [illegible]చుండిన కేతుపటంబు గాలిచేన్.

ఇది తీసివేసి దీనికి బదులుగా

చ. పొడి యయి తేరుముందు ఘనముల్ చను ధూళిగ ; నాకుసంకులం।
దడరు నరభ్రమంబున నరాంతరనై ఖరి ; యశ్వమౌళిపై।
నిడుపగునట్టిచామరము నిశ్చలతం గనుఁ జిత్రగాకృతిన్ ;।
నడుమును వ్రేలు కేతువసనంబు, కొనన్ నిలుచున్ మరుత్వరన్.

అనియు 13 పుటలోని

చ. పుడమిని గల్గుమానవులభూరితమంబు హరింప మీరు పా।
ల్పడితిరి గాని నీది యలభానుని దెంచ సమాధికారమే।
నడిమినుజక్కి నిల్చెను క్షణంబు దినేశుఁడు దేవ నీవు ని।
య్యెడ నిజచిత్తవృత్తి విహరింపుము షష్ఠమహోరదేవరా.

ఇది తీసి దీనికి బదులుగా

శా. ఆలోకాంతనిరస్తభూజనతమోవ్యాపారముల్ గాన, దే।
వా ! లోకాప్తుమహాధికారముఁ ద్వదీయంబున్ సమోదోద్యోగతన్।
గ్రాలున్ ; గాముల కేఁడు నిల్చు క్షణ మాకాశంబుమధ్యంబునన్।
బోలన్ వాసరషష్ఠభాగమున నీవుం గాంతు విశ్రమమున్.

అనియు 17 వ పుటలో

ఆ. వె. తరుణిరూపుఁ జూచి తడఁబడు నాచూపు వీడఁగఁ బూచినట్టివిటపములను
[illegible] కులుకుచున్నయుద్యానలతలపై నిలువ దేమిబుద్ధి చెలిమికాడ.

దీనికిఁ బాఠాంతరముగా

ఆ. వె. ఉవిదరూపుఁ జూచి యవినయంబైన నా చూపు కలితబహుకుసుమలునవవి
టపలు నగుచుఁ దోచు నుపవనలతలపై నిలున దేమిబుద్ధి? చెలిమికాడ.

అనియు 30వపుటలో

ఉ. ఎల్లరు బాల్యమం దనుభవించి సుఖంబుకుఁ బిఁదఁ బుత్త్రులం
దిల్లిడి విశ్రమింతు రిఁక నేమొ శరీరము ప్రత్యహంబు శో
షిల్లఁగ జేయ సేవ యనుజీర్ణత నెప్పుడు నిట్ల యుంటి మో
చెల్ల! మహాభరంబు గద స్త్రీజనమం నధికార మొసకెఁ.

దీనికిఁ బాఠాంతరముగా

చ. కడఁగుదు రర్థముల్ పడయఁ గల్యాణధనున్నన గేస్తు లందఱుక్;
గొడుకుల అనంతరంబు గయికో గృహభారము, విశ్రమింతుర్రి మా
కడిగెడి దేమి? మే నపహరవంబు హరించెడి సేవరూపునన్
జెడుచెఱ మూఁడెఁ; గష్ట మిది స్త్రీజనమం దధికార మక్కటా.

ఈకొత్తగా వ్రాసిన పద్యములలోపలను గొన్నితప్పులున్నవి. అవి అవసరము నుబట్టి ముందు విమర్శించి వ్రాయఁగలను.

శ్రీ॥ కృ॥

ఆంధ్రసాహిత్యపరిషత్తునకు వడ్డాది సుబ్బారాయఁడుగారు
వ్రాసి పంపినయభిప్రాయము.

బ్రహ్మశ్రీ వేదము వేంకటరాయశాస్త్రులవారికి.

మహాశయా !

పత్రికలో నాంధ్రభాషావాఙ్మయపద్ధతులయందుఁ గొందఱకుఁ గలుగుభిన్నాభిప్రాయములనుబట్టి సంభవించినవాదప్రతివాదముల విమర్శించి నిగ్గు దేల్చి, భాషాసంరక్షణము గావించుటకై యేర్పడినయాంధ్రసాహిత్యపరిషత్తువారిపక్షమునఁ దాము సాదరముగాఁ బంచినయనుబంధసహిత మగునాహ్వానపత్రిక చదువుకొని, పరిషన్మహాజనుల మాతృభాషాభిమానమును ఘనతను బహుధా కొనియాడుచు, శరీరస్థితి ప్రస్తుతము ప్రవాసక్షమముగాకుండుటంజేసి, యేతదభ్యర్హణీయదుర్లభసభాప్రసంగవినోదముల సాహసాతుఁడ నయ్యు సమక్షమునఁ జూడఁ జాల నయితిని గదా యనుచింతతో, నిప్పటికి ననుబంధమూచితభాషావిషయముల నాయభిప్రాయము కొండొకవిపులముగ నీక్రింద విశదపఱచుచు, సభకు ముఖ్యముగ రావలసిననావిధిని నెఱవేర్పలేకపోయినలోపమును మన్నింపఁ బరిషత్తును వినయముతో వేఁడుకొనుచున్నాను.

ఇప్పుడు పరిషన్మహాజనులు చర్చించి సిద్ధాంతీకరింపవలసినవి గ్రామ్యపదప్రయోగాదు లగునభాషావిషయము లయిదును, శృంగారవర్ణనవిషయ మొకటియు, వెరసి యాఱువిషయము లయినట్లును, వానినిగూర్చి భాషాభిమానులు దమతమయభిప్రాయములు వ్యాసరూపమునఁ దెలుపఁ గోరఁబడుచున్నట్లును, పత్రికవలనఁ దెలియవచ్చుచున్నది. వాదప్రతివాదములు సలుపునిరుపక్షములవారిలో మొదటివారు గ్రాంథికభాషకుఁ గొత్తరూపము గలిగింప వలయు ననుచున్నారు. రెండవవారు ప్రాఁతరూపమే యుండ వలయు ననుచున్నారు. నాదృష్టికిఁ బ్రాఁతరూపమే మనోహరముగా గోచరించుచున్నది. అట్లు గోచరించుటకుఁ జిరపరిచయము గూడ నొకకారణము గావచ్చును. ఈరెండవవారియభిప్రాయమును స్థిరపఱచుటకు ననుభవజ్ఞు లయినపండితులు చెప్పఁదగిన యుక్తులయందుఁ బ్రధానము లయిన వన్నియుఁ బ్రతివిషయమునకు నీవఱకే యాపత్రికయందుఁ గానవచ్చుచున్నవి. అయినను మహాజనులమొదల నుపేక్షించుట యపచారమని, వాని ననుసరించుచు నాకుఁ దోఁచినయభిప్రాయము మీక్రింద వ్రాయుచున్నాను.

1 గ్రామ్యపదప్రయోగము:—ఆంధ్రభాషయందు గ్రామ్యపదములు ప్రాయికముగా లోకులసంభాషణమునందు వాడఁబడునవి గావున, నవి యనాదినుండియు నున్నవి గాని నడుమ వచ్చినవి గావు. భాషయందుఁ బుట్టినవ్యాకరణము లన్నిటియందును దత్సమాదులతోఁ గూడ గ్రామ్యమును నొకభాషాభేదముగా గ్రహింపఁబడుచుండుటయే దానికి నిదర్శనము. పత్రములు మొదలుగా వ్యవహారమున కుపయోగించువాని వ్రాఁతలయందు దానికిఁ బ్రయోజనము. రసవంతములు గా నుండవలసినసత్కావ్యములయం దాదినుండియుఁ బండితులు గ్రామ్యములకుఁ జోటిచ్చుట లేదు. అందులకుఁ గారణము వానియపరిశుద్ధియే. వానికి సంస్కారము లేదు. నియమము లేదు.

ఒకరియభిప్రాయము మఱియొకరికిఁ దెలుపుటే భాషోద్దేశము గాదు. అది కూడ దానియుద్దేశములలో నొకటి. అయినను నట్టియభిప్రాయములు పండితపామరులవి యేకరీతి నుండవు. అందుచేతఁ బామరులయభిప్రాయములను దెలుపుడు సేయుటకు గ్రామ్యము పనికివచ్చినను గ్రంథరూపమున బయలువెడలెడుపండితాభిప్రాయప్రకటనమునకు నియమవంత మయినభాషయే కావలయును. అట్టియభిప్రాయములను దెలిసికొని యానందింపవలసినవారు పండితులే కావున, వారి కవి దుర్గ్రాహ్యములును గావు. మహాశయుల యభిప్రాయములను గ్రామ్యభాషలోఁ దెలుపుట విరసము. విరసత నొప్పుకొని తెలిపినను వానిని యథాజాతులు దెలిసికొనుట దుర్లభము.

గ్రామ్యమును గ్రంథములలో నుపయోగింపవలయు ననువారివ్రాఁతలలోఁ దఱచుగానవచ్చుగ్రామ్యపదములు “రాశాడు, కోశాడు, కొడతాడు, పెడతాడు,” మొదలైనక్రియాపదములును, మువర్ణకస్థానమున నిండుసున్న నుపయోగించు “భారతం, భాగవతం” మొదలయినప్రథమాంతరూపములును, “వాళ్ళు, వీళ్ళు, వాటి, వీటి” మొదలయినసర్వనామములు నిట్టివి గా నున్నవి. నీ వనుటకు నువ్వనియు, రెం డనుటకు రొం డనియు నుత్తమజాతివారలే వ్యవహరించుచున్నారు. అట్టివి గూడ వారికిఁ బ్రయోక్తవ్యములే కావచ్చును. ఇట్టిపరిమితగ్రామ్యపదముల నుపయోగింపకపోవుటచేత భాష దుర్బోధమును నిష్ప్రయోజనము నగు ననియు, నుపయోగించుటచేత సుబోధమును లోకోపకారకము నగు ననియు, నే నూహింపఁ జాలను. ‘రాశా’ డన్నమాట గ్రహింపఁగలవాఁడు వ్రాసినాఁ డన్నమాటను గూడఁ జక్కఁగఁ దెలిసికొనఁ గలుగుచున్నాఁడు. “వాని, వీని” యనుమాటలు సందిగ్ధార్థము లనియు, గ్రామ్యము లయినను “వాటి, వీటి”

యనుమాటలు స్పష్టార్థముల నియు నందు రేమో; ఆపక్షమున "రాశాడు" మొదలగు గ్రామ్యపదములు మాత్రము పెక్కులు సందిగ్ధార్థములు గావా? "రాశా" డనఁగా లిఖించినాఁ డని యర్థమా? చమిరినాఁ డనియర్థమా? ఏకపదము విన్నప్పు డట్టిసందేహము గలిగినను, వాక్యములో సందర్భమునుబట్టి, యర్థనిశ్చయము చేయవచ్చు నని యందు రేని, "వాని, వీని" యనుమాటలకుఁ గూడ నాయుక్తియే చెప్పవచ్చును. కాఁబట్టి గ్రామ్యపదప్రయోగమువలన భాష కేయుపకారమును గలుగనేరదు. పయిగా నియమము లేక వ్యవహరింపఁబడునవి గనుక, సద్గ్రంథములయందుఁ దమకుఁ జొర నవకాశము దొరకినచో, దేశభేదమునుబట్టియు, జాతిభేదమునుబట్టియు, నానావిధవికారరూపములను బొందుచు గ్రామ్యపదములు పోల్చుకొనుటకు శక్యముకాని వయి, భాషాప్రపంచమునకు నపకారకములే కాఁగలవు.

భాషానిబంధనములకు లోఁబడి యాంధ్రమునందు సరసముగా గ్రంథములు వ్రాయుటయు, నట్టిసద్గ్రంథములభావాదులను గ్రహింపఁ గలుగుటయు నెల్లవారికి సులభము కానిమాట నిజమే కాని, య ట్లని కట్టుపాట్లు తెంచివేసి, భాషను గట్టు తెగిన యేటికి సాటిసేయుట న్యాయ మగునా? ఆంధ్రమున సంస్కృతము విశేషముగాఁ గలసి యుండుటచేత నయ్యుభయశబ్దములవిభాగమును, బ్రయోగములయందు వానిం గలుపవలసినపథమును, దత్తచ్ఛబ్దముల రూపసౌష్ఠవమును, నీ మొదలగు ననేకవిషయములు దెలిసి యుండుట తద్భాషాప్రవీణుల మనిపించుకొనఁ గోరువారికి నావశ్యకములు. కాఁబట్టి నన్నయతిక్కనాదిమహాకవులభారతాద్యుత్తమగ్రంథము లనెడుదివ్యక్షేత్రముల భక్తితో సేవించుచుఁ, దద్వాఙ్మయప్రపంచ మంతయుఁ బలుమాఱు దిరిగి వచ్చి భాషాభిమానులు సాధుశబ్దసిద్ధిఁ బడయవలయు. అంతటిపరిశ్రమమునకుం బ్రాలుమాలువారికి గ్రామ్యపదములే గాని యొండుపదములు సుబోధములు కానేరవు. అట్టివారినిమిత్తము గ్రామ్యపదములు ప్రయోగించి భాషావిప్లవము సేయుటకంటె, శక్తికిఁ దగినట్లుగ సద్గ్రంథములు పఠించుచుఁ గాలక్రమమునఁ జక్కగ మాతృభాషాజ్ఞానము సంపాదించుకొనునట్లు వారినే ప్రోత్సాహపఱుచుట మేలు.

పూర్వమహాకవిప్రయోగములు కొన్ని నియమములను మీఱి యున్న వనియు, నయినను నవి గ్రాహ్యము లనియు, భాషాకోవిదులు వాక్రుచ్చియున్నారు. ఆంధ్రవాఙ్మయప్రపంచమునకు మహోపకారు లయి భాషావిషయమున మనలను గన్ను దెఱపిన మహానుభావులయెడల నట్టిగౌరవము చూపుట మనకృతజ్ఞతను బ్రకటించుకొనుట గాని వేఱు కాదు. అయినను నేయేకవులలక్షణవిరుద్ధపదములు మనకు గ్రాహ్యములో, యీ సందర్భమునఁ బరిషన్మహాజనులు నిర్ణయించుట యావశ్యకము. ఇందువలన నాధునికకవులకుఁ గొన్నినిర్బంధములు దొలఁగవచ్చు నని యెంచుచున్నాను.

2. అర్ధానుస్వారము:—ఆంధ్రభాషయం దుచ్చారణమునకు రానట్టియు నిరర్థకము లయినట్టియు వర్ణము లున్న వని నాకుఁ దోఁపదు. ఆదియందు భాషకు వర్ణముల నేర్పఱిచినవారు దానిధ్వనులను జాగరూకతతోఁ బరిశీలించియే వానికిఁ దగినగురుతులఁ గల్పించినట్లు మన మూహింపవలయును. అనుబంధమున వ్రాసినట్లు ఖండబిందు వను నాసికోచ్చారణము సూచించుచున్నది. "తోఁక, పోఁక, మేఁక, లోనుగాఁ గల తెలుఁగు శబ్దములను, సంస్కృతములోని "లోక, కోక, భేక" శబ్దములవలెఁ గాక, యర్ధానునాసికోచ్చారణసహితముగా దేశజనులు పలుకుదురు. భాషాజనులయుచ్చారణమే వర్ణోత్పత్తికిఁ గారణము గావున, నప్పలుకుబడి కనుగుణముగాఁ బూర్వు లర్ధానుస్వారమును గల్పించినారు. ప్రాసస్థానమున సాధారణముగా నేకవిధోచ్చారణమే వినఁబడును గావునఁ, బ్రథమపాదద్వితీయవర్ణము ఖండబిందుపూర్వక మయినయెడలఁ దక్కినపాదములందుఁ గూడఁ బ్రాధకవు లట్టి ప్రాసము గూర్చుచున్నారు. చూడుఁడు, నన్నయభట్టారకునిపద్యము

"ఉ. వాఁడిమయూఖముల్ గలుగువాఁ డపరాంబుధిఁ గ్రుంకె, ధేనువుల్
నేఁడిట వచ్చె నేకతమ, నిష్ఠ మెయిన్ భవదగ్నిహోత్రముల్
పోఁడిమి వేల్వఁగాఁ బడియెఁ, బ్రొద్దును బోయెఁ, గచుం డదేమొకో
రాఁడు, వనంబులోన మృగరాక్షసపన్నగబాధఁ జెందెనో."

ఇట్టినియమమును తప్పినప్రాసములు గూడ లేక పోలేదు గాని, యవి "దధ, శస, షణా"దిప్రాసములవంటివి గాఁ దలంపవలయు. అర్ధానుస్వారమున కుచ్చారణభేదము గల దనుటకే పయియుదాహరణము చూపఁబడినది. కాఁబట్టి తక్కినచర్చ యిట ననవసరము.

పైపద్యములోని "నేఁడు" శబ్దమువంటిది తెలుఁగున నాఁడుశబ్దము వేఱొక్కటి గలదు. అది "యే" యనుసర్వనామశబ్దముతో సమసించునప్పుడు వికల్పముగా నకారమునకు ద్విత్వమే కాక, తద్దీర్ఘమునకు హ్రస్వము గూడఁ గలిగి, యెవ్వఁ డనుశబ్దమువలె "యెన్నఁ" డని మాఱి, మొదట దీర్ఘముమీఁదిదయినయరసున్న యీమార్పువలన హ్రస్వముమీఁది దయినందున, నెవ్వఁ డనునది యెవ్వం డని యయినట్లే, యెన్నఁ డనునది యెన్నం డని పూర్ణబిందుసహితరూపమును బొందుచున్నది. నాఁడుశబ్దములో నాదినున్న నాసికోచ్చారణసూచక మగు నరసున్నయే లేనియెడల నీవిధమునఁ బూర్ణానుస్వారము గలుగనేరదు.

మఱియు సానునాసికోచ్చారణము లయిన "యేఁడు, గూఁడు, మొదలగుశబ్దంబులకును, నట్టియుచ్చారణము లేని "యేడు, కూడు" మొదలగుశబ్దంబులకును, బహువచనమున వరుసగా "నేండ్లు, గూండ్లు; ఏళ్ళు, కూళ్ళు" నని రూపభేదములు గనంబడుచున్నవి. వీనిలో నేకవచనమున నర్ధానుస్వారము గలవానికి బహువచనమునఁ బూర్ణానుస్వారము గలుగుటయు, నం ధది లేనివానికి బహువచనమున బిందువు లేకపోవుటయుఁ జూడ నరసున్న యుచ్చారణము లేనినిరర్థకవర్ణ మని యెట్లు నమ్మనగును?

భాష సంభాషణమాత్రప్రయోజన మనువా రుందురేని వారల కిట్టిమాత్రలంతే యుపయోగకరములుగాఁ గానరావు గాని, యనల్పశిల్పకళానైపుణ్యమున నేనుఁగు నోము చెక్కవేయమునుగాఁ జూడఁ దనఁబులు ప్రబంధకవిత్రకారులైనయెడఁ దనకబ్బమున బహువిధచమత్కారములు దోఁపింపఁ బ్రయత్నించెదరు [illegible] సాధ్యాన్విశేషములుగాఁ జూపట్టకుండునా? దశరథుఁడు మునిశ్రేష్ఠు నేసియుఁ, బాండురాజు మునిదంపతుల నేసియుఁ, దమప్రమాదమునకుఁ బశ్చాత్తాపము నొందిరి. అనేక కావ్యముల నర్థద్వయయోజనము చేయఁబూనుకొన్న రాఘవపాండవీయకర్త పింగళి సూరన [illegible]ప్పు డెత్తివేయఁజూచుచున్న యర్ధబిందు వెంతయుపకారక మయినదో చూడుఁడు.

"కం. ఏనుం గని కర మరయక
వ్రానితిఁ గా కిట్టియెడలఁ బోనఁగునె యీయన్
గానమె కాలనియమగతి
తో ఘాతేట్ట మునియుగము ద్రుంగించెఁ దురన్."

ఈపద్యమున రాఘవార్థమునందు, హ్రస్వముమీఁద ఖండబిందువు గలయేనుఁగనుపదమును లక్షణమునుబట్టి యేమ్ము గని మార్చుకొన నవకాశము గలుగుటవలనఁ, బాండవార్థమునందు దానినే "యేనుం గని కర మరయక" యని కరుణరసానుగుణ మయినయర్థము వచ్చునట్లు చమత్కారజనకముగాఁ గవి శబ్దశ్లేషము చేయఁ గలిగినాఁడు.

అర్ధబిందువువలనఁ గొన్నిచోట్ల శబ్దోత్పత్తి దెలియవచ్చుట మొదలగుప్రయోజనములు సాధారణముగాఁ గానవచ్చుచున్నవి. అవి గాక యిప్పటికి నాకు స్ఫురించినవిశేషములు మఱికొన్ని నేను వ్రాసియున్నాఁడను. అరసున్నను భాషనుండి బహిష్కరింపవలయు ననువారు దానిసంతతితోఁ గూడ, ననఁగా దానఁ బుట్టినరూపభేదములతోఁ గూడ దానిని బహిష్కరింపవలయునందురా? దానికి మాత్రమే బహిష్కారము విధింపవలయు నం

ఘురా? రూపభేదములతోఁ గూడ దానిని ద్రోసివేసినపక్షమున భాషకు మహానర్థము సంభవించును. దానిని మాత్రమే తటిమివేసినయెడలఁ దజ్జన్యరూపభేదములను గ్రహించుట కాధార మేమి? ఇట్టిబాధ లనేకములు కనఁబడుచున్నవి గనుకను, సాధారణవ్యవహారమున కది యెంతమాత్రము నడ్డు వచ్చుట లేదు గనుకను, బహుపరిశీలనముతో భాషకుఁ బెద్ద లనుగ్రహించి యిచ్చినయర్థానిజోలికిఁ బోక "స్వదత్తాద్ద్విగుణం పుణ్యం పరదత్తానుపాలన" మ్మనుసూక్తిని స్మరించుచుఁ, బూర్వమునుండి ధరించెడుభూష నెడలించిన యోషాపదంబులవలె భాషాపదంబు లెఱిఁగినవారికిఁ జిన్నవోయి కానఁబడకుండునట్లు ల్లర్థానుస్వారమును నిలఁబెట్టుటే యుక్త మని విన్నవించుచున్నాను.

3. శకటరేఫము:—"లఘ్వలఘు రేఫముల కుచ్చారణమందు భేదము లేదు గనుకను, ఇట్టిపదములం దలఘు రేఫ ముండవలయు నని విధి లేనందునను, పూర్వులు కొంద ఱుభయరేఫమైత్రి యంగీకరించియుండుటను నిఁక నాయక్షరద్వయంబున భేదము పాటింపవలసినయక్కఱ లేదని కొంద ఱనుచున్నారు." అని యనుబంధమున నున్నది. రద్వయభేదనిరాసమునకు బయిమూఁడుఁ గూడఁ దగినహేతువులు గావు.

## ఉచ్చారణమునందు భేదము లేదనుటనుగూర్చి—

భాషకు వర్ణము లేర్పఱిచినవారిని మనము వివేకు లందుమా గాని యవివేకు లనము గదా! వివేకు లయినవా రేకోచ్చారణమునకు రెండువర్ణము లేల కల్పింతురు? మఱియుఁ బరస్పరసాంకర్యము గలుగకుండునట్లు మహాకావ్యములందు జాతిదిమ్మలవలె యతిప్రాసస్థానముల వాని నేల పాదుకొల్పుదురు? సంస్కృతభాషానుసరణముగాఁ దెలుఁగునకు లక్షణము చేయుటచేతను, తద్భాషలోని రేఫోచ్చారణముకంటె భిన్న మయిన రేఫోచ్చారణము గొన్ని తెలుఁగుమాటలలో వినఁబడుటచేతను, మఱికొన్ని కారణములచేతను, దీర్ఘాలోచనము చేసియే పోలిక లేనిరూపములతోఁ బూర్వులు రేఫద్వయమును గల్పించినారు. అయినను గాలక్రమమున జనులకు నన్యభాషాపరిచయ మెక్కువయయి స్వభాషాపరిజ్ఞానము దఱిఁగిపోవుటచేత ననేకభాషావిషయములతోడిపాటుగ నీనాఁటికి రేఫద్వయోచ్చారణభేదము నశించినదే యనవచ్చును. ఉచ్చారణము నశించినను రూపము గనఁబడుచున్నది గనుకఁ, బోయినదానినిబట్టి యున్నదానిని గూడఁ బాడుఁ జేయుటకంటె నున్నదానినిబట్టి పోయినదాని నుద్ధరించుట భాషోపకారక మని తలంచెదను.

ఇట్టిపదములయం దలఘురేఫ ముండవలయు ననువిధి లేదనుటఁగూర్చి—

ప్రతిభాషయందును విధికి లోఁబడనివిషయములు సామాన్యముగాఁ గొన్ని గనఁబడుచునే యుండును. వానిని భాషాభిమానులు శ్రమపడి నేర్చుకొందురు గాని, పరిత్యజింపరు. అట్టివానియందు దృఢమయిన తెలివి సంపాదించుకొనుటకుఁ జేయుప్రయత్నమే భాషావాఙ్మయప్రపంచ మంత తిరిగి చూచుటకును, దాన నెక్కువయనుభవజ్ఞానము గడించుకొనుటకును గారణ మగును. మఱియు నిది కేవలము విధి లేనివిషయము కూడఁ గాదు. సంస్కృతభాషయందు లింగభేదము దెలిసికొనుటకయి నామలింగానుశాసనాదినిఘంటులు పుట్టినట్లు తెలుఁగున లఘ్వలఘురేఫజ్ఞానవిషయమున ననేకలక్షణగ్రంథములు పుట్టియున్నవి. వానిని దఱుచు విమర్శించిన నాభేదము దెలిసికొనవచ్చును.

పూర్వులు కొంద ఱుభయరేఫమైత్రి యంగీకరించి యుండిరనుటఁ గూర్చి—

అట్టు లంగీకరించినమాట సత్యమే కాని, మైత్రి నంగీకరించినా రనుకారణమున వానిభేదమే పాటింప నక్కఱ లే దనుట యేమిన్యాయము? మైత్రి నంగీకరించినవర్ణము లింకను ననేకములు లేవా? ఆవర్ణముల భేదము కూడఁ బాటింప నక్కఱ లే దని చెప్పవచ్చునా? రేఫద్వయభేదమును బాటించుటవలనఁ గలుగునష్ట మేమి? కవిత్వమున నాభేదమును దెలిసికోలేనివారికి సదుపాయముగాఁ గొందఱు దన్మైత్రి నంగీకరించియే యున్నారు గదా? కళేబర ముండిన మరల బ్రతికినాఁ డని కచునిఁ గాల్చి భస్మము చేసినా రఁట. ఏనాఁడో వాగనుశాసనుఁడు సృజియించి యాయువు పోయఁగా బ్రదికి, రానురా నీనాఁటికి ధ్వని తగ్గి, నియమము చెడి, యక్షరము గనుక నెట్లెటో రూపుతో నిలఁబడి యున్న యీయలఘురేఫమును, రూపుమాపఁ దలఁచుట, యాపూర్వగాథను స్ఫురియింపఁ జేయుచున్నది.

మహాజనులారా! పయిమూఁడుకారణములవలన నిప్పుడు మనము "రఱల" భేదము పాటింప నక్కఱ లే దని సిద్ధాంతము చేసిన, మఱియొకప్పు డాహేతువులతోనే "ఋౠ"ల భేదము పాటింపనక్కఱ లే దని మఱియొక్కవాదము రావచ్చును. స్థూలదృష్టిని జూచువారికి "ఋౠలు" గూడ "రఱ"లవంటివే. "ఢధ"లు మాత్ర మీతరగతిలోనికి రావా? అప్పటికి నింకను మఱికొన్ని వివాదములు పుట్టవచ్చును. ఇప్పుడు పాశ్చాత్యు లనేకులు మనభాషను నేర్చుకొనుచున్నారు. తట, దడ, నణ, యనువర్గములయం దుచ్చారణభేదమును వారు

నూలభేదముగా గ్రహింపలే కున్నారు. వానిని సరిగాఁ బలుకలే కున్నారు. వారిదృష్టికి నివి కూడ మన "రఱ" లవంటివే కావచ్చును. కాఁబట్టి రద్వయభేదము పాటింపవలయు ననియు, నట్లు పాటించినందులకు నిదర్శనము, శక్తిగలఁడి యతిప్రాసములలో వానిఁ దప్పకుండఁ బ్రయోగించవలె ననియు నాయభిప్రాయము. తప్పిపోదు మనుజాకుతో నిజము మరుఁగుపడ దనుట మంచిది కాదు. ఎట్టిసత్ప్రవర్తనము గలవాఁ డయినను దేవునిసన్నిధిని బాపి నని చెప్పుకొనునట్లు లెట్టిపండితుఁ డయినను భాషాసన్నిధిని దోషి నని యొప్పుకొనక తప్పదు. అంతమాత్రమునఁ బండితుఁ డెంతమాత్రము నపండితుఁ డగు కాఁడు.

శకటరేఫము మన్నదానిని వర్ణమాలనుండి తగ్గింపఁ గూడ దని దానిపక్షమున వాదించుటకు నా కనేకము లయినయుక్తులు స్ఫురించుచున్నవి గాని, యీవఱకే గ్రంథవిస్తర మయిన దనుభీతితో నీకడపటివిషయమును మాత్రము వ్రాసి విరమించుచున్నాను.

1878వ సంవత్సరమున నొకనాఁటిసాయంకాలమున మారాజమహేంద్రవరపౌరసభామంటపమున మ॥ రా॥ రా॥ రావుబహద్దూరు కందుకూరి వీరేశలింగముపంతులుగారి యాధిపత్యమున జరిగించినయాంధ్రవిద్యార్థిసమాజప్రథమవార్షికోత్సవము నప్పు డాంధ్రభాషాభివృద్ధివిషయమున నేను గావించినప్రసంగము ప్రస్తావముగా, నగ్రాసనాధిపులు తమయుపన్యాసములో రేఫఱకారభేద మనావశ్యక మని చెప్పుచు, నందుల కుపబలముగా "నీరు" లఘురేఫ మయినప్పుడు జల మనియు, నలఘురేఫ మయినప్పుడు భస్మ మనియుఁ బూర్వులు చెప్పుచున్నను, లఘురేఫ మయినదానికే యీరెండర్థములు నున్న వనుకొని సైంధవాదిశబ్దములకుఁ బోలె సందర్భానుసారముగా నర్థగ్రహణము కావింపవచ్చు నను నభిప్రాయము తెలిపి యున్నారు. అయినను నింతమాత్రపువివరణచేత నీవిషయము నిర్వివాద మగునది గా నాకుఁ దోఁప లేదు. ఈ "నీరు, నీఱు" శబ్దములవంటి వింకను ననేకశబ్దము లున్నవి గాని, యన్నిటిని విడిచి ప్రస్తావమునకు వచ్చినయీరెండు శబ్దములనే విమర్శించుచున్నాను. శబ్దరత్నాకరనిఘంటువునందుఁ జూచితి రేని లఘురేఫ మయి జలార్థక మయిననీరుశబ్దము వైకృత మనియు, గురురేఫ మయి భస్మార్థక మయిన నీఱుశబ్దము "నిఱు" నకు రూపాంతర మయినదేశ్యశబ్ద మనియుఁ గానవచ్చెడును.

నీర మను సాంస్కృతికశబ్దమునుండి పుట్టిననీరుశబ్దంబును, నిగు అను దేశ్యపుమాటకు మాఱురూప మయిననీఱుశబ్దంబును, నొక్కటిగా మనము భావింప వచ్చునా? ఈరెండు శబ్దములకు వ్యాకరణకార్యములయందుఁ గూడ నధిక భేదము గలిగి యున్నది. లఘురేఫ మయిననీరుశబ్దమునకుఁ బ్రథమాబహువచనమున "నీరులు, నీళులు, నీళ్లు" ల్లనియు, ద్వితీయాద్యేకవచనంబుల "నీటిని, నీటిచేత, నీటికొఱకు, నీటివలన, నీటికి, నీటియం" దనియుఁ, దృతీయాసప్తమ్యర్థక మయినయత్వము వచ్చునప్పుడు "నీట" యనియు రూపం బు లేర్పడుచున్నవి. గురురేఫ మయిననీఱుశబ్దమున కిట్లు రూపసిద్ధి కానేరదు గదా! కాఁబట్టి వర్ణభేదంబును, నర్థభేదంబును, నుచ్చారణభేదంబును, వ్యుత్పత్తిభేదంబును, వ్యాకరణకార్యభేదంబునుగలిగి యున్న "నీరు, నీఱు" శబ్దంబులు రెండును నర్థద్వయము గలయేకశబ్ద మని యాలోచించుటకు భాషాతత్త్వమును విమర్శించువారు సమ్మతింతురా?

ఆంధ్రలిపియం దార్యులు సవిమర్శముగా సప్రయోజనముగా శకటరేఫమును గల్పించి యుండిరి. తత్సమతద్భవములందు బండిఱా లే దని ఘోషించుచుండిరి. ఇట్టి స్థితిలో, దేశ్య మయి గురురేఫ మంతమున "నిగుఱు" నకు రూపాంతర మయిన "నీఱు"ను, దద్భవ మయి లఘురేఫ మయిన "నీరు"ను నేకశబ్దమే యని చెప్పుకోవలసినంత యవసరము మన కేమి వచ్చినది? "గొఱ్ఱె, బఱ్ఱె" మొదలగుశబ్దములను గురురేఫద్వయముతో వ్రాయుటకు మాఱుగా "గొర్రె, బర్రె" యని లఘురేఫద్వయముతో వ్రాయుట, యాంగ్లేయభాషాపదమును గాని, మహమ్మదీయభాషాపదమును గాని, సంస్కృతలిపితో నయినను, దెలుఁగులిపితో నయినను వ్రాసి చదువుకొనునట్లు దెలిసినవారికి వికారముగాఁ గనఁబడును. తెలుఁగుకవిత్వమున సంస్కృతపదములు విశేషముగాఁ బ్రయోగించుచు న్నారు. అట్టికవనము భాషాకోవిదు లధికముగా శ్లాఘింపరు గదా! ఇతరవర్ణములు ప్రాసస్థానమున నుంచినప్పుడు పద్య మంతయు సంస్కృతపదములతోఁ జెప్పినను జెప్ప వచ్చును గాని, ఱకారము ప్రాసస్థానమున నుంచినప్పుడు మాత్ర మట్లు రచించుటకు వలను పడదు. చూడుఁడు.

"స్రగ్ధర॥ మాళిస్రక్సంగరంగన్మధుకరపటలీమానసాకృష్టవిద్యా
శాలిస్ఫారాబ్జరేఖాంజలిపుటఘటనాచారుఫాలస్థలఖ్యా
పాలశ్రేణీవిశాలాంబకకుముదవనీబాంధవాయత్తచంద్ర
శ్రీలీలాగాఢకాంతిస్మితవదనరుచిస్ఫీతు నాగేంద్రకేతున్."

విరాటపర్వము.

“క. అలపోలడు గలుచ చేతుల
నొలవశరీరంబు గలిగి యొరులకుఁ జూడం
గొల గా నుండియు మన్మథు
నొలఘులఁ జడియెడు నితంబు యువతిప్రియుఁ డై”

ఆరణ్యపర్వము.

తెలుఁగున నధికపరిశ్రమము చేయనివారు నియమభంగమునకు వెఱచి శకటరేఫమును బ్రాసస్థానమున నుంచి పద్యరచన చేయుటకు సాహసింపనే సాహసింపరు. ఇట్టి యోగ్యత లనేకములు గానఁబడుచున్నవి కాఁబట్టి, తత్త్వము విచారింపక కేవలము పెద్ద ఱా యని నిరసింపఁ జూచినవార లయినను, రారాపువలనఁ దళుకులు దేరుచున్నదీని నిఁక మీఁదట నయిన శుద్ధాంధ్రగ్రంథమాలాశిరోమండనాయమాన మయినమాలఱా యని భావించి తద్రక్షణమున సవిశేషప్రయత్నులు కావలయు నని భాషాభిమానులకు విశదపఱచుచున్నాను.

సంధి:— “కొందఱు సంధి యర్థబోధమునకు బాధకముగా నున్న దనియు, సంధి విడిచినచో శబ్దస్వరూపము స్పష్టముగఁ దెలియుటే కాక యర్థము గ్రహించుటయందును గష్టము తొలఁగు ననియుఁ జెప్పుచున్నారు.” అని యనుబంధమునఁ జదివితిని. భాషాజ్ఞానవిషయమున నీకాలపుమనయాంధ్రులదుస్థితిని గరతలామలకము సేయుట కీవాక్య మొక్కటియే చాలును. తనయవయవముల కన్నిటికిఁ బుష్టియు బలమును గలుగునటులు రాఘవపాండవీయాదిరంగస్థలంబుల గరడి సేయుచు, మెఱుపువలెఁ బ్రకాశించుభాషావధూటివిన్నాణంబులం గాంచి వినోదించుమంచిదశకుఁ దప్పి, మనవా రిప్పుడు కీళ్ళు విఱుగఁగొట్టి కూరుచుండఁ బెట్టినం గాని దానిస్వరూపము దేటి చూచి తెలిసికొనలే మను నంతటిదురవస్థకు వచ్చినారు. కట్టా! యిది యెంతశోచనీయము? నాబుద్ధిని బరికింప నిది యాంధ్రులకుఁ బుట్టవలసినతెలివి గాదు. ఏమనఁగా సంధి గలుపకుండ వారు సంభాషణ మయినఁ జేయుట లేదే, కావ్యములలో నది యుండిన నేమిచిక్కు? ఈసంధి విడువ వలసినది పద్యములోనా? గద్యములోనా? అచ్చులకా? హల్లులకా? పద్యమునం [illegible] అకును, యతిప్రాసములచెల్లుబడినిమిత్తము నది యవశ్యము కావలసినదే గదా. చూడుఁడు.

ఉ. సింగం బాఁకటితో గుహాముఖమునం జేడ్పాటుమై నుండి మా
తంగస్ఫూర్జితయూథదర్శనసముద్యద్గాఢ మై వచ్చునో
జం గాంతారనివాసఖిన్నమతి నస్మత్సేనపై వీఁడె వ
చ్చెం గుంతీసుతమధ్యముండు సమరస్థేమాభిరామాకృతిన్."

పయిపద్యములోఁ దెలుఁగుసంధులకే కాని సంస్కృతసంధులకు నేను గుఱుతుంపలేదు. అన్వయకాఠిన్యాదులతోఁ గూడినపద్యమునందే సంధివలనఁ, గొంచె మయిన భాషాజ్ఞానము గలవారికి బాధ లేక యుండఁగా, నంతకంటె సులభ మని చెప్పఁ దగిన గద్యమునందు దాని విడువవలసినయవసర మేమి? సంధి విడిచినపుస్తకములను విద్యార్థులచే మనము చదివించినయెడల, వ్యాకరణమువలన నేర్చుకోవలసినసంధికార్యములకు లక్ష్యములను వారల కెక్కడఁ జూపవలయును? సంభాషణములోనా? అది యెట్లు సాధ్యము? ఆజ్ఞానము దృఢపడనియెడల భాషలోనియుద్గ్రంథములు వారల కెట్లు పనికి వచ్చును? ఇట్టివిషయముల నాలోచింపఁగా విసంధిగఁ బుస్తకములు వ్రాయుట భాషాజ్ఞానమునకు సాయపడు నని నాకుఁ దోఁపదు. బాలురు గాని బాలికలు గాని శైశవదశయందుఁ జదువఁ దగినచిన్నపొత్తములందుఁ బ్రారంభమున శబ్దస్వరూపము వారు సరిగా గ్రహింపఁ గలుగుటకయి "ఇది ఏమి" అని సంధి వేఱు చేసి వ్రాయవచ్చును. విద్య వృద్ధిఁ బొందుకొలఁది సహజ మయినభాషాస్వరూపమే వారికిఁ జూపవలయును. విద్యార్థులను భాషాప్రవీణులను జేయుట కదియే యుత్తమమార్గము. కొంతకాలముక్రిందట సంధులఁ బ్రిదిలించి యచ్చొత్తించినభారతోద్యోగపర్వ మొకప్రతి నేను చదివి చూచినాఁడను. తెలుఁగులోనిపద్యగద్యగ్రంథముల కన్నిటికి నట్టిగతియే పట్టినయెడల నిఁక భాషసొంపు చెప్ప వలసిన దేమి? లక్షణానుసారముగా నవసానమున సంధి విడుచుట గద్యమునందు హృద్య మగును. పద్యమునం దిదియుఁ దఱుచు గాఁ గూడ దని నాయభిప్రాయము.

అన్యదేశ్యములు:— "అటఁ జనక మేఁత నడచునే హంసములకు" నని ప్రభావతీప్రద్యుమ్నమునఁ బింగళి సూరన్న వ్రాసినట్లు ఈకాలమున నన్యభాషాపదములను ముట్ట

కుండఁ గ్రామ్యరచనము చేయుట మనకు సాగ దని యే చెప్ప వలసి యున్నది. “క్రొత్త పదార్థములకుం బేరు కల్పింప వలసి వచ్చినచో సంస్కృతాంధ్రభాషాపదములనుండియే నూతనశబ్దముల నిర్మింపవలయు ననియు, నటు చేయుటకు వలను పడనియెడల నిదివఱకే వాడుకయం దుండునట్టిపదముల గ్రహింప వచ్చు ననియు, అట్లు విధి లేక గ్రహించుపద మయినను మనభాషాసంప్రదాయము ననుసరించి సంస్కారము పొందినతరువాతనే దానిని గ్రహింప వలయు ననియుఁ” గొందఱయభిప్రాయ మయినట్లు లనుబంధములవలనఁ దెలియ వచ్చుచున్నది. నాకును నదియే మంచిమార్గముగాఁ దోఁచుచున్నది గాని, యట్టిపదము లందఱు నేకవిధమునఁ బ్రయోగించునట్లు నియమమును వానికి నిఘంటువును గావలయును. విచ్చలవిడిగాఁ బ్రతిపదము నుపయోగించుట విరసము.

శృంగారవర్ణనము:—పూర్వగ్రంథములందుఁ గొన్నిట శృంగారము పచ్చిగా వర్ణింపఁబడి యున్న దన్నమాట నిశ్చయమే. అయినను దానివలన లోకమున కపకారము గలుగుచున్న దనుమాట మాత్రము సత్యదూరము. ఆపుస్తకముల పే శ్రద్ధయినను నెఱుంగనివారు మిక్కిలి నీతిబాహ్యులయి చరించుచున్నారు. వానిం జదివినవారు సత్ప్రవర్తనము గలిగి సరసముగా గ్రంథరచన మొనరించి లోకోపకారు లగుచున్నారు. ఎటువంటిపచ్చి శృంగార మయినను స్త్రీలు గాని పురుషులు గాని భాషాజ్ఞానము గలవారు తమంతటఁ దాము చదువుకొని యానందింపవచ్చును. “తీఁగ లాగిన డొంక గదలును.” కాఁబట్టి పూర్వగ్రంథముల సవరించునుద్యమము మాని, ముందు రచించుగ్రంథములలో నశ్లీలవ్రీడామంగళశబ్దంబులు దొరలకుండఁ జేయుప్రయత్నమున జాగరూకు లయి యుండుట శ్లాఘనీయము.

రాజమహేంద్రవరము.
13—5—1912

విధేయుఁడు,
వడ్డాది సుబ్బారాయఁడు
ఆంధ్రసాహిత్యపరిషదాహూతుఁడు

అని యనేకప్రకారంబులఁ బేర్కొను నా శచీవల్లభునకు శుచిముఖీవల్లభుం డగు చక్రాంగతల్లజం డుల్లాసంబునఁ బల్లవించు నుల్లంబుతో మెల్లన "దేవా! యాతం డపరిమిత ప్రాభవాభిమానంబునఁ గన్ను గానమి తన్నుఁ దా నెఱుంగకున్నవాఁడు. ఇప్పటికిఁ గొన్నెప్పటికి నప్పరమతామసుం డింక మనవంకకుఁ గదలి రాఁజాలఁ డని తోఁచుచున్నది. ఐనను దేవర దేవకార్యం బేమఱకుండునది. కొందఱ మింతకు ముందె వజ్రపురంబుననుండి యిట కేతెంచితిమి. అందుఁ గానంబడిన వింతల నెల్ల యోజింప వాని రాజ్యవైభవంబున కవసానకాలము సమీపించుచున్నట్లు తోఁచుచున్నది. అదియును మదీయసాధ్వీనలనే సమస్తంబు విన్నపంబు సేయించెద" నని తనజాయం బిలిపించి పురందరు గనుపించి "నీవు నాకు వినిపించిన వజ్రనాభు రాజ్యావసానసామీప్యంబు స్వామి స్వాంతంబునకుఁ దెల్లంబగు రీతి నణుమాత్రంబును గొఱంత యుంపక విజ్ఞాపనంబు జేయు" మనుటయు, నాశుచిముఖి శతమఖున కభిముఖి యై "దేవా! తడవులం బట్టి నిరంతరం బే మాపురికే తుదార్తులమై పోవుచుంటిమి. అదియ మాయెడం గల యపరాధము క్షమింపుము. ఊహింప జలచరముల మగుటచే గ్రాసంబునకై యనయం బాపురంబునకుఁ బోవఁ జెల్లినది కాని శత్రుపురంబున కరుగువా రాప్తు లెట్లగుదురు? అటు పోక మానఁ బ్రయత్నింతు మన్న నాతండు బాహుబలపరాక్రమంబున గంగానదిం గలయబ్జంబుల నపహరించియు, మానససరస్సును సారహీనంబు గావించియు, బిందుసరంబున నుండు సుందరపుందమ్ముల నామావశిష్టంబుఁ జేసియు, సౌగంధికాఖ్యకాసారంబు ననాకారంబుగ నొనర్చియుఁ, దక్కిన సరసులం గలంచియుఁ, దనయంతఃపురంబునఁ గేళాకూళుల బొడ్డనబావుల నెలకొల్పిన కతంబున హంసంబుల కాప్రదేశంబునందుఁ దక్క నితరస్థలంబులయందు మేఁత నడచుట దుస్తరంబు కాదె? అది గాక మారుతంబు సైతం మాతనియనుమతి లేనిదియె యవ్వీఁడు చొర వీలు లేదు. కావున మే మసురారాతిం గాంచి వజ్రపురిం గలజలాశయంబుల విహరింప వేఁడిన నాతండును మావిహారంబు కొలంకుల కలంకారం బగుసన్న నెఱింగి కుతూహలంబున నియ్యకొనఁ, నాఁటఁగోలె స్వేచ్ఛావిహారంబుల ననిశంబు నాపురీవరసరోవరంబులఁ బ్రవర్తించుచు గతదివసంబున నంతఃపురసమీపంబున నొక్క కాసారంబు చెంతఁ బరఁగుతటి శ్రీమహాలక్ష్మియో యన నొప్పునొక్క కన్యకామణి తననెయ్యంపుచెలియం గూడి మలయమారుతనిలయం బగు జలాశయంబుదరి నున్న సమంజనికుంజపుంజంబుల నడుమ కుసుమవిరాజితంబై పొదలు మాధవీలతాకుడుంగంబున నందంబుగ వసించి తననెయ్యురాలిం గాంచి "చెలియా! యాలకిం

పుము. ఈప్రభాతంబున నాశ్చర్యరసంబున కాస్పదం బై మనంబున కానందంబుఁ గలుగఁజేయుచు మున్నెన్నఁడు విని కని యెఱుంగనదియు, నిశ్చయానిశ్చయంబుల నెఱుఁగ శక్యంబుగానిదియు నగునొక్కస్వప్నంబును గాంచితి' నని లజ్జచే సాంగంబుగఁ జెప్పక కప్పిపుచ్చఁ జూచినచందం బారసి యాచెలి, 'సకియా! మనలో మన కెట్టిరహస్యము లున్నను దాపఁ గూడ దని యొట్టిడుకొంటిమి గ! జేఅట్టియెడ ని శ్లేల వచియింపక మోమోటపడియెదు? మనకు భేదంబు గలుగుట విహితంబు గాదు. నుడువక తప్ప' ద నిన, నాకనకాంగి యందుల కంగీకరించి తనకల సకలంబును వికలంబు గాకుండ సౌహార్దంబున నీరీతి వచియింపఁ దొడంగె.

"హిమవత్పుత్రిక యగు హైమవతి యపారకృపాతరంగితమతి యై మందస్మితసుందరవదనారవిందముతో నాస్వప్నంబున సాక్షాత్కరించి నన్ను బేర్మిమెడిఁ దనయరిడకుఁ జేరఁ బిలిచి దక్షిణహస్తంబున నా మెయి నిమురుచు 'నోతరుణీ! నీకు నొక్కచక్కని మక్కువకాని మగనిగ సమకూర్చితి' నంచు వచియించుచు నొక్కచిత్రఫలకంబునందు విశేషరూపలావణ్యశౌర్యగాంభీర్యకారుణ్యాదిగుణంబులఁగొమరొందుకొమరుప్రాయఁపుఁ గోమలాంగునిం గోరికదీర లిఖియించి, 'యాతండె నీవల్లభుండు. ప్రద్యుమ్నుండు నాఁబడుపరాక్రమవంతుండు. మీయిరువురకు జనియించినపుత్రిం డీపురంబుఁ బాలించు' నని పలుకుటయు, నేనును నచ్చటిపెద్దలచేఁ బ్రేరేపింపఁ బడినదాన నై యాయమకు వందనం బాచరించి యనిపినట్లు కలఁ గంటిని. ఆచిత్రఫలకంబు ప్రత్యక్షంబుగ నాయొద్ద నున్నది."

అనుచు నాబిత్తరి తనచెలికత్తియ కిట్లుత్తమవాక్యంబుల నాశ్చర్యజనకం బగుస్వప్నంబును వినుపించిన నదియు యాయమ చెప్పునుదంతంబు సాంతంబుగ నాలకించి యాశ్చర్యముతో దల యూచి 'తరుణీ! నీ వపరిమితభాగ్యవంతురాలవు. మీజనని నీజననపూర్వంబున మేనకాత్మజ నారాధించి యామెను మెప్పించుటచే నామె నిన్ను ప్రసాదించె నఁట. నీ వనయం బామహాదేవి నారాధించుచుండుటం జేసి యామె నీయెడఁ గలకృపారసంబుచే చిత్రఫలకంబున నీ కనుఁరూపుం డగుకన్నాకుపన్నెకాని నెన్నుగ లిఖియించి యుండు. నీ కీడు వచ్చుకోడెకత్తె లెవ్వ రేలోకంబునఁ గానఁబడరు. ఇంక భూలోకంబున నీ కీడెవ్వరు? పోతుఁటీగ కైనను జొర నసాధ్యం బగు నీప్రదేశంబున నిట్టివింత చిత్రఫలకం బుద్భవించుట కష్టకారణంబు. ఏల యన, ఫలకంబున వ్రాయఁబడినవాఁడు దామోదరతనూభవుండు. దానవులకు దామోదరుండు శతృపక్షములోనివాఁ డగుటచేఁ

జిహ్వ లేకయె చిమిడి హెచ్చుగుమచ్చరంబున మండిపడు వజ్రనాభుం డీసుద్ది విని యోర్చ లేట్లు? గౌరిచే రచియింపంబడె నని పేరుపెట్టి యతివ యొవతియొ యీదుండగంబు మొండితనంబునఁ జేసియుండుఁ గాని వేఱొండు గా దని ప్రథమంబున మమ్ములం జెండినైను. నీవును నేనును జూచుటతక్క యితరు లెవ్వరితింగేనను మనకు నిశ్చయంబుగ మోసం బొసన్నం బగు. ఇతరు లెవ్వరీవంక కేతేరకమున్న దాని నెచ్చట భద్రపరచినదానవో శీఘ్రంబ గొని తెమ్ము. సృష్టియం దతివిచిత్రరూపంబున నెసంగు వానిని గాని సాధారణరూపవంతుని నీయట్టిసుందరాంగికి వరునిగ గౌరి లిఖించియుండదు. ఆవ్రాయఁబడినవాఁ డెట్టివయోవిలాసంబుల నీరూపంబున కనురూపుఁడు గాఁగలండో కన్నులఁ జూచుటకు నామనంబు తహతహపడుచున్నది.' అనవుడు నక్కలికి యక్కడనె యొక్కచక్కనిచిగురుంబోఁడికుటీరంబునడుమ నునిచినదాన నని చెచ్చెరం గొనివచ్చి నెచ్చెలిసముఖంబున నొప్పుగ నప్ఫలకంబు కప్పు నెడలించిన, బింబ్బనుబోలు బొమలచే నొప్పు మందస్మితసుందరవదనమును, తామరరేకులతీరున నున్న నేత్రంబులనడుమ నీలంబుల నెకసక్కెమాడుపాపతో నేవంకనుండి చూచిన నావంకకె జూచుదృష్టియు, గంభీరంబుగ నెదుటివారితో పలుకఁ గడంగినట్లు తనరి జీవకళ లుట్టిపడుచునుండె. చిత్తరు వన్ననిశ్చయంబుచే నెదురుండి ముఖకళ విలోకింప భావవికారంబుచే నిజాకారంబుగఁ గాన్పించి భయంబును దత్తరంబును గలఁప ఫలకంబును దాచుచు తనివి దీరక మగుడఁ జూచుచు నితరు లీసంగతి గనిపెట్టిన మోసం బని యెచ్చట చీమ చిటుక్కుమన్నను భయభ్రాంతయై కొంతదనుక నలుదెక్కులు పరికించుచు పటంబున నున్నప్రియునియవయవంబుల విస్మయాయత్తచిత్తంబున నొక్కొక్కదాని నొక్కొక్కవిధంబున నొక్కింతతడవు వాలోకించుచు, 'ఆహా! యింతటిమనోహరరూపము లోకంబున సాధారణంబుగ నేరికిఁ గలదు? అంబిక తనచిత్రవిశేషంబును వెల్లడింప రచియింపనోపు. కాదు. తనసృష్టియం దీమహనీయున కీడువచ్చువేడుకకత్తె లీపుషమిని లేమిఁజేసియె యజుండు తన నేర్పరితనంబు తేటపడ నాతనికి జో డగురీతి ప్రభావతిని నిర్మించె. కాకున్న నీయువపురుష వయోవిలాసంబుల నింత తులఁదూగుదురె?' అని యనేకవిధంబులం బలుకు కాంతాతిలకంబును ప్రభావతి గాంచి, 'యెక్కడివాక్యంబులు? ఇవి యన్నియు నిచ్చకంపుమాటలు గాని వేఱు గావు. వాని నటుండనిచ్చి నిశ్చయంబుగ వచియింపుము. నీనెచ్చెలితోడు

ఇయ్యది చిత్రవిశేషంబు గాక యిట్టిఘనుం డేలోకంబున నైన నుండెనేని యాతని జాయకుం గాదు గాని నేం దచ్చరణంబులకడ దాస్యంబు సేయ నర్హురాల నే? ఏల యిట్టి యుడియాస' లని నిట్టూర్పు విడిచి యాతని వరునిగం బడయుకోర్కి నిరూపించువాక్యంబులచేం దనమనోభావంబుం దేటపఱుచుచుం దనబోటితోం దడవు సంభాషించుచుండుతటి సమక్షంబున సంచరించుచున్నకతంబున నావృత్తాంతంబు సాంతంబుగ నాలకించి వజ్రనాభురాజ్యావసానసామీప్యంబు తథ్యం బని మదిం దలంచితి. ఏల యనిన,

ఆకాంతాలలామ ప్రద్యుమ్ననిజాయ యగునటులు వచియించిన కాత్యాయని వాక్యంబులకు బొంకు గలుగ నేరదు. దైత్యారితనూజునకు నాదుష్టదానవుండు తనపుత్రికారత్నంబును దనంత నొసంగుట యసంభవంబు. ప్రద్యుమ్నుం డాదానవపుత్రికి భర్త యయ్యెనేని వజ్రనాభుని కాతనితోడ యుద్ధంబు సిద్ధంబు. వజ్రపురిరాజ్యతంత్రంబులం బ్రభావతీపుత్రుండు నడపు నని నుడువంబడుటచే రక్కసులమొక్కలంబు చెక్కుచెదరి వెక్కసంబుగానుండును. చిత్రఫలకంబు ప్రత్యక్షంబుగ నుండుటచే నధికవిశ్వాసాస్పదంబును,నది పౌత్రికాలంబున నగుటచే నచిరభావియు నని పెద్దలు వక్కాణింపవినియున్నదాన. ఆయన్నులమిన్న నామధేయంబు ప్రభావతి యగుటయు నాజవరాలు వజ్రనాభునిపుత్రిక యగుటయు తదీయస్వప్నవృత్తాంతంబు సాంతంబు నొందినయనంతరం బామత్తకాశినులయుత్తరప్రత్యుత్తరంబుల నీయుత్తమకథనంబు వెలువడియె. ఇయ్యది భవదీయకార్యోపకారంబునకుం గారణంబై శత్రునాశనంబునకు సాధనమార్గంబయ్యె. దేవకార్యనిర్వాహంబునకై ప్రద్యుమ్నసమాగంబు ముఖ్యంబగుటచే యత్నం బతిరయంబుగ జేయుట శ్రేయస్కరం బని తోంచుచున్నది. స్త్రీలచిత్తంబులు చంచలంబులు. ఎల్లవేళల నొక్కభావంబు గైకొనునవి కావు. త్వరితంబుగ సమకూరకున్న విఫలంబై చెడు'' నని యాకాదంబిని వాసవునిగాసి దొలంగ సహజసారస్యవాణీరామణీయకంబుచేం గార్యకారణకామనీయకంబు నినుమడింపంజేయ సుత్రాముండు తాను దలంచుకార్యానుకూలంబునకంటె నాయంచగరితవచనరచనావిశేషంబు చిత్తంబున కపరిమితానందం బొనగూర్ప శ్లాఘ్యంబుగ మెచ్చుకొనుచు తా నాప్రులుంగువాచావివేకంబు నీవిధంబుగ నుతియించె.

ఆబూపర్వతశిఖరమునందలిమందిరములలో వసియించినయామానవతియు నొక్క నాఁడు సాయంకాలము బాలునకు విలువిద్య నేర్పుచు విహరించుచుండ భిల్లనాయకుఁడైన భైరవుఁడు వడివడి నేతెంచి యామెతో నిట్లనియె. «అమ్మా! మన మీరాత్రి యీమందిరమును బాసి పోవలయును. మన మిచ్చట నున్నచో మోసము వాటిల్లఁగలదు. ఆలస్యము చేయక వెంటనే నావెన్నంటి రావలయును.''

స్త్రీ—భైరవా? నీవు వచ్చినవెంటనే మమ్ము బ్రయాణము సేయుచుంటివి. నీరాకవిశేషంబుల వినిపించి ప్రయాణంబునకుఁ గారణ మెఱిఁగింపవలయును.

భైర—ఆవార్తలు నే నిప్పుడు చెప్పను. మార్గమధ్యమున నెఱిఁగింతును. ఆలస్యము చేసినచో మోసము వాటిల్లఁ గలదు. రండు పోదము రండు.

స్త్రీ—మన మీసమయమున నెచ్చటికిఁ బోవుదము?

భైర—మనము పోవలఁచినప్రదేశ మిప్పు డెఱిఁగింపను. త్వరపడుఁడు. ఒక్క నిమేష మైన నిట నుండరాదు. వేగము పోవుదము రండు.

అని భైరవుఁడు చెప్పినతోడనె వారుమువ్వురును బయన మై యామందిరమును విడిచి మహారణ్యమువెంట నడచిపోవుచుండిరి. భైరవుఁడు రాకొమరుని తన భుజముపై నెక్కించుకొని ముందు నడచుచుండ వీరసేనుఁడు ఖడ్గము చేఁబూని వెనుక నడచుచుండెను. ఇట్లు వారు కొంతదూరము పోయి మహారణ్యమధ్యమున నొక్కసరోవరతీరమున విడిసి యంతకుమున్నె వీరసేనుఁడు సంపాదించినపండ్ల నాహరించి మఱల బయలుదేఱి చిక్కుత్రోవల నడచుచు ఘాతుకమృగంబులఁ గూల్చుచు నాఁటిరేయి యంతయుఁ బ్రయాణముఁ జేసిరి.

# ఏడవ ప్రకరణము

చ. తడయక సామభేదముల దానములం దయతోడనమ్మఁగా

నొడిపియు సత్య మిచ్చియు జనుల్ జననాథకృతాపరాధులన్

గడఁగి వధింపఁగా ననుట కావ్యమతం బిది గాన నెట్టులుం

గడుకొని శత్రులం జెఱుపఁగాంచుట కార్యము రాజనీతి మై.

—(భారతము)—

రాజపుత్రస్థానమున సంస్థానరత్నముల కన్నిఁటికి నాయకమణి యై తనరుచిత్తూరునగరము వర్ణనాతీత మై విశాలము లైనవీథులు సున్నతము లైనసౌధంబులు రామణీయకము లైనయుద్యానవనంబులు మహాబలసంపన్ను లైనవీరపురుషులుఁ దనకీర్తి నెలయింప సకలవస్తుసంధాయక మై మహారాజసమ్మానిత మై బహుకళాశోభిత మై విద్వజ్జనశ్లాఘ్య మై శత్రుజనసేవిత మై ధనధాన్యపూరిత మై విలసిల్లుచుండెను. ఆపట్టణమునఁ గోటగోడలయౌన్నత్యము నావీరపురుషులక్షాత్రము వర్ణింప నెవరితరము? విశాలము లైనపురవీథుల కిరుప్రక్కల నాటినవృక్షశాఖల విరాజిల్లుపూగుత్తులసౌభాగ్యమును వర్ణింప నెవరితరము? విశాలము లైనవీథుల కిరుపార్శ్వముల విలసిల్లుభవనంబులు, భవనాంగణంబుల నొప్పారుకాయమానంబులు, కాయమానంబులఁ బుష్పించినపుష్పములనుండి చల్లనిమలయపవనంబులతో నేతెంచుసుగంధంబులు, సుగంధమిళితము లైనమందిరోపాంతముల నివసించుధర్మస్వరూపు లైనవీరపురుషులు గలిగి చిత్తూరునగరము మహావైభవముతోఁ దులతూగినదినములు కొన్ని లేకపోలేదు.

చిత్తూరురాజ్యమును వనవీరుఁడు పాలించుచున్నదినములలో నొకనాటియుదయమునఁ బురమునకుఁ దూర్పున నుద్యానవనమున నిద్దరుబాలురు కూర్చుండిరి. వారివయసిరువదివత్సరములకు మించియుండ దని చూచువారు తలంపకపోరు. ఆయుద్యానవనము చిత్తూరున కొకక్రోసుదూరమున నున్నది. ప్రాతఃకాలమున నిలువెడలి విహారార్థము బయలువెడలినయాపడుచువాం డ్రిరువురు నాసమయమున నిట్లు మాట్లాడుకొనుచుండిరి.

ఒకఁడు—మిత్రమా! మనపట్టణమునఁ గలవిశేషములు నీ కేమైనఁ దెలిసెనా?

రెండవవాఁడు—భాగ్జీ! తెలియ కేమి? క్రొత్తవింత లేనిదిన మొక్కటి యైనఁ గలదా?

భాగ్జీ—గోపాల్ సింగ్! నీ వెప్పుడు నేదియో యొకక్రొత్తవిషయమును గ్రహియించుటకే ప్రయత్నింతువు. ఆవిషయము లేవియో తెలిపి నన్నానందింపఁ జేయుము.

గోపా—చెప్పుట కే మున్నది? మన రసపుత్రులప్రయత్నము నిదివఱకే నీతోఁ జెప్పితిఁ గదా.

భాగ్జీ—అవును విన్నాను. పాపము. వనవీరుఁడు మంచివాఁడే యైనను మన వారు వానిని సంహరింపఁ బ్రయత్నించుచున్నారు.

గోపా—నీ వెప్పుడు నొక్కమచ్చునసె యున్నావు. నీకు వనవీరునిమంచితన మేమి యగపడినది?

భాగ్జీ—వానియెడ నేరము మాత్ర మే మున్నది?

గోపా—అంతయు నేర మే. ఆతఁ డుపకారములఁ గూడ సేయునా?

భాగ్జీ—రాజ్యకాంక్షగలవారు శత్రువుల నెన్నియో మాయోపాయములఁ బన్ని నిర్మూలింపఁ జూతురు. అంతమాత్రమున వారు దుర్మార్గు లేనా?

గోపా—బాలుఁ డగునుదయసింగునకు యుక్తవయసు వచ్చువఱకు వనవీరుని రాజ్యమును గాపాడుచుండు మని చెప్పుట రసపుత్రులదే నేరము. అట్లు చెప్పిన నందు రాజ్యమేలవలయు ననుకాంక్ష జనింప నా రాజద్రోహి సంహరించుట న్యాయ మేనా?

భాగ్జీ—అం దన్యాయ మే మున్నది? రాజ్యమును దాను శాశ్వతముగఁ బరిపాలింపవచ్చు నని తలంచి తనకు శత్రు వైనయా బాలుని యాతనికుటుంబమును నిర్మూలించి యుండును. ప్రజల హింసించినవాఁడు కదా! దుర్మార్గుఁడు ఇతఁడు ప్రజల నేమిబాధలఁ బెట్టుచున్నాఁడు? సమస్తసదుపాయములఁ జేసి పొలిమేరలు చక్కఁజేసి మహారణ్యప్రదేశ మైనరసపుత్రస్థానమును వెల్లడిప్రదేశముగఁ జేసి మార్గస్థుల కెంతయో సౌఖ్యమును గలుగఁ జేసినాఁడు. పూర్వము మనవా రెవ్వ రైన నిట్లు చేసిరా? మనకన్నుల ముందఱ రాజ్యమునకు వచ్చి వచ్చినతోడనే యింతటిమేలు చేసినవానిని సంహరింపఁ జూచుట చాల యన్యాయము.

గోపా—ఓరివెఱ్ఱివాఁడా ! మొత్తముమీఁద వానిసాంగత్యదోషము నీయందు సంపూర్ణముగఁ గనుపడుచున్నది. మీనాయనగారు సేనానాయకు లగుట నిట్టిపలుకులు నీవు పలుకుట సహజమే. కాని మన వా రీతనికి చిత్తూరురాజ్యము ధారవోసిరా?

భార్గ్జీ—ఆవిషయ మై మనము చర్చింపఁ దగము. వాని నిర్మూలింపవలె నని మన వారికి సంకల్ప మెట్లు కలిగెనో వానికి రాజ్యమును శాశ్వతముగ నేలవలయు ననుకాంక్ష యు నట్లె కలిగియుండవచ్చును.

గోపా—పుంతలు బాగుచేయించె ననియు మహారణ్యములు వెల్లడిభూములుగఁ జేసె ననియుఁ జెప్పితివి గదా. అట్లు చేయుటకుఁ గారణము నీ కేమైనం దెలియునా? నీవంటియమాయకులచే మెప్పించుకొనుటకును, రసపుత్రులు తిరుగఁబడినచోఁ దనసేనా సమూహముల నిరపాయముగఁ గొంపోవుటకును. తియ్యనిమాటలచేతను దానములచేతను ధర్మమునను జ్ఞానబోధవలనను నమ్మఁబలుకుటచేతను చెలిమిని, శత్రువుల నిర్జించుటయె రాజనీతి యనియు నట్లు చేయుటయె పరమధర్మ మనియు కార్యవాదులు శాంతము వహించి తగినయదనున కెదురుచూచుచు నట్టియుపాయములఁ బన్ని శత్రుజనుల నిర్మూలింతు రనియు నెఱింగి నీ విట్లు మోసపోవుటకుఁ దగినకారణమును దెలిసికొనఁ జాలకున్నాఁడను. మిత్రుఁడా ! సూర్యవంశప్రదీపకు లేలినరసపుత్రస్థానమును నీచుఁడు దుర్మార్గుఁడు నైనవనవీరుఁడు పరిపాలించుచుండఁ జూచి సిగ్గుపడక వానిపక్షమున వాదింప నీకు నో రెట్లు వచ్చినది? అహహ ! నీవంటిబీరువులు మనరసపుత్రస్థానములో నింక నెందఱున్నారో గదా?

భార్గ్జీ—ఇంతమాత్రమున నేను పిరికివాడ నని తలంపకుము. నిజము తెలియక [illegible]మును జేయరాదు. చర్చించినఁ గాని నిజము తెలియదు. కాని వనవీరుఁడు ప్రజలయెడఁ జేసిన యపరాధము నొక్కటి చూపుము.

గోపా—తనయాజ్ఞ లేకుండ మీవారురాజ్యమునఁ గలజనులందఱు నితరదేశము లకుఁ బోఁగూడ దనియు నితరసంస్థానాధిపతులపాలనకు లోఁబడినవారు తనయాన లేకుండ మీవారురాజ్యమున యథేచ్ఛముగ సంచరింపఁ గూడ దనియు శాసింపవలసిన యవసరము వనవీరున కేల గలిగెను?

భార్గి—రసపుత్రులు తనపైఁ గుట్ర పన్నుచుండుటచే నాతఁ డట్లు చేసి యుండనోపు.

గోపా—సంస్థానాధిపతులు తనమీఁద కుట్రలు పన్నుచుండ వానిని వారించు కొనఁ బ్రయత్నింపవలయుఁ గాని ప్రజలకు బాధకరము లైనకార్యములఁ జేయవచ్చునా? తాను సంస్థానాధిపతులచిత్తానుసార మెందునకు మెలఁగఁగూడదు? ప్రజల సౌఖ్య మెట్లు చూచుచుండువారే కదా పరిపాలకులు. ఈతఁడు తనరాజ్యమునఁ గలజనుల స్వేచ్ఛకు భంగము సేయుశాసనముల నేల నిర్మింపవలయు?

భార్గి—ప్రజల సౌఖ్య మెట్టులైనఁ దనసౌఖ్యమును గూడ చూచుకొనవలయుఁ గదా. తన్ను బాధించుదుర్జనులు దేశమున నుండుటచే వారిని నిర్మూలింపవలయు నని యట్టిశాసనములఁ జేసియుండును. అం దతనితప్పేమున్నది?

గోపా—తప్పేమియు లేదు. ఈవిషయమున నేను నీతో ముచ్చటించుటయు తప్పు. అది యటుంచి ప్రస్తుతాంశమును వినుము. మొన్నటిదినమున మనవనవీరుఁడు వేటకుఁ బోయినవిషయము నీ వెఱింగియే యున్నావు గదా?

భార్గి—అవును. అతఁడు తనరాజ్యమున నున్నప్రజల బాధించుక్రూరమృగముల సంహరింపఁ బోయెను. అందు వాని నేర మేమున్నది?

గోపా—నేర మున్న దని చెప్పుట లేదు. అం దొకపరమరహస్య మున్న దని మనవా రనుకొనుచున్నారు.

భార్గి—ఆరహస్య మేమై యుండును?

గోపా—ఏమియు లేదు. నాఁడు నడిరేయి వనవీరుఁడు విక్రమజిత్తును పసిబాలు నుదయసింగును దెగటార్చె నని మన మెఱుంగుదుము కదా?

భార్గి—అవును. వనవీరుఁడు వారిని నిష్కారణముగఁ జంపినాఁ డని లోకు లనుకొనుచుండుట నిజమే.

గోపాల్—ఆనిశాసమయమున వనవీరుఁడు చంపినవారిలో నుదయసింగు లేఁడని యు, వానిని సంరక్షించుచున్నపన్నాబాయి తనకుమారుని రాకుమారుఁ డని చూపి వనవీరుని కత్తి కెఱఁజేసి యుదయసింగును బ్రతికించి కోట దాటించి యర్ధరాత్రమునఁ దాను పారిపోయె ననియు, వనవీరునకుఁ దెలిసెనఁట.

భాగ్జీ—ఇది యదార్థమై యుండునా? వనవీరుఁ డుదయసింగును బాగుగ నెఱిఁగియు మోసపోయి యుండునా?

గోపాల్—అది దైవమున కెఱుక. అట్లు తెలియుటయే గాక పున్నాబాయి యుదయసింగును గాపాడుచు నాబూపర్వతశిఖరమున మందిరములో నివసించియుండె ననియుం గూడ వనవీరునకు దెలిసెనఁట.

భాగ్జీ—ఏమీ! అట్లయిన రసపుత్రులభాగ్యము పండినది. వారా మందిరమున నున్నారని యెట్లు తెలిసెనో?

గోపాల్—తెలియుట కేమున్నది? దుర్మార్గులై ధనాశాపిశాచమునకు లోబడినచారు లెవ్వరో చెప్పియుందురు. జంతువుల సంహరించుట యను నెపమున నాపున్నాబాయిని యుదయసింగును దెగటార్చి శత్రుశేషము లేకుండఁ జేసికొనుటకై వనవీరుఁడు పోయి యచ్చట చూచునప్పటికి వాని కెవ్వరును గానఁబడ లేదఁట.

భాగ్జీ—అట్లయిన నావార్త యబద్ధమై యుండవచ్చు. అంతఃపురములోని బాలుఁడు కోట దాటిపోవుట యెట్లు? ఆనాఁడే యుదయసింగు సంహరింపబడియుండును.

గోపాల్—కాని వాని కామందిరమున నొకయుంగరము దొరకినదఁట.

భాగ్జీ—అది యెవ్వరి దని చెప్పుకొనుచున్నారు?

గోపాల్—అది యుదయసింగునకుఁ దల్లియు విక్రమజిత్తునకు సవతితల్లియు నగురాణికర్ణావతి దని చెప్పుకొనుచున్నారు.

అని యాతఁడు మఱల నేదియో చెప్పఁబోవుచు మార్గము ననుసరించి చూచునప్పటికి రమారమి యిరువదైదేఁడులప్రాయమును పచ్చనిశరీరకాంతియు దీర్ఘములైనబాహువులును సోగకన్నులును విశాలమైనభుజపంజరమును వరిపొట్టలవలె పిక్కటిల్లిన జంఘలును సన్ననినడుమును చిరునగవుతో విరాజిల్లుచెక్కిళ్ళును నిజసౌందర్యమును జాటుచుండ నొక్కపురుషుఁడు మెల్లమెల్లన నడచుచు వారి కగపడెను. వానిని చూచినతోడనే యాబాలు రిరువురును దమసంభాషణమును ముగించి వానివైపు చూచుచుండిరి. అంతట నాపురుషుఁడు వారిని సమీపించి "అయ్యా! చిత్తూరిచ్చటి కెంతదూర ముండును? సూచియీయుఁడు" రని యడిగెను.

తోడనే యాబాలు రిరువురును జిత్తూ రిచ్చట కొకక్రోసుండు ననియు మాకాపురము చిత్తూరుపురమే యనియుఁ జెప్ప నాపురుషుఁడు మఱల వారితో నిట్లనియె.

పుర—అయ్యలారా! మీనామముల నెఱింగించెదరా?

గోపాల్—నాపేరు గోపాల్ సింగు. నామిత్రుని పేరు భాగ్జీ.

భాగ్జీ—స్వామీ! మీ దేయూరు?

పుర—మాకాపురము జోదుపురము. నాపేరు హరిదాసుఁడు. మీయూర నేదియైన నొకవర్తకముఁ జేసి పొట్టబోసికొనవలయు నని యున్నది.

గోపాల్—మీజోదుపురములో వర్తకమేల చేయరాదు?

పుర—అయ్యా! ఏమని చెప్పను. నాయవస్థ యంతయు మారిపోయినది. పూవు లమ్మినయూరఁ గట్టె లమ్మఁజాలక యిట్లు వచ్చితిని.

భాగ్జీ—పాపము. మీ కాయూర వర్తకములోఁ జాల నష్టము కలిగి యుండనోపు.

పుర—అవును. చాలసొమ్ము గోల్పోయి యిట్లు దేశములపాలై తిరుగుచున్నాను. మీయూర నేవర్తకమున లాభ ముండును?

గోపాల్—మాయూర పూలవర్తకుల కెక్కుడులాభము రాఁగలదు. ఆవర్తకము చేయువారు మిక్కిలి తక్కువగ నున్నారు.

అని వారు మాటలాడుకొనుచుఁ బురమువైపు దారి తీయుచుండిరి. అప్పుడు జాముప్రొద్దెక్కెను. పురమునందలిపశువుల నాహారమునకై తోలుకొనిపోవుచుఁ బసులకాపరులు పొలములకుఁ బోవుచుండిరి. కొందఱు సేద్యగాండ్రు నాగళ్ళ భుజములపై నిడికొని ములుకఱ్ఱలఁ జేతఁ బట్టి మార్గమువెంటఁ బోవుచుండిరి. భాగ్జీగోపాలసింగు లిరువురు నాక్రొత్తపురుషుని వెంటఁ బెట్టుకొని పురములోఁ బ్రవేశించి హరిదాసుని జూచి మీ రెయ్యెడకుఁ బోయెద రని యడిగిరి. అంతట నాహరిదాసుఁడు తన కొక ధర్మసత్రమును జూపు డని వారి నడుగ వారును గొంతదూరము వానిని గొనిపోయి యొక సత్రమును జూపి తమదారిం దారు పోయిరి. హరిదాసుఁ డాసత్రమునఁ బ్రవేశించెను.

# పున్నాబాయి

అటు చిత్తూరుకోటలో వనవీరుఁడును పున్నాబాయి చేసినసాహసమును విన్నది మొదలు పలుతెఱంగుల యోజించుచు నుదయసింగును గాపాడుచున్న పున్నాను గనుఁగొని రమ్మని చారులఁ బంపి దళితమనోరథుఁడై యేమియుం దోఁచక మెలంగుచుండెను. తాను చేసినప్రయత్నము లన్నియు భగ్నము లయ్యెననియు వాడు సంహరింపఁబడిన బాలుఁ డుదయసింగు కాఁడనియు పున్నాబాయి తనకుమారుని రాకుమారునకు మారుగ నొసంగి మహాసాహసమును జూపిన దనియు నెఱింగి వనవీరుఁడు రసపుత్రులప్రయత్నము లింకొనసాగక మాన వని తలంచి పరిపరివిధములఁ జింతింపఁ దొడంగెను. మఱియుఁ దనరాజ్యమునఁ గలసామంతరాజు లందఱును దనయాజ్ఞ నుల్లంఘించువారివలె కనఁబడుచుఁ దన్ను నిర్మూలింపఁ బ్రయత్నించుచుండుట చారులవలన నెఱింగి యెప్పటికైన మేవారు తనపైఁ బడును రవి విశ్వసించి సైన్యమును వృద్ధిచేయ మొదలుపెట్టెను. మేవారురాజ్యమం దంతటను సంచరించుచు రాజద్రోహుల నడంపవలసిన దని తనమంత్రుల కాజ్ఞాపించి వనవీరుఁడు తానును దగినప్రయత్నములఁ జేయుచు నుదయసింగును గనుగొనలేనందునకుఁ జింతించుచుండెను. చిత్తూరుపురవాసు లైనరసపుత్రులు పున్నాబాయి చూపినవిశ్వాసమునకు సంతసించుచు నుదయసింగును జూడఁ దమకపడుచు మఱింత యుత్సాహముతోఁ దమప్రయత్నములఁ గొనసాగింప నుద్యుక్తు లైరి.

ఇట మన హరిదాసుఁడును గొన్నిదినము లైనవెనుక కోటకు సమీపమున నొకరసపుత్రునియింటఁ బూలదుకాణమును బెట్టి వర్తకము చేయుచు సుఖముగఁ గాలము పుచ్చుచుండెను. నాఁ డుద్యానవనములో నీతనితో మాటలాడినవారిలో గోపాలసింగను వాఁడు హరిదాసునకుఁ బ్రాణమిత్రుఁడై వానికి సమస్తవిధములఁ దోడు నూపుచు మెలంగుచుండెను. ఇట్లు వారిరువురిస్నేహము దినదినాభివృద్ధి గాంచుచుండెను.

పున్నాబాయితోఁ గూడ నుదయసింగు విదేశములలో నున్నాఁడని వినిన దాదిగ మేవారురాజ్యమునందలిరసపుత్రవీరు లందఱు సంతోషపారవశ్యమునఁ దమ్ము దాఁ దెలియఁగక వాని నెప్పుడు రాజ్యమునఁ బ్రతిష్ఠింపఁగలుగుదుమా యని తలంచుచుఁ దగిన సమయమున కెదురుచూచుచుండిరి. రసపుత్రస్థానమున ననేకవేషములతో సంచరించుచు వనవీరునిచేఁ బంపఁబడినచారులు ప్రజలమనోభావముల నెఱింగి వనవీరునకు నివేదించుచుండిరి. వనవీరుఁడును వారు చెప్పుసందేశముల వినుచుఁ దనప్రయత్నము నిర్విఘ్నముగఁ గొనసాగు నని నమ్మి ధైర్యముతో మెలంగుచుండెను.

ప్రథమమున ఈవత్తులు నూలుదారమును పేని గుండ్రముగా దయారుచేయుచుండెడివారు. ఇట్లు చేయుటవలన వత్తి పూర్ణముగా కాలకపోవుటచే అప్పుటప్పుడు కొనలు త్రుంపివేయవలసివచ్చుచుండెడిది. ఈలోపమును బెల్మాంటుక్రొవ్వొత్తులను దయారుచేయుచున్న ప్రయిస్కంపెనీవారు శ్రీమహారాజ్ఞిగారివివాహమహోత్సవసమయమున నివారించియున్నారు. ఇందునకు వారు నూలువత్తిని గుండ్రముగా పేనుటకు మారు జడవలె అల్లి బల్లపరుపుగా దయారుచేసియున్నారు. ఇందువలన నూలువత్తియొక్కకొన అడ్డముగా వంగి జ్యోతి వెలుపలకు వచ్చుటవలన వాకొన పూర్ణముగా కాలి యెప్పటి దప్పుడు భస్మమయిపోవుచుండును.

నూలువత్తిని జడవలె అల్లి సాపుచేయుటకు ఒకసులభమైనయంత్రము గలదు. ఈయంత్రమునందు నిలువుగా అమర్పబడియున్న 3 ఇనుపయూచలకు 3 దారపుబండ్లను తగిలించి అక్కడ అమర్పబడియున్న బావును చేతితో త్రిప్పినయెడల ఆమూడుదారపు బండ్లును చిత్రగతిని దిరుగుచు మూడుదారములను అతివేగముగా జడవలె అల్లివేయును.

పిమ్మట ఈనూలువత్తిని సోడాపాడుముతో చలువచేయవలయును. తదుపరి ఆవత్తిని బాగుగా ఆరనిచ్చి 75 పయింట్లనీటిలో 1 పౌను బోరిక్ఆసిడ్డును (Boracic-Acid) ఒకటిరెండుతులముల గంధకప్రధ్రుతియును (Sulphuric acid) కలిపి ఆనీటిలో ఈవత్తి మునుగునటుల నుంచి 3 గంటలకాలము నాననియ్యవలయును. పిమ్మట ఆదారపుకట్టను దీసి నీటిని కొద్దిగా పిండివేసి బాగుగా ఎండపెట్టవలయును.

వత్తి చక్కగా ఆరినపిమ్మట ప్రతిగొట్టముమధ్యను ఒక్కొక్కదారము వచ్చునటుల ఆదారములను అచ్చులో చుట్టి అచ్చును పరిశుభ్రపరచి యుంచుకొనవలెను. తదుపరి 2 భాగము[illegible]రెనను 1 భాగము పేరాఫినును కలిపి నిప్పులపైన పలచగా నీటివలె కాచవలయును. ఈమయురు పలచగా నీటివలె కాచుటతప్ప అంతకన్న ఎక్కువగా మరుగనియ్యకూడదు. అట్లు మరిగినచో క్రొవ్వొత్తులయొక్క ధావళ్యము తగ్గి నల్లగా మారిపోవును. నీటివలె కరిగిన యీమయురును నెమ్మదిగా అచ్చులో పోసి వెంటనే ఆఅచ్చు

లో నీటిగొట్టము కెంబడిని సంతతధారగా నీటిని పోయుచుండవలెను. స్టీరినును అచ్చులో పోసినవెంటనే నీటిని పోయక ఆలస్యము చేసినయెడల క్రొవ్వొత్తులు గొట్టములకు అంటుకొనిపోవుటవలన తిరిగి వానిని తీయుటకు కష్టతరముగా నుండును. పేరాఫిన్ మీద నీటిని పడనియ్యకూడదు. ఇట్లు నీటిని పోయుచుండునపుడు అచ్చుఅడుగుభాగమందుండిన పెద్దగొట్టములో గుడ్డ పెట్టి మూసివేసి చిన్నగొట్టము కెంబడిని ఎల్లపుడును నీరు పోవుచుండునట్టుల విడిచి పెట్టవలయును. అందువలన పేరాఫిన్ లోని వేడిని యీ నీరు తీసుకొనుటచే వేడినీటిని క్రిందికి విడిచి పెట్టుచు పైనుండి చల్లనీటిని పోయవలయును. ఇట్లు 40 నిముసములు పోయుసరికి లోనిపదార్థము బాగుగా గట్టిపడును. ఈవత్తులు చక్కగా చల్లారి గట్టిపడిన వెనుక దారమును కత్తిరించి వత్తులను వెలుపలికి దీసివేయవచ్చును.

## క్రొవ్వొత్తుల ప్రాశస్త్యము.

ఇప్పుడు వాడుకలో నున్న సమస్త స్వదేశ పరదేశ వత్తులలో బెల్ మాంటువత్తులు ప్రశస్తమయినవిగా జెప్పబడుచున్నవి. ఇప్పుడు మనము తయారుచేయుచున్న యీవత్తులుకూడ స్వల్పభేదముల నటుంచి మొత్తమున జూచిన బెల్ మాంటుకు దీసిపోవునట్టుల గానుపించదు. ఒకనాటి రేయి నేను బెల్ మాంటువత్తిని, రంగూన్‌లో జేయబడిన పేరాఫిన్ వత్తిని, మనము తయారుచేసినవత్తిని సమానమగు పొడవు గలవిగా తెగకొట్టి మూడింటిని మూడు వేరువేరు స్టాండులలో నుంచి ఒక్క సమయముననే వెలిగించి చూచినప్పుడు బెల్ మాంటువత్తికన్న రంగూన్ వత్తి అరగంటయును, మనవత్తి 40 నిముసములును ఎక్కువకాలము కాలినవి. అవగా ఈవత్తులు నూటికి పదమూడువంతులు ఎక్కువ ఉపయోగకరములని చెప్పవచ్చును.

ఒకవేళ యీప్రథమావస్థలో మనవత్తులయందు ఏవేని స్వల్పలోపములు ఉన్నయెడల పనికి బూని పట్టుదలతో చేయుచున్నచో కొలదికాలములోనె అట్టిలోపములు తొలగి మనపని జయప్రదముగా సాగకమానదు.

ఈపనిని స్వల్పపెట్టుబడితో ఆరంభించి చేయుటకు కావలసినపెట్టుబడులు పని ఖర్చులు లాభములు మున్నగునవి. దినము 1 కి షుమారు 40 డజనులవత్తులను తయారు చేయుటకు కావలసినయంత్రములు—

| | | |
|---|---|---|
| 2. | అచ్చులు 24 వత్తులు గలవి 1కి రు 25 లు చొ॥ | 50—0—0 |
| 1. | నూలువత్తులను చేయుయంత్రము. | 40—0—0 |
| | చిల్లరకర్చులు | 10—0—0 |
| | యంత్రసామగ్రికి గావలసినపెట్టుబడి | 100—0—0 |
| | 10 రోజులకు కావలసిన పెరోఫిన్ స్టియెరినుల కరీదు | 200—0—0 |
| | | 300—0—0 |

మొత్తము రు 300 లతో యీపనిని ఒకవిధముగా ఆరంభించవచ్చును. కాని ఒకటి రెండువేలరూపాయిల పెట్టుబడితో ఆరంభించినచో స్టియెరినును ఇతరదేశమునుండి తక్కువధరకు తెప్పించగలుగుటచే లాభము ఈక్రింద జూపినదానికన్న ఎక్కువగా నుండగలదు.

స్టియెరినును ఈదేశమునందు తీసికొని పనిచేసినచో కలుగులాభము.

## సామానులకరీదు.

| | |
|---|---|
| 1. దినము 1కి 40 డజనులకు కావలసిన | |
| స్టియెరిను పౌ 40 లకు పౌ 1కి రు 0-5-0 చొ॥ | 12—8—0 |
| పెరోఫిన్ ,, 20 ,, ,, ,, 0-3-6 చొ॥ | 4—6—0 |
| వత్తులు కాగితములు మున్నగుకర్చులు | 0—10—0 |
| మొత్తము | 17—8—0 |

## అమ్మకము.

బెల్ మాంటువత్తులు కట్ట రు 1—8—0 లు చొప్పున బజారులో అమ్ముచున్నారు. మనవత్తులు కట్ట రు 1—2—0 లకు సులభముగా అమ్ముడుపోవుటకు అభ్యంతర ముండకూడదు. కాబట్టి మనము వర్తకులకు రు 1—1—0 లేక రు 1—0—0 చేసి ఇయ్యవచ్చును. ఆవిధముగా రోజు 1 కి 20 కట్టలకు అమ్మకము రు 20 లు.

## లాభము.

అమ్మకము రు 20 లలో కర్చు రు 17—8—0 లు పోను రోజు 1 కి నికరలాభము రు 2 8 0 అనగా నెలలో 25 రోజులకు రు 60 లు నికరముగా ఆదాయము ఉండవచ్చును. తరుగు కొంత ఇతరకర్చులక్రింద తీసివేసినను ఆరంభములో అతిసాధరణము నెల 1 కి 30 లేక 40 రూపాయలు ఆదాయ ముండుటకు అభ్యంతర ముండ దని నాఅభిప్రాయము. ఇంకను క్రమక్రమముగా రోజు 1 కి 50 లేక 100 కట్టలందయారుచేయుడు కావలసిన సరుకులను స్వయముగా పెద్దమొత్తముల్ని తెప్పించుకొన్నచో నెలకు 100 లేక 150 రూపాయలుకూడ లాభ ముండకమానదు.

అప్పుడు రాత్రివెన్నెల పుచ్చపువ్వువలె ప్రకాశించుచుండెను. అచ్చటిశవదహన భూమి భీకరముగా నుండు నని సాధారణజనులు భావించినను; ఆసమయమున నిశ్శబ్దముగా నుండి చిత్తశాంతిని గలిగించుచల్లనిచంద్రిక లెల్లడలను వ్యాపించియుండుటచేతను, నదీప్రవాహముపైనుండి వచ్చెడిశీతలవాతపోతములు హాయిని గలిగించుచుండుటచేతను, నదీజలము కరఁగించినస్వచ్ఛమైనవెండివలె ప్రకాశమాన మై పొలుచు నేత్రపర్వముగా నుండి యమితానందదాయక మై పొలుచుచుండుటచేతను, మనోహరముగా నుండె నని యే చెప్పవచ్చును. దేవేంద్రనాథున కిప్పుడు పదునెన్మిదివత్సరములప్రాయము వచ్చినది. తన్నమితానురాగముతోఁ బెంచినతండ్రితల్లి లోకాంతర్గతురా లగుచున్నదికదా యని విలపించుచు నామెప్రక్కను గూరుచుండి, యక్కడ సంగీతము పాడెడువాక్యము లతనిహృదయములోనికిఁ జొచ్చి జీవ మస్థిరముకదా యని యాతఁడు తలపోయుచుండఁగా నతనియెదుట నద్భుతముగా జ్ఞానలోకము పొడకట్టెను. గౌతమసిద్ధార్థునకును, మహర్షి దయానందసరస్వతికిని నిట్టిసందర్భముననే ప్రబోధచంద్రోదయ మయ్యెను. అప్పుడు తనహృదయములోఁ గలిగినమార్పువిషయమై దేవేంద్రనాథుఁడే యిట్లు వ్రాసికొనియున్నాఁడు. "ఆమరుక్షణమున నే నిదివర కెన్నఁడు నెఱిఁగియుండనిప్రాపంచికవిషయముల యస్థిరతనుగూర్చినయద్భుత మైనజ్ఞానము నాహృదయములోఁ బ్రవేశించెను. అప్పుడు నాపూర్వస్థితి యంతయుఁ బూర్తిగా మాఱిపోయెను. నేను రెండవజన్మ మెత్తినట్లు నాకుఁ బొడకట్టెను. సంపదలపై గాఢమగునసహ్యము జనించెను. ఆసమయమున నేను గూరుచుండియున్నముతుకవెదురుపేళ్ళచాపయే సౌకర్యమైనయాసనముగాఁ గాన్పించెను. తివాసులును వెలగలరత్నకంబళ్ళును నా కెంతో యసహ్యముగాఁ గనఁబడెను. ఇంతకుముం దెన్నఁడు ననుభవించియుండనియానందము నాహృదయమున నుద్భవించెను. అంతవఱకును స్వేచ్ఛావిహారమునందును సుఖలోలత్వమునందును నేను మునిఁగియుంటచే నేనాఁడుగాని మతజ్ఞానవిషయ మై విచారించియుండలేదు. మతమన నేమి? ఈశ్వరుఁ డన నేమి? యని నే నెప్పుడును విచారణ చేసియుండలేదు. నిశ్శబ్దముగా నున్నయాశ్మశానవాటిక మిక్కిలిస్వభావసిద్ధ మైనయందమును వహించి హృదయాకర్షకముగా నుండెను. ఆతఱుణముననేఁ గలిగినయానందమును నేను పట్టఁజాలనైతిని. అనుభవించినదానిని నే నెట్లు వర్ణింపఁగలను? భాష మిగులదుర్బలముగా నున్నది. ఏతర్కశాస్త్రము చదువునప్పు డట్టియానందము కలుగును? ఆయసమాన మైనసంతోషముచే మనహృదయమును నింపుటకు భగవంతుఁడు తఱుణముకొఱకు వేచియుండు ననియు, సరిగా యుక్తసమయముననే యాబ్రహ్మానందమును దేవుఁడు కరుణాళుఁ డై నాకుఁ బ్రసాదించె ననియుఁ జక్కఁగా ననుభవముపై గ్రహించితిని." వేఱొకచోట నీబ్రహ్మ

సందానుభవమును దేవేంద్రనాథమహర్షి యిట్లు వర్ణించెను. "మహాతేజస్స్వరూపుఁ డగు పరమేశ్వరుఁ డాతరుణమున నకస్మాత్తుగా నాహృదయమునెదుట సాక్షాత్కరించి నాయాత్మను బలవత్తరముగా నాకర్షించి సంతోషామృతముచే నాయాత్మ నత్యంత మాధుర్యముగా నొనర్పఁగా నేను కొంతవఱకును సంతోషపారవశ్యముచే నానందాబ్ధి నోలలాడుచు నీశ్వర తేజములో సంపూర్ణముగా మునిఁగిపోతిని. బాహ్యలోకమును, నంతర్లోకముకూడ నీశ్వరతేజముచే దేదీప్యమానముగాఁ జేయఁబడి మాధుర్యముగను స్వచ్ఛముగను గావింపఁబడినదివ్యనదీప్రవాహములో స్నాన మాచరించుచున్నట్లు నాకు గనఁబడెను. కనఁబడిన దేమి? అదియే సత్యతేజము. అదియే ముక్తిదూత. నాకు గాన్పించినది మనఃకల్పితమై భ్రమోత్పాదితమైనస్వప్నసందర్శనమా యన్న నది కాదు. మఱేమది? నిర్వికారస్వరూపుఁ డగునీశ్వరసాక్షాత్కార మనుటకు సందేహ మేమి యుండును? నేను దానిని జూచితిని. నేను దానిని స్పృశించితిని. అది నన్ను జ్ఞానమునకుఁ బురికొల్పెను. నిస్సంశయముగా నది యీశ్వరునికరుణాళుత్వముయొక్క ప్రత్యక్షమే. మధ్యాహ్నవేళ సువర్ణాక్షరములు స్పష్టముగాఁ గనిపించునట్లు, పరబ్రహ్మముయొక్కదయను నే నందు విస్పష్టముగాఁ గాంచఁగలిగితిని. నన్ను రక్షించుటకై చాచినయీశ్వరహస్తములను స్పర్శమువలన నేను గ్రహించితిని. దిక్కులేనిదీనులను రక్షించువాఁడును, పాపులకు గతియైనవాఁడును, సర్వరక్షకుఁడును, నాతండ్రియుఁ దల్లియు నైనయాపరమేశ్వరుఁడే నాపైని గరుణించినతనదివ్యతేజముతో నాయాత్మయెదుటఁ గాన్పించినది. పాపిని, దుష్టవర్తనుఁడను, అజ్ఞానాంధకారనిమగ్నుఁడను, నగు నాయపవిత్రమగుహృదయములోఁ దననిస్తులదయాళుత్వముచే నామహామహుఁడు సాక్షాత్కరించినతోడనే, నే నంతటిదయకుఁ బాత్రుఁడను గా నని తెలిసికొనుటచే నాయొడలు వడఁకజొచ్చెను. పేదకు బెన్నిధానము దొరికినపుడు హృదయ మట్లే యుండును కదా. అమలుఁడును, పవిత్రస్వరూపుఁడును, దయామయుఁడును, అయిన యంతటిమహానుభావునిసమీపమునకు నాదుష్టహృదయముతో నేఁ జేరలేకపోతిని. కొన్నినిమిషములవఱకున్ను నాయనతో నైక్యమై యానందములో మునిగిపోతిని. ఆమహానందమును నే నత్యాతురతతోఁ గ్రోలునపు డైహికవిషయములుగాని, చింతలుగాని న న్నాయనుభవమునుండి యడ్డుపెట్టక దూరముగాఁ దొలఁగిపోయెను."

## మనఃక్షోభము—ఈశ్వరాన్వేషణము.

దేవేంద్రనాథునకుఁ గలిగినపరిబోధమునకును, గౌతమబుద్ధుఁడు మొదలుగాఁగల మతకర్తలకుఁ గలిగినపరిబోధమునకును జాలభేదము కాన్పించుచున్నది. లోకము పాపభూయిష్ఠ మనియుఁ, గష్టభాజన మనియుఁ దోఁచి వారి కందఱకును వైరాగ్యము కలిగినది. దేవేంద్రనాథున కట్లు కాదని స్పష్టపడుచున్నదికదా. ఇతనికిఁ గలిగిన ప్రేరేపణ వాచామగోచర మైనసంతోషము. ఈశ్వరగ్రహణమువలనఁ గలిగిన ప్రేమ. ఆసమయమున దేవేంద్రనాథునకుఁ గలిగినయానందము శాశ్వతముగా నతనిహృదయములో నపుడు నిల్వలేదు. అది వెంటనే పోయి యతనిహృదయములో విచారమును మనోఃకలత్వమును జనింపఁజేసెను. తరువాత నతనిహృదయస్థితినిగూర్చి దేవేంద్రనాథమహర్షి యే యిట్లు చెప్పికొనెను- "నాపితామహి చనిపోయిననాఁటిపూర్వపురాత్రి నాకుఁ గలిగిన యానందమును తిరిగి సంపాదింపవలె నని నే నెంతయునను బ్రయత్నముఁ జేసితిని గాని నాకది మఱల లభ్యముకాదయ్యెను. అప్పుడు ధైర్యము నన్ను విడిచిపోయెను మీఁదట నైహికవిషయములపైని వైరాగ్యము నన్నావహించుకొనెను. అపుడు నాహృదయములోఁ గలిగినవిచారమునకుఁ బరిమితి లేదు. అన్నిదిక్కులును నంధకారబంధురము లై చూపట్టెను. విషయాసక్తులు నన్నుఁ దమబలము చూపి యాకర్షించుట మానివేసెను గాని యీశ్వరజ్ఞానముమాత్రము నాకు సమీపముగా నుండలేదు. అపుడు నాకుఁ గలిగిన దేమనఁగా నైహికసౌఖ్యమును బరలోకసౌఖ్యమును రెండునుకూడ లేకపోయెను. జీవము కృశించెను. లోకము శ్మశానమువలె నయ్యెను. ఎక్కడను నాకు సంతోషమును, ఆత్మశాంతియుఁ గలుగలేదు." ఇట్లు వికలత్వముఁ జెందినమదితో నతఁ డేరీతినో రెండుసంవత్సరములు గడపెను. అడిగినవారి కెల్లను విలువగలవస్త్రములను, వస్తువులను నిచ్చివేసెను. ఇంగ్లీషుతత్త్వశాస్త్రముల నెల్లను దుదముట్టఁ జదివెను. అతఁ డనుభవించినయానందము మఱి దొరకలేదు. ఇట్టిస్థితియం దుండినదేవేంద్రనాథుఁ డొంటరిగాఁ బ్రాతఃకాలమున లేచి వెళ్ళి యారామములోఁ గూరుచుండి నిమీలితనేత్రుఁ డై ధ్యానము చేయుచుండెను. ఎంతప్రొద్దెక్కినను నతఁ డచ్చటనుండి కదలుట లేదు. అతఁ డీలోకమునే మఱచిపోయి నడిమింటికి సూర్యుఁడు వచ్చినను నట్లే ధ్యానసమాధిలో మునిఁగియుంటఁ జూచి యతనిసేవకులు వచ్చి యెండ తగులకుండునట్లు గొడు

గుల నతనిపైఁ బట్టుచుండిరి. సుఖనిద్రాపరవశుఁ డైనవానివలె నతఁడు లేచివచ్చి యెప్పుడేకార్యముఁ జేయుచున్నను నేదో దీర్ఘచింతను దగిలినవానివలెనే యాతఁడు కన్పట్టుచుండును. ప్రతాపచంద్రముజుందారు డీయనచరిత్రమును వ్రాయుచు నీసందర్భమున నిట్లు వ్రాసియున్నాఁడు. "ఈశ్వరునిగూర్చియు, నీశ్వరునకును జీవునకును గలసంబంధమునుగూర్చియు నతఁడు (దేవేంద్రనాథమహర్షి) మిక్కిలి స్వభావసిద్ధము లై సత్యము లైనయూహలను సంపాదించెను. ఈయభిప్రాయము లన్నియు సూర్యుఁడు, చంద్రుఁడు, నక్షత్రములు మొదలగుబాహ్యలోకములనుండియుఁ, దల్లి తనబిడ్డపైఁ జూపు ననురాగమునుండియుఁ, బసవానికేకనుండియు గ్రహించినవే. ఇవన్నియు నతనికిఁ బరమాత్మవిజ్ఞానమును, శక్తిని, ప్రేమను, ననంతత్వమును వెల్లడిచేసెను." ఇందలిపడవవానికేకనుగూర్చి యొకకథ గలదు. దేవేంద్రనాథుఁ డొకప్పుడు తనజమీన్దారిలో నుండి పన్నులను వసూలుజేసికొని యింటికి వచ్చుచుండెను. అప్పుడు సాయంకాలము పడుచుండెను. దేవేంద్రనాథుఁడు తాను దాఁటవలసిననదియొద్దకు వచ్చునప్పటికి నొకపెనుతుపాను ప్రారంభమయ్యెను. హోరున గాలి వీచుచుండెను. వానచినుకు లప్పుడప్పుడే చిటపట మనఁ జొచ్చెను. మేఘములు భీకరనినాదములతో నల్గడలను వృద్ధియగుటను మొదలుపెట్టెను. ఇట్టిసంక్షోభమున నతఁడు పడవవాండ్రు నేఱు దాఁటింపుమనియుఁ గావలసినసొమ్మిత్తు ననియు నడుగఁగా వా రెవ్వరు నిట్టియపాయకర మైనపనికంగీకరింపరైరి. ఎట్టకేల కొకనావికుఁడు తాను దాఁటింతు నని చెప్పి దేవేంద్రనాథు నెక్కించుకొని తక్కినపడవవాండ్రు వలదు వల దని వారించుచుండఁగనే యామాటలను లెక్కసేయక తెరచాప నెత్తి వాయువేగమున నావలియొడ్డునకుఁ బోసాగెను. నదీమధ్యమున కేగుసరికి ఝుంఝామారుతము ప్రళయభీకర మై, తరంగములు తాళప్రమాణము లై, యొక్కపెట్టున నావ గిఱ్ఱునఁ దిరిగి తలక్రిందై నీటను గ్రమక్రమముగా మునిఁగిపోఁజొచ్చెను. నావికుఁడును దేవేంద్రనాథుఁడునుకూడ మునిఁగిపోవుచున్న పడవభాగమును బట్టుకొని నీటిపైఁ గొట్టుకొనుచుండిరి. ఈతరుణమున పోవల దని వారించిననావికులలో నొకఁడు కంఠ మెత్తి "భయపడకుఁడు. భయపడకుఁడు. భయపడకుఁడు" అని కేక వైచి యొక్కక్షణములోఁ దననావను దీసికొనివచ్చి వారి నెక్కించుకొని సురక్షితముగా నావలియొడ్డునఁ జేర్చెను.

# విజ్ఞానచంద్రికా గ్రంథమాల.

ఈ పేరుతో సంవత్సరమునకు నాలుగు నవగ్రంథములు ప్రకటింపబడును. ఇంగ్లీషు రానివారికిని ఆభాషలలోఁగల జ్ఞానమును తెలుగుమూలమున నేర్పుటయే యీగ్రంథమాల యుద్దేశము. ఇది మాసపత్రిక కాదు.

ఇందు దేశచరిత్రలు, ప్రకృతిశాస్త్రములు, చరిత్రవిషయక నవలలు, మహాపురుషుల జీవితములు, ఇంగ్లీషులోని ఉద్గ్రంథముల భాషాంతరీకరణములు మాత్రము ప్రకటింపబడును. కావ్యనాటకాదు లుండవు.

## ఇదివఱకు ప్రకటింపబడిన గ్రంథములు.

| పేరు | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|
| 1. అబ్రహాములింకను | 0 8 0 | 0 12 0 |
| 2. హిందూమహాయుగము Hindu Period | 0 11 0 | 1 0 0 |
| 3. జీవశాస్త్రము (Biology) | 1 0 0 | 1 8 0 |
| 4. రాణీసంయుక్త [అద్భుతనవల] | 0 9 0 | 0 12 0 |
| 5. మహమ్మదీయమహాయుగము | 1 2 0 | 1 8 0 |
| 6. పదార్థవిజ్ఞానశాస్త్రము (Physics) | 0 14 0 | 1 5 0 |
| 7. రసాయనశాస్త్రము (Chemistry) | 0 13 0 | 1 4 0 |
| 8. ఆంధ్రులచరిత్ర | 1 0 0 | 1 4 0 |
| 9. విమలాదేవి [విచిత్రమైన నవల] | 0 12 0 | 1 2 0 |
| 10. కలరా | 0 4 0 | 0 6 0 |
| 11, 12, 13. ప్రకృతిశాస్త్రముల ప్రథమపాఠము | 1 2 0 | 1 10 0 |

N B: గ్రంథమాలలో శాశ్వతపు చందాదారులు పోస్టేజి నియ్యనక్కఱలేదు. ఇతరులు పోస్టేజి నియ్యవలెను. శాశ్వతపు చందాదారులుగా మేము ప్రకటించు గ్రంథములన్నియు కొనుటకు నొప్పుకొనువారు. ఒక్కొక్కదానికి 100 పేజీలకు 0 4 0 ల చొప్పున వెలకట్టి ప్రతిపుస్తకము వి. పి. గాపంపి సొమ్ము వసూలుచేసుకొనబడును. వెనుకటిగ్రంథములన్నియు కొనువారు 0 4 0 లు, ముందుప్రకటింపబడువానిని మాత్రము కొనువారు 1 0 0 ప్రవేశరుసుముక్రింద చెల్లింపవలెను. మాగ్రంథములన్నియు చక్కని క్యాలికో బైండుచేయబడి పెక్కు బొమ్మలతో ముద్దులు మూటగట్టుచుండును.

ఆ. లక్ష్మీపతి బి. ఎ. ఎం. బి. సి. ఎం.

మేనేజరు, విజ్ఞానచంద్రిక, చింతాద్రిపేట, మదరాసు.

# ఆంధ్రప్రచారిణీ గ్రంథనిలయము

## నిడదవోలు, కృష్ణాజిల్లా

ఇందు చరిత్రబోధకములు, మనోహరకథాకల్పితములు నగునవలలు కాలక్రమముగ చేయింపఁబడి రెండుమాసముల కొకొక్కటిగ వెలువడుచుండును. ఆంధ్రభాషాభివృద్ధి కీనవలలు ప్రథమసోపానము లని చెప్పవచ్చును. ఇందు శాశ్వతచందాదారులుగా చేరువారి కీగ్రంథములు డెమ్మీసైజున 100 పేజీలకు పోస్టేజిసహా రు 0 6 0 చొ॥ పంపఁబడుచుండును. సామాన్యముగా నవల 1కి రు 1 0 0 వెలకు మించి యుండదు. ఇతరుల కీగ్రంథములు పోస్టేజి గాక 100 పేజీలకు రు 0 8 0 చొ॥ నీయబడును. శాశ్వతచందాదారులు అడ్మిషన్ ఫీజుక్రింద రు 0 2 0లు మాత్రము చెల్లింపవలయును.

**N B:**—ఈగ్రంథమాలిక కైదుగురుచందాదారులను చేర్చినవారి కిందు వెలువడిన గ్రంథములలో వారు కోరిననవల బహుమానముగా నీయబడును.

### ఇందు వెలువడినవలలు

| | చందాదార్లకు | ఇతరులకు |
|---|---|---|
| దుర్గేశనందిని | 0 12 0 | 1 0 0 |
| వసుమతీవసంతము | 1 0 0 | 1 8 0 |
| లలితచంద్రహాసము | 0 10 0 | 0 14 0 |
| మృణ్మయి | 1 0 0 | 1 8 0 |
| సీతారామ | 1 0 0 | 1 8 0 |
| నూర్జహాను | 1 0 0 | 1 8 0 |
| రాధారాణి | 0 4 0 | 0 4 0 |
| యుగళాంగుళీయకము | 0 3 0 | 0 3, 0 |

వలయువారు

సెక్రటరీ, ఆంధ్రప్రచారిణీగ్రంథనిలయము

నిడదవోలు, కృష్ణాజిల్లా

అని వ్రాయవలయును.

# పి. సుబ్బరాయు. తంజావూరు

వసంతకుసుమాకరము—మధుమేహము, బలహీనము, అతిదాహము, కాళ్ళు, చేతులు మంటలు, ఆయాసము, తెల్లశెగ, కడుపుశెగ, ఇంద్రియనష్టము, వీట్లను నమ్మకముగు ఔషధము. ఇందులో ముత్యము, స్వర్ణము, కస్తూరిమొదలగు మేలైన వస్తువులను చేర్పబడియున్నది. 1 వారమునకు వుపయోగించెడు ఔషధము 5 రూపాయలు వి. పి. 5 అణాలు ప్రత్యేకము.

రక్తశుద్ధి—మానవశరీరమునకు నెత్తురు అత్యావశ్యక మనుసంగతియందరు నెరిగినదే. రక్తము చెడినయెడల అన్నిరోగములును బుట్టును. అవగా, నోటిపూత, కండ్లకలక, ముక్కులో పురుగులు, కురుపులు, రణములు, పాండున, సవాయి, తలనొప్పి, అజీర్ణము, చర్మమెండుట, కండ్లలోపొడ, నంజు, కుష్ఠు, తామర శరీరదుర్గంధము, అరుచి ఇత్యాదిరోగములకు గుణమైన ఔషధము. విషములను తీసివేయును. బలమును సౌందర్యమును యిచ్చును. ఇరువదిరోజులు వాడవలసినంత డబ్బి 1-కి 2 రూపాయలు. వి. పి. ఒకటిమొదలు రెండువరకు 5 అణాలు ప్రత్యేకము.

సిద్ధమకరధ్వజము—హిందూవైద్యశాస్త్రమందు గొప్పవిలువగల యౌషధము. అన్ని విధములగు జ్వరములకు అజీర్ణములకు, వాతనొప్పులకు క్షయవగ్గలకు మిగుల వుపయోగకరమైనవి. దీనివాడుక చేసిన నూరుసంవత్సరములైనను మగతనము పోదు. తులం 1 కి 80 రూపాయలు. ఒకవారపుమందుకు 3 రూపాయలు. వి. పి. చార్జి ప్రత్యేకము.

వాయునివారణీ (పెయిన్ కిల్లర్)—లోపలికి పుచ్చుకొను నౌషధము. (పెయిన్ బాం) పైపూతకు వాతముచేత కలిగెడు అన్నివిధజబ్బులకు రాజౌషధము. ఖరీదు డబ్బి 1-కి రూ. వి. పి, చార్జి 1 మొదలు మూడుడబ్బీలవరకు 5 అణాలు ప్రత్యేకము

కలరాకిల్లరు—కలరాజాడ్యమును నిశ్చయముగా పోగొట్టుటకు గొప్పఔషధము. డబ్బి 1 కి వెల ఒకరూపాయి 1 టి మొదలు మూడుడబ్బీలవరకు తెప్పించుకొనునెడల వి. పి. చార్జి అణాలు 5 ప్రత్యేకము.

మలబద్ధనివారణి—మామూలుమలబద్ధమునకు ఇతర అజీర్ణములకు మంచియౌషధము. ఖరీదు డబ్బా 1 కి 10 అణాలు. వి. పి. చార్జీ రెండుడబ్బీలకు 5 అణాలు ప్రత్యేకము.

# ధనార్జనము!

చదువరులారా! ధన మార్జించి స్వతంత్రజీవనము చేయవలయు ననిన యీ దిగువ నుదహరించినపరిశ్రమలను నేర్చుకొనుటయే ముఖ్యము. ఈపరిశ్రమలను అత్యల్పమూల్యమునకే మీకు ఉత్తరప్రత్యుత్తరములముగా నేర్పెదను.

| | | | |
|---|---|---|---|
| (1) | ములామా (Electro plating) | ఛార్జీ రు | 1—0—0 |
| (2) | అగ్గిపుల్లలు చేయుట (రెండురకములు) | | 1—0—0 |
| (3) | అద్దములుచేయుట (Mirrors) | | 1—0—0 |
| (4) | జోళ్లకు మెరుగులు (Boot polishes) | | 1—0—0 |
| (5) | సిరాలు చేయుట (Inks) | | 0—8—0 |
| (6) | షర్బతులు (Syrrups) | | 0—4—0 |

## ఫొటోగ్రాఫు సామానులు.

నేను అన్నివిధములఫొటోగ్రాఫ్ సామానులును అమ్ముచుందును. అద్దెకు గాని ఖరీదుకు గాని క్యామెరాలు ఇచ్చుచుందును. వలయువారు ఖరీదులు వగైరాలనుగూర్చి వ్రాయవలయును.

## ది "సర్దార్" లివర్ వాచ్.

ది సుపీరియర్ బ్యాలెన్సు "సర్దార్" లివర్ వాచి చాలాప్రసిద్ధి కెక్కినజేబు గడియారము. దానిని కొన్నికంపెనీలవారు ఛార్జీలు గాక రు 13- అమ్ముచున్నారు. నేను పోస్టు, బంగీ, పేకు చెయుట, మొదలగుఛార్జీలు కలుపుకొని రు 15-లకే ఇచ్చుచున్నాను. వలయువారు నాకు వ్రాయవలయును.

## ది "సుబ్బారావు" పెన్.

ది "సుబ్బారావు" అను ఫౌంటెన్ కలముల అమెరికాలో తయారుచేయించి ధని కులకును సాధారణులకును వీలగు క్రయమునకు నేను అమ్ముచున్నాను. స్వదేశకలములు ఇంతవరకు అమ్ముచుండుట లేదు గనుక విదేశమునుండి తెప్పించి అమ్ముచున్నాను. ఖరీదు రు 3- వలయువారు నాకు వ్రాయవలయును.

ఆర్. వెంకటసుబ్బారావు

ఫొటోగ్రాఫరు, అండు కమీషను ఏజంటు.

వాడిలిపలస, విశాఖపట్టణముజిల్లా.

# మెస్సరున్ ప్యారీ అండ్ కంపెనీ

## ది ప్రెసిడెన్సీ మెన్యూర్ ఒర్క్సు (లిమిటెడ్) మేనేజింగు ఏజంట్లు.

---

### పాటిమన్నుకు ప్రత్యామ్నాయములు.

ఇప్పుడు దాదాపుగ అయిపోయిన పాటిమన్నుకు బదులుగ ఉపయోగించతగిన ఎరువుల (పెంట) విషయమై, భూస్వాములును, వరిపంటయందాసక్తి గలవారందరును జాగ్రత్తగ చూడవలెను. ఆయెరువులు మావద్ద దొరకును—

"సయన్‌టిఫిక్ మెన్యూరింగు" అను మాకరపత్రికలలో వివరించియుండు ప్రకారము, పైరుకు సత్తునిచ్చుటకు ముఖ్యాధారములైన వస్తువులన్నియు మావద్ద దొరకు సంపూర్ణయెరువులలోనే యున్నవి. మావద్ద వరిపైరుకు కావలసిన యెరువులు ఆ పైరుకు మిక్కిలి యనుకూలములైనవి. ఈయెరువులలో పాటిమట్టి సారము నిండియున్నది. కృష్ణ, గోదావరిజిల్లాల పల్లపుభూములకు తగిన యెరువు యిదే. (ఈకరపత్రికలను, మదరాసు-ఇ-పోష్టు బాక్సు నెం 12 రు గల మాహెడ్డు ఆఫీసుకుగాని, బెజవాడ నిడదవోలు, యీచోట్లలోగల శాఖాఆఫీసులకుగాని, వ్రాసి ఉచితముగ తెప్పించుకొనవచ్చును.)

సాధారణముగా భూములయొక్క రకములు స్వాభావికముగా భేదించియుండును. కాబట్టి, యెరువులను కొనగోరువారు, కొనుటకుపూర్వమే, ఉచితముగ మన్ను పరీక్షించే నిమిత్తము, తమభూములయొక్క మట్టి మచ్చుగ పంపవలెను. మావద్దనుండి యెరువులను కొనగోరువారు, తమభూములకు తగిన యెరువును యేర్పరచుకొనుటలో, వారికి తోడ్పడ తలచియున్నాము గాన, వారు పంపుకొను మచ్చుమట్టిని మేము మాపరిశోధనశాలలో ఉచితముగనే (ఫీజు యేమియు లేకుండా) పరిశోధింతుము. ఇట్లుమచ్చుమట్టిని పరీక్షించుటవలన, ఆయాభూములకు తగిన యెరువు లివియని సలహా యియ్యగలిగియుందుము.

ఈమచ్చుమట్టిని రాణీపేటలోనుండు ప్యారీకంపెనివారి చిరునామాకు పంపవలెను. యెరువులుకోరువారికి, బెజవాడ నిడదవోలు డిపోలనుండి సప్లయిచేయబడును.

మాకు పంపేమచ్చుమట్టిని పంపేటప్పుడు, జాగ్రత్తగా, భూమిగుణములను చక్కగ తెలుపగలరీతిని, మట్టినితీసి, విశదముగ తబిసీళ్ళను తెలుపుచు, పంపవలెను. ఒక పొలములో అనేకరకముల భూములుకలిసియుండినయెడల, ప్రతిరకమునుండి మచ్చుమట్టిని తీసి, గుర్తులుపెట్టి పంపవలెను. మచ్చుమట్టిని నేల బొత్తిగ తడిగాగాని, లేక బొత్తిగా పొడిగాగాని, యుండునపుడు, అవగా, ఆరిఆరక యుండునపుడు తీయవలయును మచ్చుమట్టిని పంపునపుడు, యీక్రింది తబిసీళ్ళనుగల చీట్లనుకూడ పంపవలయును.

(a) పొలములయొక్కగాని, లేక, మడియొక్కగాని విర్తీర్ణము.

(b) నాగలి తెగునంత భూమియొక్క లోతు.

(c) వెనుకటిదఫా ఉపయోగించిన యెరువుయొక్క స్వభావమును, పరిమాణమును

(d) బాగుగా పెరుగు పైర్లు, వానిసగటుపంటు, వెనుకటిపంట.

(e) ఏయెరువువేసిన, పైరు సాధారణముగ వృద్ధియగును? గడ్డిపోచ అధికమా? లేక స్వల్పమా? ధాన్యము అధికమా? లేక స్వల్పమా?

(f) నీటిపారుదల సౌకర్యములు.

(g) ఇంకను తెలుపదగిన యితరవిశేషములు.

వరిధాన్యమును అధికముగా ఫలింపచేయుటకు దగినయెరువు లేవనగా—

## కంప్లీట్ (సంపూర్ణ) యెరువులు (పెంటలు)

1. కంప్లీట్ ప్యాడీ ఫర్టిలైజర్

1. డిటో,, డిటో కాలముతక్కువగనుండు భూములకు ముఖ్యముగ తగినది.

(N. B. రెండవరకమును గుర్తించుటకు యీ * మార్కు ఉండును.)

ప్రతిరకమును ఒక హండ్రెడ్వెయిట్ రూ 3—4—0 వంతున నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును.

## సింపిల్ (సామాన్య) యెరువులు.

| | | | |
|---|---|---|---|
| 1. | ఆర్డినెరి స్యూపర్ ఫాస్ఫేటు | | 1 హండ్రెడ్వెయిట్ రు. 3—8—0 |
| 2. | బేసిక్ ,, ,, | కారముతగ్గిన భూములకు | ,, ,, ,, 3—4—0 |

పైకనిన వెలలప్రకారం యెరువులు నిడదవోలు, బెజవాడ డిపోలలో దొరకును.

సర్వపూర్ణ యెరువు ఉపయోగించుటకు అవసరమైన చోట్ల అది 1 ఏకరాకు 5 హాండ్రెడ్ వెయిట్లువంతున ఉపయోగించబడుచున్నది. దీని వెల రూ 17—8—0 లు ఎరువును ఒకసారి ఉపయోగించినచో దానిఫలమును మూడేండ్లు పొందవచ్చును. గాన, ఎరువుకుగాను సాలుకు 1 ఏకరాకు నుమారు 6 రూపాయలుమాత్రమే కర్చు పెట్టి నట్లగును.

సూపర్ ఫ్యాస్ఫేట్ మాత్రము కావలసినప్పుడు అది 1 ఏకరాకు 2 మొదలు 3 హాండ్రెడ్ వెయిట్లువరకు కావలసియుండును. ఉప్పుగల భూమికి అర్డినెరి సూపర్ ఫాస్ఫేట్ 2 హాండ్రెడ్ వెయిట్లును, ఉప్పులేనిభూమికి బేసిక్ సూపర్ ఫ్యాస్ఫేట 3 హాండ్రెడ్ వెయిట్లును, ఉపయోగించినతోడనె, మంచిఫలమువచ్చునట్లు కనిపెట్టబడెను మొదటితరహాకు 1 ఏకరాకు రూ 7 లును, రెండవతరహాకు 1 ఏకరాకు రు. 8—12 లును, ఖర్చగును. మూడవయేట బాగా ఫలము కనిపించును. కాబట్టి సాలీయానాఖర్చు బహుస్వల్పము.

అన్నివిధముల పయిరులకు మేము యెరువులను తయారుచేయుచున్నాము. (పై పేర్కొనబడిన మా “సయన్టిఫిక్ మెన్యూరింగు” కరపత్రములనుదయచేసి చూడుడు.

మదారాసు,
1911—వ సంవత్సరము ఫిబ్రవరి తే 22 ది

ప్యారీ అండు కంపెనీ,
మేనేజింగు ఏజంట్లు

# దేశమాత.

ఇది చిలకమర్తి లక్ష్మీనరసింహముగారి యాధిపత్యముక్రింద ప్రచురింపబడు వారపత్రిక. ఇందు చక్కని కథలు, హాస్యలతలు, సంఘాభివృద్ధికరములగు వ్యాసములు చరిత్రాంశములు, పరిశ్రామిక విషయములు, నీతిబోధకములగు నుపన్యాసములు, చ త్కారములయిన కథలు, గవర్నరుగారియొక్కయు గవర్నరు జనరలుగారియొక్కయు ఆలోచనసభలో జరుగుచర్చలు, ఏర్పడుశాసనములు, పార్లమెంటు మహాసభలో జరుగుచర్చలు, విదేశవృత్తాంతములు స్వదేశవృత్తాంతములు, ప్రచురింపబడుచుండును. పత్రికలో చర్చింపని విషయములుండవు. ఈపత్రికయొక్క చందా సంవత్సరమునకు రు3-0 కావలసినవారు, పత్రికాధిపతిగారైన మహారాజశ్రీ చిలకమర్తి లక్ష్మీనరసింహముగారు రాజమండ్రి, అని వ్రాసి తెప్పించుకొనవచ్చును.




అనేకులు ప్రతిసృష్టిని జేయుచున్నారు. వంచ భాషి చీటినిజూచి కొనిన మోసముగలుగదు. వేలసీసాల విక్రియము. లాభించకున్న సొమ్ముతిరిగి ఇవ్వబడును.

# అ మృ తాం జ న ము

అన్ని నొప్పులకు సిద్ధౌషధము.

తలనొప్పులకు, కీళ్ళపోటుకు వాయువు నొప్పులకు, పక్షవాతములకు, బెణుకు లకు, వాపులకు, పార్శ్వపునొప్పులకు, తేలుకాటుకు, ఉబ్బులకు, దగ్గుకు, శై త్యమునకు, పుండ్లకు మంచిమందు. వేలమంది దీనిని పొగడి వ్రాయుచున్నారు. ప్రతిగృహమున నుండతగినది వాడిన నిజము తెలియును. వెల సీసా 1 కి 0—8—0 వి. పి. 0—12—0.

గజ్జి, దురద మొదలగు చర్మరోగములు ఈ తైలమును నాలుగైదుసారు లు రాచినవెంటనే నశించును. రాచిన మంటయుండదు. వెంటనే పనిజే యును. వెల డబ్బి 1 కి 0—6—0

దంతచూర్ణము—ఇది సువాసనగలిగి మనోహరముగ నుండును. దీనితో పండ్లను తోముటవలన పండ్లు తెల్లపడును, గట్టిపడును. నెత్తురుకారదు, పండ్లపోటు పోవును. వెల డబ్బి 1కి 0—2—0 వి. పి. 0—6—0

కేశవర్ధని ;—సువాసనగలనూనె. తలకట్టును, పెంచును. వెల ౧. 1—0—0 గజ్జికి తైలము ;—గజ్జికి, చీడకు. మందులు, ప్రకటలు దొరకుచోటు.— విలియంకలపెని, ఓక్‌లేను, బొంబయి, లేక

అమృతాంజనండిపో, పోర్టు, బొంబయి.

# భారతమాత

ఇది చక్కని వార్తాపత్రిక. వ్యాసములు ఆంగ్లేయభాషలో గడుతక్కువగను ఆంధ్రభాషలో నెక్కువగను వ్రాసి ప్రతిబుధవారము విజయనగరమున ప్రచురింపఁబడును. రాజకీయ కృషి వాణిజ్య మతసాంఘికాదివిషయములు గలిగియుండును. చందా సంవత్సరమునకు పోష్టుఖర్చులు సహా రు 3—0—0 లు.

## ప్రకటనపద్ధతులు.

(తెలుగు ఇంగ్లీషు ఓఢ్రభాషలో దేనియందైన ప్రకటింపబడును.)

| | | |
|---|---|---|
| 1 కాలం | సం. 1కి | రు 80—0—0 |
| ½ ...... | ...... | 45—0—0 |
| ¼ ...... | ...... | 25—0—0 |

కంట్రాక్టు రేట్లు మాకువ్రాసిన తెలుపుదుము.

మాభారతమాతా కార్యస్థానమునందలి ముద్రాయంత్రమున శుభలేఖలు, కవులు, కదపాలు, రశీదులు, పుస్తకములు మొదలగునవి అతిస్వల్పధరలకు ముద్రింపఁబడును.

భారతమాతా కార్యస్థానము, విజయనగరము. } మేనేజరు (భారతమాత.)

# సువర్ణలేఖ

తణుకు, కృష్ణాజిల్లా.

(ఎడిటరు. డి. వి. రమణారావు పంతులుగారు)

ఇదియొక యాంధ్రవారపత్రిక. ప్రతిమంగళవారమును వెలువడును. ఇందు స్వదేశవార్తలు విదేశవార్తలు, మతసాంఘిక, రాజకీయ, భైషజ్య, విద్యావిషయములు, ప్రహసనములు, వ్యాసములు, స్త్రీలవార్తలు, వింతలు, చిత్రకథలు, మొదలగునవి వ్రాయబడుచుండును.

| | | |
|---|---|---|
| చందా సంవత్సరమునకు పోష్టేజీసహా | | 2—8—0 |
| అర్ధసంవత్సరమునకు | ... ... | 1—8—0 |
| మూడు నెలలకు | ... ... | 1—0—0 |

ప్రకటనలు బంపువారికి ప్రకటనరేట్లు మిక్కిలి చవుకగా నుండును.

వలయువారిట్లు వ్రాయవలెను.

వే॥ శేషగిరిరావు, మేనేజరు.

శాంపిల్ కాపీ రు. 0—2—0 పోష్టుచీట్లు పంపినయెడల పంపఁబడును.

# తెలుగు లా జర్నల్

మచిలీపట్నము. మాసపత్రిక. కృష్ణాజిల్లా.

కృష్ణాజిల్లా బందరులో ప్లీడరు తురగా పురుషోత్తం పంతులుగారిచే వ్రాయబడి ప్రచురింపఁబడుచున్నది. ఇందులో లావర్తమానములు నూతనముగా ప్యాసుచేయఁబడు చట్టములు, అన్ని హైకోర్టులయొక్కయు, శివిల్ క్రిమినల్ తీర్పుల సంగ్రహములున్ను, ప్రివీకౌన్సిల్ తీర్పులును, చట్టనిర్మాణసభలలో చర్చలును, ప్రచురింపఁబడును. దీనిని చదువువారలకు వ్యవహారికజ్ఞానము చక్కఁగా కలుగును. యీపత్రిక ఇంగ్లీషుభాష తెలియని ప్లీడరుగుమస్తాలకును, ప్రైవేటుకక్షిదారులకును, గ్రామఉద్యోగస్థులకును, వర్తకులకును, తదితరులకును చాలా ఉపయోగముగ నుండును.

| | | |
|---|---|---|
| సంవత్సరము 1 కి రు | 2—0—0 | జనేవరు లగాయతు జూను ఆఖరుకు. |
| అర్ధసంవత్సరమునకు | 1—12—0 | జూలై లగాయతు డిశెంబరు ఆఖరుకు. |
| విడిపత్రిక | 0—5—0 | |

సంవత్సరములో యెప్పుడైనను చందాదార్లుగా చేరవచ్చును. అట్టివారికి సంవత్సరమునకు చందాదార్లయినయెడల ఆసంవత్సరపు అన్ని పత్రికలున్ను అర్ధసంవత్సరపు చందాదార్లయినయెడల ఆయా అర్ధసంవత్సరపు పత్రికలున్ను వి. పి. గా పంపబడి చందాధనము ముందుగా వసూలుచేయబడును. చందాధనము ముట్టినపిదప వరుసపత్రికలు పంపబడును.

ప్రకటనలను బంపువారు ప్రకటన ఖర్చులను ముందుగా పంపనియెడల ముద్రింపబడ నేరవు.

ప్రకటన రేట్లు— పేజీకి సం॥కు రు 60 లు; ఆరునెలలకు రు 30 లు; మూడునెలలకు రు 20 లు. అర, పావు పేజీలకు ఆయా రేట్లవంతున దామాషాయిగా చార్జీ వసూలుచేయబడును.

తురగా పురుషోత్తంపంతులు, ప్లీడరు అండ్ యెడిటర్

తెలుగు లా జర్నల్ ఆఫీసు, మచిలీపట్నం. కృష్ణాజిల్లా.

# మనోరంజని

మాసపత్రిక.

ఉ॥ మంజులవాక్యసంచయస ♦ మంజసమై తతనీతిసత్కథా
మంజరియై సుబోధనస ♦ ముంచితమై బుధలోకసన్మనో
రంజకమై సమస్తమత ♦ రాజసమాదరణీయమై "మనో
రంజని" మాసపత్రిక క ♦ రంబు తిరంబుగ ఖ్యాతిఁ జెందుతన్॥

ఇయ్యది ప్రతిమాసమున 15 వ తేదిని కాకినాడపురంబు నుండి వెలువడుచుండును. ఇందు నీతికథలు, దేశచరిత్రలు, వివిధశాస్త్ర కృషి సాంఘిక జ్ఞానవిషయములు, మృదుమధురశైలితో వ్రాయఁబడు చుండును. ముఖ్యమైన దేశసమాచారములు ప్రకటింపఁబడును. మంచి మంచి యముద్రితగ్రంథము లిందుఁ బ్రచురింపఁబడుచుండును. విద్యార్థులకు భాషాపరిజ్ఞానదాయకము. స్త్రీలకు నీతిబోధకము. భక్తులకు విజ్ఞానజనకము. వర్తకులు, వ్యవసాయదారులు మున్నగువారికి హిత వ్యాపారసాధనము. వేయేల సకలజనోపయోగమై సర్వమతసమ్మతమైన యీమనోరంజని సకలజన మనోరంజని యగుటకు సందియము లేదు. అన్ని తరగతుల వారలు పొందగలుగునట్లు సంవత్సరమునకు రు 2 లు మాత్రము చందా యేర్పఱుపఁబడెను.

మహాత్ముల జీవితచారిత్రములును వారి చిత్రపటములు నవలలు ప్రబంధములు మొదలగు పుస్తకములు ఇంతటినుండి యందు వెలువడు చుండును.

పత్రికను మాదిరిగఁ జూడఁదలచినవారును చందాదారులుగాఁ గోరువారును పత్రికాధిపతులకు వ్రాసికొనవలెను.

కాళ్ళకూరి నారాయణరావు.
సంపాదకుడు.

జి. వెంకన్న బ్రదర్సు,
పత్రికాధిపతులు,
కాకినాడటవున్.

# ఆంధ్రభాషాభివర్ధనీసంఘము

## మచిలీపట్టణము

ఈసంఘముచేఁ బ్రచురింపఁబడు గ్రంథములన్నియుఁ గొనుటకు నొప్పుకొనువారు శాశ్వతచందాదారులుగా నెంచఁబడుదురు. వారికి మాచేఁ బ్రచురింపఁబడు గ్రంథములన్నియు నూరుపుటలకు 0—4—0 చొ॥ నీయఁబడును. ప్రవేశరుసుము నాలుగు అణాలు మాత్రము చెల్లించవలెను. ఇతరులకు నూరుపేజీలకు 0—6—0 చొప్పున నీయఁబడును.

## ఈసంఘమువారిచేఁ బ్రకటితమైన గ్రంథములు

| | | చందాదారులకు | ఇతరులకు |
|---|---|---|---|
| 1. | భారతధర్మదర్శనము | రు 0 1 6 | 0 2 0 |
| 2. | అక్బరుచరిత్ర 128 పుటలు | 0 4 0 | 0 6 0 |
| 3. | పీష్వానారాయణరావు | 0 1 6 | 0 2 0 |
| 4. | వివేకానందస్వామిజీవితము 157 పుటలు | 0 6 0 | 0 9 0 |
| 5. | సిక్కులచరిత్ర 256 పుటలు | 0 10 0 | 0 15 0 |
| 6. | విద్యాసాగరునిచరిత్ర 150 పుటలు | 0 6 0 | 0 9 0 |
| 7. | రామమోహనరాయలచరిత్ర 200 పుటలు | 0 8 0 | 0 12 0 |
| 8. | స్వాతంత్ర్యదర్శనము కాలికోబైండు | 0 7 0 | 0 12 0 |
| 9. | మహారాష్ట్రచరిత్ర 500 పుటలు | 1 4 0 | 1 14 0 |
| 10. | ఆంగ్లేయరాజ్యాంగనిర్మాణచరిత్ర 200 పుటలు | 0 12 0 | 1 4 0 |
| 11. | ఆరోగ్యశాస్త్రము 265 పుటలు | 0 10 0 | 1 4 0 |
| 12. | అశోకచరిత్రము 330 పుటలు | 0 13 0 | 1 4 0 |

పునర్ముద్రితములోనున్న గ్రంథములు.

నెం. 2, 4, 5, 6 గ్ల గ్రంథములు.

ముద్రణములోనున్న గ్రంథములు.

1. పశుశాస్త్రము. 2. ప్రభావతి (నవల.) 3. జ్యోతిశ్శాస్త్రము. 4 చీనాచరిత్ర.

వలయువారు—మేనేజరు,

ఆంధ్రభాషాభివర్ధనీసంఘము,

మచిలీపట్టణము.

# అభినవ సరస్వతి.

ఇది విశేషించి తెలుఁగు కావ్యములును యత్కించిత్సంస్కృత విషయములును బ్రచురించుచుండుట కభినవముగ నేర్పడిన యొక మాసపత్రిక. ఇందు నేతత్పూర్వోక్త విషయములే కాక విశ్వబ్రాహ్మణులమని బయలుదేరిన కంసాలుల పూర్వపక్షాంశములు గూడఁ బ్రకృత మొక్కింత ప్రచురింపఁ బడుచుండును. చందాదారులకు సంవత్సరము మొత్తముమీఁద 4-5 మంచి యపూర్వగ్రంధము లలవడును. గావున నిదియగ్రవర్ణాభిమానులకు నాంధ్రభాషాభిమానులకు నవశ్యమాదరణీయము. చందా: సంవత్సరమునకు రు2-0-0.

## ఈకార్యస్థానమున వెలకు దొరకు పుస్తకములు.

| | | |
|---|---|---|
| 1. | అళ్లయాచార్య విజయము. ... ... ... | 0—4—0 |
| 2. | కరిణీకోద్ధారిణి. (పూరి వీరభద్రకవి) ... ... | 0—4—0 |
| 3. | వాసంతికా పరిణయము. } ఇవి 2 నాటకములు. ... | 0—4—0 |
| 4. | కంసవధము, ... | 0—8—0 |
| 5. | చమత్కారమంజరి. (సింహాద్రి వెంకటాచార్యులు) ... | 0—4—6 |
| 6. | గురుపరంపర. ... ... ... ... | 0—2—0 |
| 7. | నీతిగీతులు. (సుమతిశతకమునకు సంస్కృతము.) ... | 0—2—0 |
| 8. | వత్సల నీతిశతకము. (కొండముది నరసింహము.) ... | 0—1—6 |
| 9. | విశ్వబ్రాహ్మణ శబ్దఖండనము. ... ... ... | 0—1—6 |
| 10. | అత్యద్భుత విమర్శనము. (మం॥ కృష్ణద్వైపాయనాచార్యులు.) ఇది వెంకటరామకృష్ణ గ్రంధమాలపై విమర్శనము. | 0—5—0 |

## అచ్చుపడుచున్న పుస్తకములు.

1. పల్నాటి వీరభాగవతము, 2. లక్ష్మీవిలాసము, 3. చిత్తూరిజిల్లా తీర్పువిమర్శనము.

వలయువారలు సొమ్ము పంపిగాని వి.పి. ద్వారాగాని ఈక్రింది వారికి వ్రాసి తెప్పించుకొనవచ్చును.

జానపాటి పురుషోత్తము.
సబ్ యెడిటర్, జానపాడు.
పిడుగురాళ్ళపోష్టు, గుంటూరుజిల్లా.

# శ్రీ వేంకటరామకృష్ణ గ్రంథమాల.

## ప్రథమగుచ్ఛకము రు 0—12—0లు.

(1.) శ్రీరాజానురంజనము. ప్రప్రథమమున శ్రీ శ్రీపిఠాపురపు రాజుగారి దర్శనముం గోరి పద్యరూపముగఁ బంపినయర్జీ. చదువుటకు వినుటకు నింపుగనుండును. (2) అత్యద్భుత శతావధానము. నాలుగు గంటలలోనుగ నొనర్పఁబడినది. (3) ప్రహ్లాదవంశము. (శతవిధానము) ఒకగంటలోఁ జెప్పిననూఱుపద్యములు. చదువరుల కాశుకవిత్వమని తోఁచదు నిరర్గళ ధారాశుద్ధిం బ్రకటించు దీనిని మీరొకసారి చదువవలయును. (4) పుష్పబాణవిలాసము. సంస్కృతమునకుఁ దెలుఁగు. స్వంతముగ వ్రాసినట్లుండును. (5) రామాయణము (శతవిధానము) ప్రహ్లాదవంశముతోఁ దులఁదూఁగును. (6) శతావధానము (చెఱియొకపాదము చెప్పునది.) ఇది ప్రభునిర్దిష్టంబగు పదిగంటల కాలములో నిర్వహింపఁబడినది. (7) ఏనాము శతావధానము. కొన్నిపద్యములు మాత్రము. (8) అష్టావధానములు.

## ద్వితీయగుచ్ఛకము రు 0—10—0లు.

(1) కోకిలకాకము. ఇది కోకిలమును గాకమును గుఱించిన యొకచిత్ర కథ. శత్రులు మిత్రులుగూడఁ దలయూఁచిన పద్యములు. (2) కవితావిమర్శనఖండనము. ఇందుఁ గృష్ణద్వైపాయన నామధారియగు నొక మహాపండితుని చేఁ జేయఁబడిన కుశంకలుత్తరింపఁబడినవి. మఱియు నందందు దిరుపతి వేంకటేశ్వరుల గ్రంథములలోని దోషములనేకములు ప్రత్యుదాహరింపఁ బడినవి. (3) ముండనమండనము. పైఖండనమునకిచ్చిన యుత్తరమిందు నిరాకరింపఁబడినది. (4) శతప్రాసము. 1910 సంవత్సరము దసరా పండువులలో శ్రీపిఠాపురము రాజుగారి సమక్షమున 35 నిమేషములలో రచియించిన 100 పాదములుగల చంపకమాలిక. భారతకథయంతయు నిందు సంగ్రహింపఁబడినది. (5) శతఘ్ని. తి॥ వేం॥ పాండవాశ్వమేధముపై (6) శృంగభంగము. (7) సత్యసందేశము. ఇవి రెండు నితరగ్రంథములు.

రెండుగుచ్ఛకములు నొకసారికొనువారికి వెల రు 1—0—0 మాత్రమే.

"మేనేజరు,

కవిత,

పిఠాపురము."

# నోటీసు

## వ్యాసాభ్యుదయము.

మిశ్రప్రబంధము. ఇందుఁ బరాశరముని మత్స్యగంధిని వరించు వరసము గను సమయోచితముగను వర్ణింపఁబడినది. వెల 0—4—0.

## అప్రస్తుతప్రశంస.

ఇందు, వేంకటరామ కృష్ణకవులకును దిరుపతి వేంకటకవులకు ను జరిగిన కలహచరిత్రము పూర్ణముగాఁగలదు. వెల 0—4—0.

## భోజమహారాజచరిత్రము.

(మొదటిభాగము.)

ఇందుఁ గాళిదాసాది మహాకవులు భోజరాజునొద్దకు వచ్చుట యు, వారివారి సంభాషణములు, పద్యములు, రాజ బహుమానములు మొదలగుల మనోహరములుగా నుండును. వెల రు 0—4—0.

## కుదాలత.

నీతిబోధకముగఁ దేటతెలుఁగున రచింపఁబడిన 5 అంకముల నాటకము. పద్యములు గద్యములు హృద్యములు. వెల రు 0—8—0

## కాత్యాయనచరిత్రము.

ఇది పాణినీయ వ్యాకరణమునకు వార్తికములుచేసిన వరరుచియొ ద్భుతచారిత్రము. మృదుమధురమైన వచనము. వెల రు 0—4—0.

## శృంగభంగము.

## సత్యాసందేశము.

ఇవి ఉత్తర గ్రంథములు. అందఱు చదువఁదగినది. వెల రు 0—2—0.

# మానవసేవ

సీ. కడలేనియజ్ఞానజలధి దాటెడినావ, భావింప మానవసేవ సూవె
సదమలగుణరత్నసమితిఁ గూర్చనకోశ, భావింప మానవసేవ సూవె
నిర్వాణనగరికి నిర్మలం బగుద్రోవ, భావింప మానవసేవ సూవె
నిఖిలవిద్యాధరణీరుహంబులచేవ, భావింప మానవసేవ సూవె
గీ. ముదము లొదవించుమవ్వంపుబువ్వుతీగ, అఖిలసుఖముల కాకరమైనక్రేవ
దేశపరమేశసేవలఁ దెల్పుఠేవ, చింతసేయంగ మానవసేవ సూవె.
సీ. దేశాభివృద్ధికి దివ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
పరమాత్మఁ దెలిపెడిభవ్యసాధన మేది? భావింప మానవసేవ కాదె!
విద్యల నెలకొల్పువిమలసాధన మేది? భావింప మానవసేవ కాదె!
భాగ్యంబు లొనగూర్చుపరమసాధన మేది? భావింప మానవసేవ కాదె!
గీ. ఐకమత్యంబు ప్రబలించునట్టి దేది? ప్రజల నన్యోన్యమైత్రిని పఱచు నేది?
నిఖిలమతసామరస్యంబు నెఱపు నేది? చింతసేయంగ మానవసేవ కాదె?
సీ. రాజ్యాధికారులై ప్రజల నేలెడివారు, పరుల సేవించుచు బ్రతుకువారు
అతిభోగభాగ్యంబు లనుభవించెడువారు, తిరిప మెత్తుచు నూరఁ దిరుగువారు
విజ్ఞానవేత్తలై వెలయుచుండెడివారు, కాయకష్టంబున గడపువారు
యత్యాశ్రమముఁ బూని యలరుచుండెడివారు, సంసారయాత్రను జరపువారు
గీ. ఆర్య క్రైస్తవ బౌద్ధ మహమ్మదీయ, వివిధమతములఁ జేపట్టి వెలయువారు
స్త్రీలు, పురుషులు, వృద్ధులు, బాలకులును, సేయఁ దగినది మానవసేవ కాదె!
సీ. క్రూరదురాచారఘోరకాంతారంబు భస్మీకృతముఁ జేయుపావకంబు,
అజ్ఞాన మనియెడియంధకారంబును సవమదంబుగఁ జేయుచందమామ,
దారిద్ర్య మనియెడిఘాఢాధరంబును దూరంబుగాఁ దోలుమారుతంబు,
వర్ణభేదంబు లన్ పర్వతపంక్తుల గులుగుల్లగాఁ జేయుకులిశధార,
స్వార్థపారీణతావ్యాధి కౌషధంబు, సోమరితనంబునకు పెద్దసుత్తిపెట్టు
కష్టవారాశి దాటించునట్టినావ, జగతి మానవసేవకు సాటి గలదె?

# భారతోదయము

## ముఖపత్త్రప్రతిమాభివర్ణన.

సీ. ప్రకృతి పరిశ్రమ స్వాయంచిత్త్రలేఖనములు గాఢనిద్రను వహించె;
వాణిజ్య మెక్కింతతానిఁ జెందిన దయ్యెఁ, బశ్చిమదిక్కునఁ బరపెఁ జూడి
సంగీత మిప్పుడ సగము మేల్కాంచియుఁ, గనుదమ్ముల నులుముకొనుచు నుండె
భాగ్యదేవత దన్ను బాయ లేకుండియు, విధివశంబునఁ జేసి విడిచి చనియె;

గీ. తనదుకళ లిట్లు పరవశత్వంబు జెంది
కాంతిహీనంబు లై యుండఁ గాంచి, "యకట!
యెట్టిదురవస్థ లొగిఁ జుట్టు ముట్టె" ననుచు
భరతమాత కరంబును పరితపించి.

గీ. "అల్లదే! నాదుపాలిభాగ్యంపులక్ష్మి
కరుణఁ దెగఁగోసి నను బాసి యరుగుచుండె,
దిక్కెవ్వరు నాకిప్డు తెరువు జూప?"
ననుచు నిట్టూర్పు విడుచుచు వనరుచుండె.

గీ. బ్రహ్మమత మనుపుత్త్రికారత్న మంత
జననిమ్రోలకుఁ జనుదెంచి చనవు మెరయ
"మాతరో! నీదుతనయులు మత్సరంబు
బూనుటను గాదె యీపాట్లు బొదలె నీకు"

గీ. ననుచు, మతభేదములచేతఁ, బెనఁగులాడు
నార్య క్రైస్తవ పార్సి మహమ్మదీయ
నిఖిలజనులకు సఖ్యంబు నెరపుచుండ,
"నైకమత్యము ప్రేమయు నలరుగాత"

గీ. మంచు బుషియొక్కఁ డాశీర్వదించుచుండ,
దివిని 'మానవసేవ' యన్ దివిజకాంత
కుసుమమాలిక సద్భక్తి నొసఁగుచుండ,
ప్రవిమలానందమునఁ దేలె భరతమాత.